www.jagritiweekly.com

సంపుటి : 76 సంచిక : 24 పుటలు : 52

# జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి చైత్ర శుద్ధ చతుర్దశి

22-28 ఏప్రిల్ 2024

వెల : ₹20/-




## భారతీయ నాగరికతను తీర్చిదిద్దినదే రామనామం





# ఎక్కడ దాగినా అదే గతి!

ఈ రెండు ప్రకటనలు దేశంలో రేకెత్తించిన సంచలనం, వచ్చిన స్పందన ఉగ్రవాదం పట్ల భారత్ కఠిన వైఖరిని జేగంటలా మోగించి చెప్పాయి

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

76 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక


బుద్ధిర్బలం, యశోధైర్యం
నిర్భయత్వం అరోగతా
అజాడ్యం, వాక్పటుత్వం చ
హనుమత్ స్మరణాత్ భవేత్
హనుమాన్
జయంతి
శుభాకాంక్షలు
ఫిర్ ఏక్‌బార్ మోది సర్కార్
తెలుగుదేశం, జనసేన బలపరచిన
రాజమండ్రి లోక్‌సభ
నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా
నన్ను
అత్యధిక మెజారిటితో గెలిపించ ప్రార్థన.
కమలం పువ్వు గుర్తుకే ఓటేద్దాం!
నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుదాం...!
పోలింగ్ తేది 13-5-2024
దగ్గుబాటి పురందేశ్వరి
రాజమండ్రి లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి
రాష్ట్ర అధ్యక్షులు
బీజేపీ, ఆంధ్రప్రదేశ్


సంకటసే హనుమాన్ చుడావై మనక్రమ వచన ధ్యాన్ జో లావై
ఓం ఆంజనేయాయ విద్మహే
వాయుపుత్రాయ ధీమహీ
తన్నో హనుమత్ ప్రచోదయాత్
హనుమాన్ జయంతి
23-04-2024
శుభాకాంక్షలు
ఫిర్ ఏక్‌బార్ మోది సర్కార్
అబ్ కి బార్ హైదరాబాద్ కే సాథ్
కమలం గుర్తుకే ఓటేద్దాం!
భాగ్యనగర ప్రజల భాగ్యాన్ని మారుద్దాం
పోలింగ్ తేది : 13-05-2024
మాధవీలత
హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | |
|---|---|
| కె. దుర్గారెడ్డి | అసోసియేట్ ఎడిటర్ |
| సబ్ ఎడిటర్ | 9959991304 |

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ



ముఖపత్ర కథనం

**ఎక్కడ దాగినా అదే గతి!**

6లో

## చందాదారులకు గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అంకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

5 సం॥ల చందా రూ.4000

విడి ప్రతి రూ.20

సంవత్సర చందా రూ.850

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust,
920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

రాబోయే ఎన్నికల కోసం కానేకాదు, రేపటి తరాల సంక్షేమంతో పాటు, భారత్ వంటి సుసంపన్న దేశం, నాగరికతా నిలయం స్వాతంత్ర్యం తెచ్చుకున్న వందేళ్ల తరువాత ఎలాంటి పరమ వైభవాన్ని చూడాలో స్వప్నించినదే సంకల్పపత్రం. వేయేళ్ల బానిసత్వం నుంచి బయటపడ్డాక, వేయేళ్ల భవితవ్యం కోసం ఇవాళ పడవలసిన అడుగు ఎంత పటిష్టంగా ఉండాలో నిర్దేశించిన ప్రణాళిక కూడా ఇదే. 2024 లోక్‌సభ ఎన్నికల కోసం భారతీయ జనతా పార్టీ విడుదల చేసిన ఎన్నికల ప్రణాళిక పేరే సంకల్పపత్రం. అదే 'మోదీ గ్యారంటీ'. ఏప్రిల్ 14న ఢిల్లీలో విడుదల చేశారు.

జనాకర్షక పథకాలతో, అమలుకు ఎంతమాత్రం వీలుకాని ఉచితాలతో ఎన్నికల ప్రణాళికలను విడుదల చేయడం గత కొంతకాలంగా విపక్షాలు పనిగా పెట్టుకున్నాయి. ప్రలోభాలతో ఓటర్లను దిగజార్చడం, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌కు ఆది నుంచి ఉన్న రోగమే. వాటి ఫలితాలు చూస్తున్నాం. కానీ బీజేపీ దృష్టి వేరు. రాజకీయ అనుభవజ్ఞుడు, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన బీజేపీ ఎన్నికల ప్రణాళిక సిద్ధమైంది. కొన్ని లక్షల మంది ఇచ్చిన సలహాలు ఇందులో ఉన్నాయి.

మా ఎన్నికల ప్రణాళిక కోసం దేశం ఉత్కంఠతో ఎదురుచూస్తున్నదని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్టే, ఒక విస్తృత దృక్పథంతో, భవ్యమైన ఆకాంక్షలతో, భ్రమలకు, ప్రలోభాలకు అవకాశం లేని తీరులో, వాస్తవిక దృష్టితో బీజేపీ ఎన్నికల ప్రణాళికను దేశం ముందు ఉంచింది. ఇది దేశ భద్రత, సంక్షేమం, సాంస్కృతిక జాతీయవాదం, పురోగామి దృష్టి వంటి వాటి మిశ్రమం. పేదలు, యువత, రైతులు, మహిళలు అనే నాలుగు స్తంభాల మీద నిర్మించినది. ఎనభయ్ కోట్ల మంది పేదలకు మరొక ఐదేళ్ల ఉచిత రేషన్ (ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన) మొదలు, గగనయాన్ వరకు ఇదొక నిర్మాణాత్మక హామీల తోరణం. ఈ తోరణంలోని మణిపూస భారత్‌ను ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరింపచేస్తామన్న హామీ. ఇవి ఈ ఎన్నికల కోసం తయారు చేసిన ప్రణాళికలోని హామీలు

**శాలివాహన 1945 శ్రీ క్రోధి చైత్ర శుద్ధ చతుర్దశి**

## లోపలి పేజీలలో...




ధారావాహిక నవల
**జన్మ**
– సంబరాజు లీల (లట్టుపల్లి)
20లో



హైదరాబాద్... నేపథ్యం-1
**సెక్యులరిజం పాపఫలం పాతబస్తీలో మతరాజ్యం**
26లో



కథ
**ధ్యేయం**
– సి.యమున
32లో

# జాగృతి

## సంపాదకీయం

మాత్రమే కాదు. చాలా వరకు ఇప్పటికే అమలులో ఉన్నాయి. అమలుకు సిద్ధంగా ఉన్నవి ఇంకొన్ని. అంటే ఇవేవీ ఆచరణకు సాధ్యం కాని హామీలు కావు.

పేదలకు మరో మూడు కోట్ల ఇళ్లు నిర్మించాలన్న సంకల్పం ఇందులో ఉంది. ఇక్కడే మనకొక మాట గుర్తుకు రావాలి. అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాని మోదీ, దేశంలో రాముడితో పాటు మరొక నాలుగు కోట్ల మందికి సొంత నివాసాలు ఏర్పడినాయని అన్నారు. పైప్‌లైన్ల ద్వారా రాయితీ ధరలో వంట గ్యాస్‌, జన ఔషధి దుకాణాల పెంపు, డెబ్బయ్‌ ఏళ్లు నిండిన వారికి, ట్రాన్స్‌జెండర్స్‌కి వైద్యసదుపాయాలు (ఆయుష్మాన్‌ పథకం)

# మహా సమరానికి సంకల్పం

పెంపు హామీలలో ఉన్నాయి. నిజానికి బీజేపీ వైద్యానికి చక్కని ప్రాధాన్యం ఇచ్చింది. రక్తలేమి, రొమ్ము కేన్సర్‌, గర్భస్థ కేన్సర్‌ వ్యాధులకు ప్రస్తుతం ఉన్న వైద్య సదుపాయాలను విస్తరిస్తామని హామీ ఇచ్చింది. పేద కుటుంబాలకు ఉచిత సౌర విద్యుత్‌ (ప్రధాని సూర్య ఘర్‌ ముఫ్తి బిజిలీ యోజన) మరొక మంచి హామీ. ఉచిత విద్యుత్‌ పేరుతో విపక్షాలు కొన్ని ప్రభుత్వ ఖజానాలకు షాక్‌ల మీద షాక్‌లు ఇస్తున్నాయి. అలా కాకుండా సౌర విద్యు సదుపాయం ద్వారా విద్యుత్‌ సౌకర్యం విస్తరిస్తామని పార్టీ చెబుతున్నది. ఇదే కాకుండా పంటలకు ఎరువులు పిచికారీ చేయడానికి మూడు కోట్ల మంది మహిళలకు డ్రోన్లు (నమో డ్రోన్‌ దీదీ యోజన) అందిస్తామని హామీ ఇచ్చింది. నగరాలలో ఉండే తోపుడుబళ్ల వ్యాపారులకీ, చిరు వ్యాపారులకీ రుణాలు ఇస్తామని చెప్పింది. గ్రామీణ ప్రాంతంలో మూడు కోట్ల మంది మహిళలను లక్షాధికారులను చేసే యోజన (లఖపతి దీదీ) ఉంది.

అంతా భావిస్తున్నట్టే ఉమ్మడి పౌరస్మృతి గురించి ఈ ప్రణాళిక నిర్ద్వంద్వంగా ప్రకటించింది. దానితో పాటే పౌరసత్వ సవరణ చట్టం అమలు కూడా. ఒకే దేశం, ఒకే ఎన్నిక కూడా ఊహిస్తున్నదే. ఐక్యరాజ్య సమితిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం హామీ కూడా విశేషమైనది. ప్రశ్నపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా ఒక చట్టం. ఇవీవీ తాయిలాల జాబితాలోకి రావు. కానీ వ్యవస్థ స్వరూపం మార్చగలవు.

ఆహార భద్రతలోను అంతే శ్రద్ధ చూపారు. కనీస మద్దతు ధర పెంపు, మిల్లెట్స్‌తో చేసే ఆహార పదార్థాలకు ప్రోత్సాహం, దేశాన్ని ప్రపంచ పౌష్టికాహార కేంద్రంగా మార్చడం వంటివి చెప్పుకోవలసిన అంశాలే. విమానాశ్రయాల పెంపు, దక్షిణాదికి, ఈశాన్య భారతానికి కూడా బుల్లెట్‌ రైలు, 5జి, 6జి సాంకేతిక పరిజ్ఞానం విస్తరణ దేశ స్వరూపాన్ని మార్చగలిగేవే.

విశ్వవ్యాప్తంగా రామాయణ ఉత్సవాలు నిర్వహించాలన్న సంకల్పం ప్రత్యేకమైనది. అలాగే తిరువళ్లువర్‌ సాంస్కృతిక కేంద్రాల ఏర్పాటుకు హామీ ఇచ్చారు.

భారతీయ అంతరిక్ష స్టేషన్‌ ఏర్పాటు దూరదృష్టితో ఇచ్చిన హామీ. ఇది దేశంలోనే ఎన్నికల ప్రణాళికలకు సరికొత్త అంశం కూడా. అంతరిక్ష పరిశోధనలు, ప్రయోగాల మౌలిక సదుపాయాల వ్యవస్థను విస్తృతం చేయడమే ఈ హామీ ఆశయం. ఇందుకోసం గ్లోబల్‌ స్పేస్‌ అకాడెమి ఏర్పాటు చేస్తారు. శాస్త్ర పరిశోధనల కోసం లక్ష కోట్లతో 'అనుసంధాన నిధి' ఏర్పాటు చేస్తామన్న హామీ కూడా ప్రత్యేకమైనదే. వ్యవసాయ అవసరాలను తీర్చేందుకు భారత్‌ కృషి పేరుతో ఒక ప్రత్యేక ఉపగ్రహాన్ని అక్షరిక్షానికి పంపిస్తామని హామీ ఇచ్చిరు. మౌసమ్‌ పేరుతో వాతావరణ పరిశోధనకు సంస్థను ఏర్పాటు చేయడం గురించి కూడా ఉంది. చంద్రమండలం మీదకు మనిషిని పంపుతామని కూడా చెప్పారు. అందుకే భారత్‌ను ప్రపంచ గమ్యస్థానంగా మార్చాలన్న సంకల్పం ఇందులో ఉందని ప్రధాని చెప్పడం అతిశయోక్తి కాదు. ★

22 ఏప్రిల్‌ 2024, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్‌




కేరళ ఎన్నికల చిత్రం

**బలాఢ్యమైన ప్రత్యర్థి బీజేపీ**

ధరహాసం





| | | |
|---|---|---|
| ఆధ్యాత్మికం | – | 16 |
| రాయి రాజకీయం (ఆంధ్రప్రదేశ్‌) | – | 23 |
| 'ఢిల్లీ లిక్కర్‌'తో అల్లరే అల్లరి (జాతీయం) | – | 30 |
| హస్తం.. రెండు చేతులూ ఎత్తేసింది ! (జాతీయం–1) | – | 40 |
| టైమ్‌ పాస్‌ కోసం 'గీతాంజలి మళ్లీ వచ్చింది'! (సినిమా) | – | 42 |
| బాలజాగృతి | – | 46 |
| వారఫలాలు | – | 48 |
| పదరసం | – | 49 |

## ‘ఘర్ మె ఘుస్‌కర్ మారేంగే’- ‘ఘర్ మె ఘుస్‌కర్ మారా’

(ఇంట్లోకి చొరబడి నిర్వీర్యం చేస్తాం)

ఈ రెండు ప్రకటనలు దేశంలో రేకెత్తించిన సంచలనం, వచ్చిన స్పందన ఉగ్రవాదం పట్ల భారత్ కలిన వైఖరిని జేగంటలా మోగించి చెప్పాయి. అవి సాక్షాత్తు భారత ప్రధాని నరేంద్ర మోదీ నోటి నుంచి వచ్చాయి. దీనితో దేశంలో తీవ్ర వ్యతిరేకత వస్తుందని అనుకున్నవారు అవాక్కయ్యారు. అవి బీజేపీ ప్రతిష్ఠను ఇనుమడింపచేశాయి. మోదీ సాహసాన్ని చాటి చెప్పాయి. భారత ప్రధాని ఇలాంటి ఒక ప్రకటన చేయక తప్పని పరిస్థితిని కల్పించినది ఇంగ్లండ్ వార్తాపత్రిక ‘ది గార్డియన్’. ఎన్నికలలో నరేంద్ర మోదీ హవా తగ్గించడమే, బీజేపీ విజయావకాశాలను బలహీన పరచడమే ధ్యేయంగా ‘ది గార్డియన్’ ఈ మేరకు ఒక వ్యాసం ప్రచురించినా దానినే తమకు అనుకూలంగా మార్చుకుంది భారత నాయకత్వం. ‘ఇండియా గవర్నమెంట్ ఆర్డర్డ్ కిల్లింగ్స్ ఇన్ పాకిస్తాన్, ఇంటెలిజెన్స్ అఫీషియల్స్ క్లెయిమ్’ పేరుతో ఏప్రిల్ 4న ఈ వ్యాసం వెలువడింది. హన్నా ఎలీస్-పీటర్సన్, ఆకాశ్ హసన్, షామీర్ బలోచ్ ఈ వ్యాసం రాశారు. పైగా కెనడా కూడా ఇలాగే అభిప్రాయపడుతున్నదంటూ సన్నాయి నొక్కులు కూడా నొక్కింది. ఏమైనా తమ వ్యాసంతో భారత ప్రభుత్వం బెంబేలెత్తిపోతుందని భావించిన గార్డియన్ వ్యాసకర్తలకు చుక్కెదురైన మాట నిజం. ఒకటి నిజం! ఏ ఉగ్రవాద సంస్థ ఈ హత్యలను ఖండించలేక పోయింది. ఆ పనిని ఉగ్రవాద సంస్థల తరపున ది గార్డియన్ స్వీకరించింది. అదెందుకో కూడా ఆ పత్రిక చెబితే ప్రపంచం సంతోషిస్తుంది.

ఎన్నో దశాబ్దాలుగా పాక్ ప్రేరిత ఉగ్రవాదులు, కశ్మీర్‌లోనే కాదు, దేశంలో పలు చోట్ల చేసిన ఉగ్రదాడులకు నీళ్లు నమలకుండా నిక్కచ్చైన సమాధానం చెప్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆయన మంత్రివర్గాన్ని ప్రజలు ప్రశంసల వర్షంలో ముంచెత్తుతున్నారు. గతంలో ప్రధాని మోదీ పాక్ సీమాంతర ఉగ్రవాద దాడుల విషయంలో పాకిస్తాన్‌కు అర్థమయ్యే భాషలోనే దానితో మాట్లాడాలంటూ చేసిన ప్రకటనను ప్రజలు ఆహ్వానించారు.

విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అయితే, పాకిస్తాన్ తన ఉగ్రవాదులకు ఆశ్రయమిస్తూ, తీవ్రవాద కార్యకలాపాలను మానుకోకపోతే, వారితో చర్చల ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అలాగే, భారత్‌లో శాంతిభద్రతలకు, రక్షణకు భంగం కలిగించాలని పాకిస్తాన్ నుంచి ఏ తీవ్రవాది ప్రయత్నించినా, తగిన జవాబు ఇస్తామంటూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ హెచ్చరిక చేశారు. అవసరమైతే, ఇంట్లో చొరబడి చావకొడతాం, వదిలిపెట్టం అని స్పష్టంచేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్న మాటలు సరైనవని, ఎందుకంటే భారత్‌కు అంత శక్తి ఉందని, పాకిస్తాన్ ఆ విషయాన్ని గ్రహించిందని కూడా ఆయన అన్నారు. ఈ ఆత్మవిశ్వాసాన్ని ప్రతిపక్షాలు, వారికి మద్దతునిచ్చే పాశ్చాత్య




దేశాలు సహించలేక పోతున్నాయి. ప్రధాని మోదీ చెప్పినట్టుగా 400 సీట్లు ఎలా సాధిసారో అన్న భయంతో ఈ ప్రకటనలను ఆధారం చేసుకుని వారు దుమ్మెత్తిపోసే కాదు... దుమ్మెజల్లే ప్రయత్నం చేస్తున్నారు.

భారతదేశంలో సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న సమయంలో లండన్ నుంచి వెలువడే ‘ది గార్డియన్’ అన్న పత్రిక పాకిస్తాన్‌లో ఆశ్రయం పొందుతున్న భారత వ్యతిరేక తీవ్రవాదుల హత్యలకీ, భారత్‌కూ ముడిపెడుతూ ఈ వ్యాసం/ నివేదిక వెలువరించింది. సుదీర్ఘమైన ఈ నివేదికలో ఎక్కడా విశ్వసనీయత కలిగిన ఆధారాలు కానీ సరైన దర్యాప్తు కానీ కనిపించడం లేదని రక్షణ విశ్లేషకులు అంటున్నారు. అసలు ఈ ఘటనలు ఎలా జరిగాయన్న విషయంలో కూడా


మోదీ


రాజ్‌నాథ్ సింగ్


ఎస్. జైశంకర్

# దాగినా అదే గతి!

టైమ్‌లైన్‌ను సరిగ్గా ఇవ్వకపోవడాన్ని వారు ఎత్తి చూపుతున్నారు. భారత్‌కు చెందిన నిఘా విభాగమైన రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ (ఆర్ఎడబ్ల్యు) 2020వ సంవత్సరంలో పాకిస్తాన్‌లో 20 వరకు హత్యలు చేయించిందంటూ నిరాధారమైన ఆరోపణలు చేయడమే కాదు, కెనడాలో కూడా ఖలిస్తానీ తీవ్రవాదుల హత్యలకు భారత్‌దే బాధ్యత అనే ఒక అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. గుడ్డిగా భారత వ్యతిరేకతతోనే హన్నా ఎల్లిస్ పీటర్సన్ అన్న ఆ విలేకరి దీనిని వెలువరించినట్టు అర్థమవుతుంది.

కాగా, ఈ ఆరోపణలు నిరాధారమైనవని, దురుద్దేశంతో కూడుకున్నవని భారత ప్రభుత్వం తోసిపుచ్చింది. అయితే, ఈ వ్యాసం వచ్చిన సందర్భంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తీవ్రవాదులు భారత్‌లో తీవ్రవాద చర్యలకు పాల్పడి, పాక్‌లో వెళ్లి దాక్కుంటే అక్కడికి వెళ్లి వారిని నిర్వీర్యం చేస్తామంటూ అనడంతో మరురోజే ఈ వ్యాఖ్యలను ఆధారం చేసుకుని, భారత్ తమ ఆరోపణలను అంగీకరించినట్టుగా గార్డియన్ మరొక వ్యాసాన్ని వెలువరించింది. సార్వభౌమత్వం కలిగిన ఏ దేశమైనా తన శత్రువుల విషయంలో మరొకరకంగా మాట్లాడదన్న విషయాన్ని విస్మరించి, తిరిగి ప్రతివ్యాసాన్ని ప్రచురించడం గార్డియన్ తప్పిదం.

భారత్‌కు పొరుగు దేశాలతో సత్సంబంధాలను కోరుకుంటుందని, అది ఏనాడూ ఎవరిపైనా దాడి చేయలేదని, ఎవరి భూమినీ అంగుళం కూడా ఆక్రమించలేదని ఆయన చెప్పినప్పటికీ, ఈ మాటలు ఆ వ్యాసంలో కనిపించలేదు. పదే పదే భారత్‌ను లక్ష్యంగా చేసుకుని, తీవ్రవాదాన్ని వ్యాప్తిచేస్తుంటే మాత్రం సహించేది లేదని కూడా రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు.

ఈ నేపథ్యంలోనే, గార్డియన్ వ్యాసానికి అది ఊహించని విధంగా సామాజిక మాధ్యమాల్లో దానికి పెద్ద ఎత్తున వ్యతిరేకత ఎదురు కావడాన్ని చూడాలి.

కానీ పాకిస్తానీ అధికారులు మాత్రం భారత్‌పై బురదజల్లేందుకు గార్డియన్ పత్రిక ఇచ్చిన అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకొని ‘రా’ (ఆర్ఎడబ్ల్యు) విదేశీ గడ్డపై దాడులు చేయిస్తోందంటూ విరుచుకుపడ్డారు.

## ఎన్నికలకు ముందు ఇది తొలిసారి కాదు

ఒకనాడు తమ చెప్పు చేతుల్లో ఉండి, 2014 నుంచి స్వేచ్ఛా వాయువులు పీలుస్తూ అంతర్జాతీయ యవనికపై వెలిగిపోతున్న భారత్, ముఖ్యంగా ప్రధాని మోదీ ప్రతిష్ఠను మసకబార్చడం ద్వారా దానిని తిరిగి తన గుప్పిట్లో పెట్టుకోవాలన్నదే ఈ వ్యాసం ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. వాస్తవానికి 2014లో పాశ్చాత్య దేశాలు ప్రోత్సహిస్తున్నవారు (కేజ్రీవాల్ అని ఒక వాదన) కాకుండా ప్రధాని మోదీ విజేతగా అవతరించినప్పుడే వారు షాక్‌కు లోనయ్యారు. అయితే, మోదీ తన కార్యాచరణతో ఇంతింతై... వటుడింతై.. అన్న చందంగా ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయి నుంచి ప్రధాని స్థాయికి పెరిగి బలపడిపోవడాన్ని చూసి సహించ లేకపోతున్నారు. బహుశ, బీజేపీ విజయం మూడవసారి కూడా అనివార్యమని తెలియడంతో, కనీసం వారు ప్రకటించిన 400 స్థానాలు రాకుండా ఉండేందుకు ఈ ప్రతికూల తమ దుష్ప్రచారాన్ని ఉద్దేశించి ఉంటారు.

## 2019లో టైమ్స్ పత్రిక

అందుకే, 2019 ఎన్నికల ముందే ‘ది టైమ్’ పత్రిక ‘ఇండియాస్ డివైడర్ ఇన్ చీఫ్’ అన్న శీర్షికతో ముఖపత్ర కథనాన్ని వెలువరించింది. భారత తొలి ప్రధాని నెహ్రూ ఎంతో గౌరవించి, ప్రేమించిన సెక్యులరిజాన్ని ప్రధాని మోదీ పక్కన పెట్టేసి ట్రిపుల్ తలాక్ వంటి బిల్లులు తీసుకువచ్చి ముస్లిం మైనార్టీకి అన్యాయం చేస్తున్నారన్నది ఆ కథనంలో ఒక ఆరోపణ మాత్రమే. దీనికితోడుగా, ‘కాంగ్రెస్ ముక్త్ భారత్’ అన్న మోదీ నినాదం ఆ పత్రికకు ఎంతో వేదన కలిగిం చింది. ఈ వైఖరితో హిందు, ముస్లింల మధ్య సోదరభావాన్ని పెంచి పోషించే కోరికను ఆయన ప్రదర్శించలేరంటూ వ్యాసం విమర్శించింది. ఎటువంటి నైతిక దిశను అందించకుండానే, భారత్ ప్రమాణాలను పనికిమాలినవని కొట్టివేస్తూ, ఈ నైతిక నిర్ణయాలన్నీ కూడా వర్గ, సాంస్కృతిక యుద్ధపు ప్రమాణాలకు ఉన్నట్లు అనిపించేలా చేశారంటూ ఆరోపణలు చేసింది. జాతీయభావనను కలిగి ఉండటమే ఒక నేరంలా చిత్రీకరించింది. కానీ దానిపప్పులు ఉడకలేదు. ఎందుకంటే, పాక్‌పై భారత్ చేపట్టిన సర్జికల్ స్ట్రైక్స్‌ను 2019ఎన్నికల ప్రచారంలో ప్రస్తావిస్తూ, ప్రధాని మోదీ ‘ఘర్ మె ఘుస్‌కర్ మారా’ (వాళ్లింటికెళ్లి కొట్టొచ్చాం) అంటూ తన ఉపన్యాసాలలో పేర్కొనడం ప్రజామోదం పొంది ప్రధాని మోదీ

రెండవ పర్యాయం కూడా భారీ మెజారిటీతో నెగ్గారు.

**ఈసారి గార్డియన్**

ఈసారి ఎన్నికల్లో ఎన్డీయే 400 స్థానాలను దాటుతుందంటూ బల్లగుద్ది మరీ మోదీ ప్రకటించడం కేవలం ప్రతిపక్షల్లోనే కాదు పాశ్చాత్య దేశాల్లో కూడా అలజడి రేపిందనే విషయానికి సంకేతమే గార్డియన్ ప్రచురించిన నివేదిక. అధికారికవర్గాలు ఈ వ్యాసం దురుద్దేశాలతో కూడుకున్నది, అబద్ధమంటూ ప్రకటించినా, వ్యాసం వెలువడే కొన్నిగంటల ముందు బిహార్‌లో ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ, 'అజ్ కా భారత్ ఘర్‌మే ఘుస్‌కర్ మార్తా హై' (ఇంట్లోకి వెళ్లి తన్ని వచ్చేది నేటి భారత్) అంటూ ప్రధాని మోదీ ప్రజల హర్షోల్లాసాల మధ్య ప్రకటించడం గమనార్హం. నిజానికి ప్రకటనలు చేయడమే కాక చేసి చూపడంతో భారతీయులు దీనిని 'వీరత్వానికి' సంబంధించిన అంశంలా పరిగణి స్తున్నారు. ఒకవేళ ఆ 20మంది తీవ్రవాదులను అర్ఎడబ్ల్యు చంపిందని భారత ప్రజలు నమ్మినా వారికి ఆ సంస్థ పట్ల, ప్రధాని మోదీ పట్లా గౌరవాభిమానాలు పెరుగుతాయే తప్ప తగ్గవు. గార్డియన్ ఊహించినట్టుగా, మోదీని తిరస్కరించక పోగా నెత్తినపెట్టుకుంటారు. అంతర్జాతీయంగా మోదీకి లభిస్తున్న ఆమోదాన్ని, గౌరవాన్ని చూసిన తర్వాత కూడా ఆ పత్రిక ఈ వ్యాసం రాయడం విఫలయత్నం తప్ప మరొకటి కాదు.

**గురివింద గింజ చందంగా**

రష్యా, ఇజ్రాయిల్‌కు చెందిన కేజీబీ, మొస్సాద్ సంస్థల నుంచి స్ఫూర్తిపొందిన భారత ఏజెన్సీలు ఈ కృత్యాలకు పాల్పడుతున్నాయంటూ 'ది గార్డియన్' ఆరోపణల వర్షం కురిపించిందే తప్ప సిఐఎ, ఎంఐ6 సంస్థలు ఇతర దేశాలలో చేసే రాజకీయనాయకుల, శాస్త్రవేత్తల హత్యల గురించి ఎటువంటి ప్రస్తావన చేయక పోవడం వారి ఉద్దేశాలకు అద్దం పడుతోంది.

ప్రస్తుతం పాకిస్తాన్ ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ, నిన్నటి వరకూ అది ఐక్యరాజ్య సమితి సహా అమెరికా, ఇంగ్లండ్ వంటి దేశాలలో బలమైన లాబీలను కలిగి ఉండేది. భారత్‌లోకి, ముఖ్యంగా జమ్ముకశ్మీర్‌లోకి అక్రమంగా చొరబడి తీవ్రవాద కార్యకలాపాలు సాగిస్తూనే, మరోవైపు అమాయకత్వం నటిస్తూ ప్రకటనలు చేస్తుంటే, ఈ దేశాలు, సంస్థలు వారికి అండగా నిలబడేవి. నేడు పాకిస్తాన్‌కు ఆ మద్దతు కానీ, ఆర్థిక పరిస్థితి కానీ లేవు. అందుకే, తామే ఈ హత్యలను జరిపి, భారత్‌పై చెత్తవేసే మార్గాన్ని ఎంచుకున్నట్టు కనిపిస్తోంది. పాకిస్తాన్ నేడు తమ దేశంలో అంతర్గతంగా జరుగుతున్న పరిణామాలను సమీక్షించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అక్కడ కొత్తకొత్త తీవ్రవాద గ్రూపులు అవతరించి, వారిపైనే దాడులకు పాల్పడుతున్న క్రమంలో తప్పు ఎక్కడ జరుగుతోందో పాక్ చూసుకోవాలి.

**పాక్‌లో పెరిగిన ఉగ్రదాడులు**

ఇటీవలి కాలంలో, పాకిస్తాన్‌లో పెరిగిపోయిన తీవ్రవాద దాడులను గార్డియన్ ప్రస్తావించక పోవడం ఆశ్చర్యం. ఒకవైపు బెలూచీలు, పష్తూన్లు, సింధుదేశంలో తీవ్రవాదులు, వీరందరినీ మించిన పాకిస్తానీ తాలిబాన్లు (టీటీపీ) దేశంలో అల్లకల్లోలం సృష్టిస్తున్నారు. అసలు ఈ గ్రూపులే ఒకనాడు హీరోలుగా చెలామణి అయిన తీవ్రవాదులను లేపేస్తున్నారన్న వాదన కూడా ఉంది. ఆధిపత్యం కోసం జరుగుతున్న యుద్ధంగా దీనిని చూడకుండా పాక్ ప్రభుత్వం, ఎదుటి వారిపై బురదజల్లడం దాని దుర్బుద్ధిని పట్టి చూపుతుంది. పాక్ ప్రభుత్వ వైఖరిని పక్కకుపెట్టినా, పాక్ రక్షణ దళాలపై దాడులే కాదు, చైనా చేపట్టిన సీపెక్ కారిడార్‌పై, గ్వాదర్ రేవు వద్ద, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ సరిహద్దుల్లో జరుగుతున్న దాడులు, దుర్ఘటనలపై ఒక్క అంతర్జాతీయ పత్రిక దృష్టి పడకపోవడం విచిత్రమే.

భారత్‌కు ఇప్పుడు ఒక బలమైన ప్రభుత్వం ఉంది. సంకీర్ణ ప్రభుత్వాల యుగం కాదిది. ఇదే, పాశ్చాత్య దేశాలను ఇబ్బంది పెడుతోంది. వారు గతంలోలా తమకు అనుకూలమైన, లాభదాయకమైన విధానాల కోసం భారత్‌ను నియంత్రించ లేకపోతున్నారు. ఇప్పుడు ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ తన ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చి, నిర్ణయాలు తీసుకుంటోంది. ఏమీ చేయలేకపోతున్న పాశ్చాత్య దేశాలు ఈ రకంగా భారత్‌ను రకరకాల సూచీల ఖైదీలో బంధించే ప్రయత్నం చేస్తున్నాయి. కానీ, భారత్ వాటిని కూడా లెక్కచేయడం లేదు. పొరుగుదేశం నుంచి ఉద్భవిస్తున్న తీవ్రవాద ముప్పుకు ముగింపు పలకాలన్న సంకల్పాన్ని శక్తిని రక్షణ మంత్రి వ్యాఖ్యలు ప్రతిఫలిస్తున్నాయి. ఇతర దేశాలలాగే, తన శత్రువులు ఎక్కడ ఉన్నా వారిని వెంటాడి పట్టుకునే అధికారం భారత్‌కు కూడా ఉంది. ఆత్మగౌరవంతో కూడిన నయా భారతంతో ఒకప్పటిలా ఆటలు ఆడటానికి ఇకపై అవకాశం లేదు. ★

ప్రపంచంలో ఎక్కడ ముస్లిం మతోన్మాదుల రక్తపాతం సృష్టించినా ఆ దుర్ఘటనతో పాకిస్తాన్‌కు సంబంధం ఉంటుంది. ముస్లిం మతోన్మాదం ఆధారంగా చెలరేగిపోతున్న ఉగ్రవాదానికి బీజాలు అక్కడే ఉన్నాయి. అంతేకాకుండా, భూప్రపంచం మీద ఎక్కడ హింసకు పాల్పడినా పాకిస్తాన్‌లో తలదాచుకోవచ్చు. కానీ ఆ దోబూచులాట చిరకాలం సాగదని ఇటీవలి కాలంలో తేలిపోయింది. అక్కడ నక్కిన పలువురు ఉగ్రవాదులు వరసగా హతం కావడం మొదలయింది. వీరంతా



భారత్‌లోని జమ్ముకశ్మీర్, పంజాబ్, ఇతర రాష్ట్రాలలో దారుణాలకు పాల్పడినవారే. పెద్ద పెద్ద నేరాలలో నిందితులే. భారత రిసెర్చ్ అండ్ అనాలిసిస్ విభాగం (రా) వీరిని మట్టుపెడుతున్నదని మొదట గుసగుసలు వచ్చాయి. కానీ భారత్ మీద ఎంత పగ ఉన్నా ఆ మాట పాక్ పైకి అనలేకపోయింది. దానికి బోలెడు కారణాలు. వీరందరిని గుర్తు తెలియని సాయుధులే మట్టుపెట్టారు.

కొద్దికాలం క్రితమే జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ఉగ్రవాదం మీద ఉక్కుపాదం మోపింది. ఎక్కడికక్కడ తుదముట్టించడమే ధ్యేయంగా నడుస్తు న్నట్టు కనిపిస్తుంది. ఉగ్రవాద నిర్మూలనే ధ్యేయంగా

పనిచేస్తున్న ఎన్ఐఏ 43 మంది కరుడగట్టిన నేరగాళ్ల జాబితాను ఫోటోలతో సహా సెప్టెంబర్ 21, 2023న విడుదల చేసింది. వీరిలో కొందరు కెనడా కేంద్రంగా పనిచేస్తున్నారు. పాకిస్తాన్ తరువాత భారత వ్యతిరేక ఉగ్రవాద మూకలకు కెనడా స్థావరంగా తయారైన సంగతి తెలిసిందే.

ఇటీవలి కాలంలో విదేశీ గడ్డ మీద 'గుర్తు తెలియని సాయుధుల' చేతిలో మరణించిన కొందరు:

**దావూద్ మాలిక్ (అక్టోబర్ 21, 2023)**



పేరుమోసిన ఉగ్రవాది మౌలానా మసూద్ అజర్ సన్నిహితుడు దావూద్ మాలిక్. లష్కర్ ఎ జబ్బార్ అనే ఉగ్రవాద సంస్థ వ్యవస్థాపకుడు. ఇతడు అనేక భారత

# ఎవరు.. ఎక్కడ.. ఎలా?

వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నాడు. పాకిస్తాన్‌లోని ఉత్తర వజీరిస్తాన్‌లో మిరాలీ ప్రాంతంలో ఇతడిని సాయుధులు హత్య చేశారు. మసూద్ అజర్, మాలిక్ ఇద్దరూ భారత్‌కు మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదులే. మాలిక్ ఒక ప్రైవేటు ఆసుపత్రి వద్ద ఉండగా కాల్చి చంపారు.

**షాహిద్ లతీఫ్ (అక్టోబర్ 11,2023)**



లతీఫ్ లష్కరే మహమ్మద్ ఉగ్రవాద సంస్థకు చెందినవాడు. భారత నిఘా బృందాలు ఇతడి కోసం గాలిస్తున్నాయి. 2016 నాటి పఠాన్‌కోట్ ఉగ్రవాద దాడిలో ఇతడు కీలకపాత్ర వహించాడు. అందులో ఏడుగురు భద్రతా సిబ్బంది చనిపోయారు. పాకిస్తాన్‌లోని సియాల్‌కోట్‌లో ఇతడిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు.

**జియా ఉర్ రెహమాన్ (సెప్టెంబర్ 29,2023)**

జియా లష్కర్ ఏ తాయిబా సభ్యుడు. భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహించడానికి యువకులకు శిక్షణ ఇచ్చాడు. ద్విచక్ర వాహనం మీద వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఇతడిని కరాచీలో కాల్చి చంపారు.

**సుఖ్‌దూల్ సింగ్ (సెప్టెంబర్ 21,2023)**



సుఖ్‌దూల్ సింగ్‌కే సుఖ దునేకె అని కూడా పేరుంది. ఇతడు ఖలిస్తానీ ఉగ్రవాది. అర్షదీప్ సింగ్‌తో కలసి కార్యకలాపాలు నిర్వహించాడు. కెనడా కేంద్రంగా పనిచేసేవాడు. అక్కడే విన్నీపెగ్ అనేచోట హత్యకు గురయ్యాడు.

**అబూ ఖాసిం కశ్మీరీ (సెప్టెంబర్ 8,2023)**



ఖాసిం మరొకపేరు రియాజ్ అహ్మద్. ఇతడు జమ్ముకు చెందినవాడు. రాజౌరీలోని ధాంగ్రి దాడిలో ఇతడు కీలకంగా ఉన్నాడు. పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లోనే ఇతడిని గుర్తు తెలియని వ్యక్తులు మట్టుపెట్టారు.

**సర్దార్ హుసేన్ అరియన్ (ఆగస్ట్ 1,2013)**

అరియన్ లష్కర్ ఏ తాయిబా నాయకుడు. అంతర్జాతీయ ఉగ్రవాది హాఫీజ్ సయీద్‌కు సన్నిహితుడు. జమాత్ ఉద్ దవా అనే మదరసా నెట్‌వర్క్ నిర్మాణంలో కీలక పాత్ర నిర్వహించాడు. కరాచీలోని నవాబ్‌షాలో ఉన్న ఇతడి సొంత దుకాణంలోనే ఆగంతకులు కాల్చి చంపారు. సిధుదేశ్ రివల్యూషనరీ ఆర్మీ అరియన్‌ను చంపినట్టు ప్రకటించుకున్నది.

**హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ (జూన్ 19, 2023)**



నిజ్జర్ ఖలిస్తానీ కార్యకలాపాలలో కీలక వ్యక్తి. ఖలిస్తానీ టైగర్ ఫోర్స్ అధిపతి ఇతడే. గురు నానక్ సిక్ గురుద్వారా సాహెబ్ అధిపతి కూడా ఇతడే. గురుద్వారా ప్రాంగణంలోనే ఇతడిని చంపారు. భారత్‌లో జరిగిన అనేక హింసాత్మక ఘటనలతో ఇతడికి సంబంధం ఉంది.

**అవతార్‌సింగ్ ఖాండా (జూన్ 16,2023)**

బ్రిటన్ కేంద్రంగా పనిచే ఖాండా ఖలిస్తానీ ఉగ్రవాద నాయకుడు. బ్రిమింగ్‌హామ్ ఆసుపత్రిలో చనిపోయాడు. 2023 ఆరంభంలో లండన్‌లోని భారత హై కమిషన్ కార్యాలయాన్ని ధ్వంసం చేసిన వారిలో ఇతడూ ఉన్నాడు.

**పరంజిత్ సింగ్ పంజ్వార్ (మే 6, 2023)**

పంజ్వార్ ఖలిస్తానీ కమాండో ఫోర్స్ అధిపతి. మాలిక్ సర్దార్ సింగ్ అని కూడా ఇతడిని పిలిచేవారు. లాహోర్‌లోని అతడి నివాసం వద్ద హత్యకు గురయ్యాడు. భారత్ మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాదులలో ఇతడు ఒకడు.

**సయ్యద్ నూర్ షాలోబార్ (మార్చి 4,2023)**

షాలోబార్ కశ్మీర్ లోయలో యువకులను ఉగ్రవాద సంస్థలకు ఎంపిక చేసే పని చేసేవాడు. ఇతడికి పాకిస్తాన్ సైన్యం, ఐఎస్ఐ మద్దతు ఉండేవి. ఖైబర్ ఫంక్తుంక్వా ప్రాంతంలో ఇతడిని చంపారు.

**బషీర్ అహ్మద్ పీర్ (ఫిబ్రవరి 20, 2023)**



పీర్ హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థలో ప్రముఖుడు. ఇతడికే ఇంతియాజ్ ఆలం అని మరొక పేరు. రావల్పిండిలో హత్య చేశారు. కశ్మీర్ లోయలో ఉగ్ర కార్యకలాపాలు నిర్వహించే ఇతడు గడచిన 15 ఏళ్లుగా పాకిస్తాన్‌లోనే నివాసం ఉంటున్నాడు.

**సయ్యద్ ఖాలిద్ రజా (ఫిబ్రవరి 27, 2023)**



రజా ఉగ్రవాద సంస్థ అల్ బదర్ ముజాహిదీన్ కమాండర్. కరాచీలో ఇతడిని చంపారు. హిజ్బుల్ ముజాహిదీన్ అధిపతి సయ్యద్ సలాహుదీన్‌కు ఇతడు అత్యంత సన్నిహితుడు. జమ్ముకశ్మీర్‌లోని కుప్వారాకు ఉగ్రవాదులను పంపించడంలో కీలక పాత్ర పోషించాడు.

**అయిజాజ్ అహ్మద్ అహంగర్ (ఫిబ్రవరి 14,2023)**

అహంగర్ కశ్మీర్ ఉగ్రవాది. ప్రపంచంలోనే ప్రముఖ ముస్లిం ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ నాయకుడు. అఫ్ఘానిస్తాన్‌లోని కునార్ ప్రాంతంలో ఇతడి శవం కనిపించింది. అయితే ఇతడిని తాలిబన్ చంపారని భావిస్తున్నారు.

**హర్విందర్ సింగ్ సాంధు (నవంబర్ 19,2022)**



సాంధునే హర్విందర్ సింగ్ రిండా అని కూడా అనేవారు. ఇతడు కూడా ఖలిస్తానీ ఉగ్రవాదే. లాహోర్‌లోని ఒక ఆసుపత్రిలో చనిపోయాడు. పంజాబీ గాయకుడు సిధు మూసేవాలే హత్యతో పాటు పలు నేరాలలో ఇతడు భాగస్వామి.

**రిపుదమన్ సింగ్ మాలిక్ (జూలై 14, 2022)**



రిపుదమన్ బబ్బర్ ఖల్సా ఉగ్రవాది. ఇది కూడా ఖలిస్తానీ ఉగ్రవాద సంస్థ అని తెలిసిందే. కెనడాలోని సురే అనే చోట ఇతడిని కొందరు కాల్చి చంపారు. 1985 నాటి ఎయిరిండియా విమానం మీద బాంబులు వేసిన ఘటనతో కూడా ఇతడికి సంబంధం ఉంది.



**జహూర్ మిస్త్రి (మార్చి 1,2022)**

మిస్త్రి జైష్ ఏ మహమ్మద్ ఉగ్రవాది. ఎయిర్‌లైన్స్ ఐసి 814 విమానం దారి మళ్లించిన నేరంలో ఇతడు ఉన్నాడు. ద్విచక్ర వాహనం మీద వచ్చిన దుండగులు కరాచీలో కాల్చి చంపారు.

# జాగృతిని చదువుదాం.. చదివిద్దాం..

## జాతీయ భావనను బలోపేతం చేద్దాం..
## సాంస్కృతిక వారసత్వాన్ని నిలుపుకుందాం..

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో
మీ మొబైల్ నుంచి చెల్లించడానికి
ఇక్కడ ఉన్న క్యు.ఆర్. కోడ్‌లను
గూగుల్ సెర్చ్‌బార్‌లో ఉండే గూగుల్ లెన్స్‌తో
స్కాన్ చేయండి. లేదా క్రిందనున్న
లింక్‌లను ఉపయోగించండి.

ఐదు సం.రాల చందా రూ.4000/-
http://payit.cc/S18973

సం. చందా రూ.850/-
http://payit.cc/S18970

విడి ప్రతి
రూ.20/-







వెల : రూ.1474/-
https://payit.cc/S32796

తక్కువ ఖర్చుతో జాగృతి సంచికను
రిజిస్టర్డ్ పార్సిల్
(మ్యాగజైన్ పోస్టు) ద్వారా అందుకోవడానికి
పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను ఉపయోగించాలి.
(సంవత్సర చందా రూ.850/- +
మ్యాగజైన్ పోస్టు సం॥నికి రూ.624/- )

**Bank A/c details :**
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch,Hyderabad,
IFSC : UTIB0002157,PAN : AAATJ3829L

వివరాలకు సంప్రదించండి సర్క్యులేషన్ మేనేజర్ : 040-27561453 / 9959997013

jagritiweekly.com  facebook.com Jagriti Telugu Weekly  youtube.com/@Jagrititv  3-4-228/4/1, Kachiguda, Hyderabad-027.



హనుమాన్ జయంతి
(23-04-2024)
శుభాకాంక్షలు
ఫిర్ ఏక్‌బార్ మోది సర్కార్
తెలుగుదేశం, జనసేన బలపరచిన విజయవాడ పశ్చిమ
అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా నన్ను,
భారతీయ జనతాపార్టీ, జనసేన బలపరచిన
తెలుగుదేశం పార్టీ విజయవాడ లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి
శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని) గారిని
అత్యధిక మెజారిటితో గెలిపించ ప్రార్థన.
సైకిల్, కమలం పువ్వు గుర్తుకే ఓటేద్దాం!
నియోజకవర్గ
అభివృద్ధికి పాటుపడుదాం...!
పోలింగ్ తేది
13 మే 2024
మీ
యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి )




భారత్ ఇప్పుడు ఆర్థికాభివృద్ధి పథంలో దూసుకుపోతున్నది. మన జనాభా చైనాను అధిగమించింది. సాధించిన దౌత్య విజయాలు, శాస్త్ర సాంకేతిక పురోగతి, సైనిక పాటవం అమెరికా సహా ప్రపంచం భారత్ ప్రాధాన్యాన్ని గుర్తించక తప్పని పరిస్థితులు కల్పించాయి. ఈ సమూల మార్పులకు కేంద్ర బిందువు భారత ప్రధాని నరేంద్ర మోదీ. 2024 లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కావచ్చు, ఇతర కారణాలతో కావచ్చు. అమెరికా వారపత్రిక 'న్యూస్‌వీక్' మోదీతో ముఖాముఖి నిర్వహించింది. గంటన్నర పాటు సాగిన ఈ ముఖాముఖిలో పత్రిక సంపాదక వర్గం రాసిచ్చిన ప్రశ్నలకు మోదీ సమాధానాలు ఇచ్చారు. న్యూస్‌వీక్ ప్రెసిడెంట్, సీఈఓ దేవ్ ప్రగడ్, గ్లోబల్ ఎడిటర్ ఇన్ చీఫ్ నాన్సీ కూపర్, ఎడిటోరియల్ డైరెక్టర్ (ఆసియా) దానిష్ మంజూర్ భట్ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఆర్థికాభివృద్ధి, అయోధ్య, విదేశీ వ్యవహారాలు,పాక్- చైనా సంబంధాలు, దేశంలో పత్రికా స్వేచ్ఛ లేదన్న విమర్శ, మౌలిక సదుపాయాల కల్పన, పర్యావరణం, ముస్లింలకు ప్రాతినిధ్యం వంటి అంశాలపై మోదీ సమాధానాలు ఇచ్చారు.

మోదీ అన్‌స్టాపబుల్ శీర్షికతో (నిలువరించడం సాధ్యం కాని) వెలువడిన ఈ ముఖాముఖీలోని కొన్ని అంశాలు:

**అయోధ్య ప్రాధాన్యం గురించి**

జాతీయతా స్పృహ మీద రాముని పేరు లిఖితమైంది. మా నాగరికతలోని విలువలను, ఆలోచనలను ఆయన జీవితం తీర్చిదిద్దింది. మా పుణ్యభూమి అంతటా ఆయన పేరే ప్రతిధ్వనిస్తూ ఉంటుంది. ప్రాణప్రతిష్ఠ వేళ నేను 11 రోజుల దీక్షలో ఉన్నప్పుడు రాముని పాదస్పర్శను అనుభవించిన క్షేత్రాలన్నింటిని చూశాను. మా అందరిలో రాముడి పట్ల ఎంత భక్తి ఉన్నదో ఆ యాత్రతో తెలిసింది. రాముడు తిరిగి తన స్వస్థలానికి రావడం అంటే భారతజాతి ఐక్యతలో చరిత్రాత్మక ఘట్టం. ఆలయ నిర్మాణం, ప్రాణప్రతిష్ఠ శతాబ్దాల ఓరిమి, త్యాగాలకు పతాకస్థాయి. బాలరాముడు తన స్వస్థలానికి తిరిగి రావాలని కోరుకుంటున్న 1.4 బిలియన్ భారతీయుల ప్రతినిధిగానే ప్రాణప్రతిష్ఠలో పాల్గొంటున్నానని నన్ను ఆహ్వానించినప్పుడే అనుకున్నాను. ఆ క్షణం కోసం ఎదురుచూస్తున్న అసంఖ్యాక రామభక్తుల ఆకాంక్షలను మోసుకుంటూ నేను అక్కడికి వెళ్లాను. ఆ కార్యక్రమం దీపావళితో పాటు జాతి అంతా ఐక్యంగా ఉత్సవం జరుపుకునేటట్టు చేసింది. ప్రతి ఇంటా రామజ్యోతి వెలిగింది.

**మోదీ ముద్ర**

నన్ను ప్రజలు ఏ విధంగా గుర్తు పెట్టుకుంటారో ఆలోచించడం నా పని కాదు. అలాంటి ఆలోచనతో నేను లేను కూడా.

**రాబోయే ఎన్నికలు**

హామీలు నెరవేర్చిన ప్రభుత్వంగా మాకు మంచి పేరు ఉంది. ఈ విషయంలో ప్రజలు చాలా పట్టింపుతో ఉంటారు. ఎందుకంటే గతంలో ప్రభుత్వాలు హామీలు ఇచ్చాయి కానీ, వాటిని నెరవేర్చిన దాఖలాలు లేవు. మా ప్రభుత్వం సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ , సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ లక్ష్యంతో పని చేసింది. అంటే అంతా కలసి అందరి అభివృద్ధికి, అందరి విశ్వాసంతో, అందరి కృషితో పురోగమించాలి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలలో 11వ స్థానం నుంచి భారత్ ఐదో స్థానానికి ఎగబాకిన వైనాన్ని ప్రజలు గమనించారు. ఇవాళ భారతీయుల ఆశయం ఏమిటీ అంటే, ఐదో స్థానం నుంచి మూడో స్థానానికి చేరుకోవాలి.

మా కూటమి రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రపంచంలో జరిగిన పరిణామాలు గమనార్హమైనవి. చాలా ప్రభుత్వాలు అప్పటిదాకా ఉన్న ప్రజాబలాన్ని కోల్పోవడం మొదలయింది. గడచిన కొన్ని సంవత్సరాలుగా ప్రపంచంలోని ఆయా ప్రభుత్వాల మీద అసంతృప్తి ప్రబలింది. ఇందుకు భారత్ మాత్రం మినహాయింపు. ఇక్కడ మా ప్రభుత్వానికి ప్రజా మద్దతు పెరుగుతున్నది.

**ప్రజాస్వామ్యం, పత్రికా స్వేచ్ఛ**

మా రాజ్యాంగం చెప్పింది కాబట్టి మేము ప్రజా స్వామికవాదులం కాలేదు. అది మా వారసత్వంలోనే ఉంది.

భారత్ ప్రజాస్వామ్యానికి కన్నతల్లి వంటిది. తమిళనాడులోని ఉత్తర మేరూర్ శిలాశాసనాలలో 1100–1200 సంవత్సరాలుగా పాటిస్తున్న భారత ప్రజాస్వామిక విలువలు ఎలాంటివో ఉటంకించారు. అలాగే మా పురాతన గ్రంథాలు కూడా. ఇక్కడ విస్తృత సంప్రతింపుల వ్యవస్థల ద్వారానే రాజకీయ వ్యవస్థలు పాలన సాగించాయని చెప్పే ఉదాహరణలు వాటిలో కనిపిస్తాయి. ప్రపంచంలోనే అతి పెద్ద మా ప్రజాస్వామిక వ్యవస్థలో 2019 నాటి సాధారణ

## మా నాగరికతను

ఎన్నికల వేళ 600 మిలియన్‌ల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. రాబోయే కొన్ని నెలలోనే 970 మిలియన్‌ల అర్హులైన ఓటర్లు తమ వయోజన ఓటింగ్ హక్కును వినియోగించుకుంటారు. దేశం మొత్తం మీద పది లక్షలకు పైగా పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తారు.

పోలింగ్‌లో పాల్గొనే ఓటర్ల సంఖ్య నిరంతరాయంగా పెరగడం అంటే ప్రజలకు భారత ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసం ఉందని చెప్పే ప్రశంసా పత్రం వంటిది.

భారత్ వంటి దేశంలో ప్రజాస్వామ్యం ఇంత ప్రభావవంతంగా పనిచేస్తున్నదంటే అందుకు కారణం ఇక్కడ పాలన గురించి మంచిచెడ్డలు తెలిపే ఒక యంత్రాంగం ఉండడం వల్లనే. ఈ విషయంలో మా మీడియా సహకారం కూడా ఉన్నది. మాకు 1.5 లక్షల రిజిస్టర్డ్ ప్రచురణ సంస్థలు, వందల సంఖ్యలో న్యూస్ చానల్స్ ఉన్నాయి.

అయితే భారత్‌లో కొందరు, పాశ్చాత్య దేశాలలో కొందరు ఈ దేశ ప్రజలతో సంబంధం కోల్పోయారు. భారతీయుల ఆలోచనా పద్ధతి, భావనలు, ఆకాంక్షలను గమనించే విషయంలో వారు దూరంగా జరిగారు. ఇలాంటి వాళ్లే పత్రికా స్వేచ్ఛ అడుగంటుతున్నదని ఆరోపిస్తున్నారు.

**మౌలిక సదుపాయాల కల్పనా రంగం, పర్యావరణం**

గడచిన పదేళ్లలో మా జాతీయ రహదారుల వ్యవస్థ 60 శాతం వృద్ధి చెందింది. 2014లో 91,287 కిలోమీటర్లు (56,723 మైళ్లు) ఉన్న ఈ వ్యవస్థ, 2023 నాటికి 1,46,145 కిలోమీటర్లకు (90,810 మైళ్లు) విస్తరించింది. మా విమానాశ్రయాల సంఖ్య రెట్టింపు కంటే మించింది. 2014లో 74 విమానాశ్రయాలు ఉంటే, 2024లో వాటి సంఖ్య 150కి చేరుకుంది. అలాగే సాగరమాల పథకం ద్వారా మా నౌకాశ్రయాలు సామర్థ్యాన్ని కూడా





# తీర్చిదిద్దినదే రామనామం

## న్యూస్‌వీక్ ముఖాముఖీలో ప్రధాని నరేంద్ర మోదీ

పెంచుకున్నాం. మా ప్రయాణికుల సౌకర్యం కోసం టెక్ స్మార్ట్ 'వందే భారత్' రైళ్లు వేసుకున్నాం. ఉడాన్ పథకంతో సామాన్య భారతీయుడు కూడా విమానంలో ప్రయాణించే సదుపాయం కల్పించుకున్నాం. నగర, పట్టణ ప్రాంత రవాణాను సరళం చేసేందుకు మరిన్ని మెట్రో లైన్‌ల నిర్మాణం మీద దృష్టి పెట్టాం. ఇటీవలనే మా వైమానిక వ్యవస్థ వేయి విమానాల కోసం ఆర్డర్ ఇచ్చింది. దీనిని బట్టి మా పౌర విమానయాన వ్యవస్థ ఎంత పురోగమించిందో అర్థం చేసుకోవచ్చు. అలాగే మా భౌతిక సదుపాయాల కల్పనకూ, పర్యావరణ మార్పుల పోరాటానికీ మధ్య ఎలాంటి ఘర్షణ లేదు. రూఫ్‌టాప్ సౌర విద్యుత్ పథకంతో పది మిలియన్ గృహాలకు విద్యుత్ వెలుగులు అందాయి. సౌర విద్యుత్‌తో నడిచే పంపులతో రైతుల సాధికారత సాధ్యం చేశాం. 400 మిలియన్‌ల విద్యుత్ సామర్థ్యం కలిగిన బల్బులు అందించాం. ఇవన్నీ పర్యావరణ పరిరక్షణకే. 2014 నుంచి భారత్ తన సౌర విద్యుత్ సామర్థ్యానికి తోడు, రెన్యువబుల్ ఎనర్జీ మీద పెట్టుబడులను పెంచుకుంది. తద్వారా 2014లో 2,820 మెగావాట్ సామర్థ్యం ఇప్పుడు 72,000 మెగావాట్‌కు చేరుకుంది.

మేం పరిణామాత్మక ఆర్థిక సంస్కరణలు చేపట్టాం. జీఎస్‌టీ, కార్పొరేట్ పన్ను తగ్గింపు, దివాలా కోడ్, కార్మిక చట్టాలలో సంస్కరణలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనలను సరళం చేయడం అందులో ఉన్నాయి. దీనితో వ్యాపారం రంగంలో మంచి పురోగతి సాధ్యమైంది. దేశంలో వస్తువుల తయారీ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఉత్పత్తి ఆధారిత పథకాలను తేవడానికి చొరవ చూపాం. ఈ పథకాలను ఎలక్ట్రానిక్స్, సోలార్ మాడ్యూల్స్, వైద్యరంగ పరికరాలు, ఆటోమొబైల్ వంటి 14 రంగాలకు అందుబాటులోకి తెచ్చాం.

ఆర్థిక పురోగతిని స్థిరం చేయడం, ప్రవాస భారతీయుల సేవలు వంటి అంశాలు కూడా ప్రధాని ప్రస్తావించారు.

### మహిళలకు ప్రాధాన్యం

నేటి భారత పురోగతి కథనంలో అగ్రభాగాన నిలిచినవారు మహిళలే. మహిళా అభివృద్ధి అని కాకుండా, మహిళల ఆధ్వర్యంలోని అభివృద్ధి అని మేం పదబంధాన్ని మార్చాం. మీరు కూడా అదే పదం ఉపయోగించడం నన్ను సంతోషింప చేసింది. రాష్ట్ర శాసనసభలలో, పార్లమెంట్‌లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే చట్టం తెచ్చాం. మరొక 15 శాతం మహిళలు ఈ లోక్‌సభ ఎన్నికలలో ఓటు వేసే హక్కు పొందారు. సైనిక దళాలు సహా పలు రంగాలలో ఇవాళ దేశంలో మహిళలు ప్రాతినిధ్యం పొందారు. పేద మహిళల కోసం 285 మిలియన్‌ల బ్యాంకుల ఖాతాలు మా ప్రభుత్వం తెరిచింది. 300 మంది మహిళా పారిశ్రామిక, వాణిజ్య వేత్తలకి ఉచిత రుణాలు ఇచ్చింది. నమో డ్రోన్ దీదీ పథకం, లక్షాధికారి దీదీ పథకం వంటి వాటితో వారు లబ్ధి పొందారు. దేశంలోని పైలట్లలో 15 శాతం మహిళలు. ఇది ప్రపంచంలోనే పెద్ద సంఖ్య. మహిళా కార్మికుల శాతం కూడా పెరిగింది. 2017లో 23 శాతం ఉన్న వారి వాటా 2023 నాటికి 37 శాతానికి చేరుకుంది.

### చైనా, క్వాడ్‌ల గురించి

మనకి ఇప్పుడు ప్రపంచంలో అనేక దేశాలు కూడిన చాలా వేదికలు ఉన్నాయి. అలాగే క్వాడ్ ఒకటి. ఇది ఎవరికీ వ్యతిరేకం కాదు. ఎస్‌సీఓ, బ్రిక్స్ వంటిదే ఇది కూడా. ఒక సానుకూల అజెండాతోనే క్వాడ్ పనిచేస్తున్నది. భారత్ వరకు చైనాతో సంబంధాలు చాలా ముఖ్యమైనవి, ప్రాధాన్యం కలిగినవి. సుదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు తక్షణం పరిష్కారం కావాలి. ఇరు దేశాల మధ్య స్థిరమైన, శాంతియుతమైన సంబంధాలు కొనసాగడం మా రెండు దేశాలకే కాదు, ప్రపంచానికి, ఈ ప్రాంతానికి కూడా ముఖ్యమే. మేం సరిహద్దులలో శాంతిని నెలకొల్పగలమనే నమ్మకం నాకు ఉంది.

### పాకిస్తాన్ గురించి

కొత్త ప్రధానికి నా అభినందనలు. ఈ ప్రాంతంలో శాంతిసౌభాగ్యాలు ఏర్పడాలని, భద్రత ఉండాలని చెబుతాను. అలాగే హింస, ఉగ్రవాదాలకు ఈ ప్రాంతం దూరంగా ఉండాలి. అయితే పాక్ అంతర్గత అంశాల గురించి నేను వ్యాఖ్యానించను.

### 370 రద్దు విమర్శల గురించి

క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవడానికి మీరు (న్యూస్‌వీక్ బృందం) పర్యటించాలని, అక్కడ ఏర్పడిన సానుకూల వాతావరణం చూడాలని నేను ఆకాంక్షిస్తాను. నేను గడచిన మాసంలోనే జమ్ముకశ్మీర్‌లో పర్యటించాను. మొదటిసారి అక్కడి ప్రజలు తమ జీవితాల పట్ల ఆశావహంగా ఉన్నారు. అభివృద్ధి, మంచి పాలన, సాధికారత వంటి అంశాల పట్ల వారిలో నమ్మకం కలుగుతున్నదనే అనిపిస్తున్నది.

శాంతి నెలకొనడం వల్ల వచ్చే లాభాలను వారు పొందుతున్నారు. ఒక్క 2023లోనే 21 మిలియన్ పర్యాటకులు జమ్ము కశ్మీర్‌ను సందర్శించారు. ఉగ్రవాదప్రేరిత ఘటనలు గణనీయంగా తగ్గిపోయాయి. బంద్‌లు, హర్తాళ్లు, రాళ్లు విసరడం తగ్గిపోయాయి. ఒకప్పుడు సాధారణ జీవితాన్ని అస్తవ్యస్తం చేసిన ఈ దుర్ఘటనలు ఇక గతం. మహిళల జీవితంలో నవోదయం జరిగింది. పురుషులతో సమంగా ఆస్తి హక్కు అనుభవిస్తున్నారు. 370 అధికరణం రద్దు తరువాత అక్కడ అంతర్జాతీయ కార్యక్రమాలు–ఫార్ములా 4 రేసింగ్, జీ 20 సమావేశాలు వంటివి– నిర్వహించే వాతావరణం ఏర్పడింది. ★


త్వమస్మిన్ కార్యనిర్యోగే
ప్రమాణం హరిసత్తమ।
హనుమాన్ యత్నమాస్థాయ
దుఃఖ క్షయకరో భవ॥
హనుమాన్ జయంతి
(23-04-2024)
శుభాకాంక్షలు
ఫిర్ ఏక్‌బార్ మోది సర్కార్
అబ్ కి బార్ చార్ సౌ పార్
కమలం గుర్తుకే ఓటేద్దాం!
నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుదాం...!
పోలింగ్ తేది
13-05-2024
వినోద్ రావు
ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి


సబ సుఖ లహై
తుమ్హారీ శరణా।
తుమ రక్షక
కాహూకో డరనా॥
హనుమాన్ జయంతి
(23-04-2024)
శుభాకాంక్షలు
ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (మాజీ ముఖ్యమంత్రి, ఎ.పి.)
జాతీయ కార్యవర్గ సభ్యులు, భారతీయ జనతా పార్టీ




20

# శ్రీరాముని జీవితం కంటకాకీర్ణమైన ధ్యేయపథం

రామాయణం భారతీయులకు పవిత్ర జాతీయ గ్రంథం. ఇది ఏదో ఒక మతానికి చెందిన, ఒక సంప్రదాయానికి పరిమితమైన గ్రంథం కాదు. రాముడు ఒక కులానికో, ఒక వర్గానికో ప్రాతినిథ్యం వహించడు. యావద్భారత ప్రజలకు గౌరవాస్పదుడైన సంపూర్ణాదర్శ పురుషుడు. మర్యాదా పురుషోత్తముడు. చాలా మందికి రాముడు ఇష్టదైవం. ఆరాధ్య దైవం. ఆయన ఒకానొక పాలక వర్గానికి చెందినవాడు అని పరిమితం చేయబూనుతారు కొందరు అజ్ఞానులు రాముడి కథ ఒక ఆదర్శ మానవుని కథ కాదుట. ఒక బూర్జువా కథ అట. లేదా కార్మిక వర్గ నాయకుని కథ అట (ఇలా కూడా ఒక వాదం). కాని అవి దుస్సాహసంతో వక్రబుద్ధితో చెప్పేమాటలు, యదార్థాలు కావు.

ఉదాహరణకు రామాయణంలో రాముని కథ ఎప్పుడు ఆరంభమయింది? వనవాసగమనంతోటే వాస్తవానికి కథారంభం. అంతకు ముందు రాముడు విద్యార్థి, యువకుడు లేదా శిష్యుడు. ఇక రామాయణ కథ ఎప్పుడు ముగింపునకు వచ్చింది. సీతాదేవి అగ్ని పరీక్షతోటి ముగిసింది. తరువాత జరిగింది పట్టాభిషేకం. అటు తరువాత ఉత్తరకాండ. రామకథ ప్రధానంగా అరణ్య. కిష్కింద, సుందర, యుద్ధకాండలలో ఉంది. వీటిల్లో రాముడు నాయకుడు. ఆ నాయకుని సామాజిక లేదా ఆర్థిక స్థాయి ఏమిటి? రాముడు రాజు కాదు మంత్రికాదు, పారిశ్రామికవేత్తకాదు. ఒక సాధారణ మానవుడు కూడా కాదు.ఆయన అడవుల పాలైన వ్యక్తి.రాజ్య బహిష్కృతుడు భార్యాపహృతుడు కూడా. రాజ్యంలేదు. అధికారం లేదు. డబ్బు లేదు. తిండి లేదు. బట్ట లేదు. పెండ్లాములేదు. నా అనేవాడు ఎవ్వడూ లేడు. అంటే అర్థబలం, అంగబలం రెండూ లేవు. ఇట్టి రాముడికి ఆధారం ఏమిటి? తన ధ్యేయనిష్ఠే తనకు మార్గదర్శకం. తన వీర వ్రతమే తనకు సాధనం. తన ధర్మనిష్ఠ, శౌర్య ధైర్యాలు, తన పౌరుష పరాక్రమాలు అవే ఆధారం. ఇది కూడా బూర్జువా లక్షణమే అంటే కార్మికుల శక్తిని సమీకరించే వాళ్లు కూడా బూర్జువాలే. అసలు ఇలాంటి వర్గీకరణకై ప్రయత్నించటమే తప్పు. రంగుటద్దాలు పనికిరావు రాముడిని చూసేటప్పుడు. స్వచ్ఛమైన చూపు కావాలి. దివ్య చక్షువులు కావాలి.

ఇంకో విషయం కూడా ఉంది. రామాయణంలో రాముడు ఒక్కడే ఇలా ఉన్నాడు. గాని మిగతా బంధువులు సుఖంగానే ఉన్నారని కూడా చెప్పలేము. రాముడు అడవికి బయలుదేరాడు. తండ్రి దశరథుడు ఆ మరుక్షణమే కన్నుమూశాడు. ముగ్గురు తల్లులూ విధవలైనారు. జీవచ్ఛవాలైపోయారు. లక్ష్మణుడు సరేసరి. భార్యకు దూరమైనాడు. అన్నవెంట అడవులపాలయినాడు. సీతసంగతి చెప్పేదేముంది? ఇక అయోధ్యా నగరవాసుల ఆక్రందనలు రాముడి చెవిదాకా వినవస్తూనే ఉన్నాయి చివరిదాకా. భరతుడేమో జటావల్కలాలు ధరించి సర్వసంగ పరిత్యాగివలె జీవించాడు. భరతుడితోటే శత్రఘ్నుడు. ఇక సౌఖ్యం ఎవరికి ఏడ్చింది? రాముడు తాను సుఖపడలేదు. భార్యనూ తల్లిదండ్రులను బంధు మిత్రాదులను సుఖపెట్టలేదు. భౌతిక సుఖభోగాలను ప్రమాణంగా గ్రహించి ఆ కొలతలతో కొలిచి చూస్తే ఇదీ తేలే సారాంశం. ఇక రాకుమారులు అవటంలో అర్థం ఉందా?

ఎవరి కుమారుడయినా రాముడులాంటి వ్యక్తి ఇలాగే ప్రవర్తిస్తాడు. రాముడిని ప్రధానంగా మనం ఒక మనిషిగా, ఒక ఆదర్శమానవునిగా చూడాలి. ఆ దృష్టితో చూచినప్పుడు మానవతావాదానికి అవధి భూతమయిన ఆదర్శ స్థితిగా పరమ ప్రమాణంగా నిల్చినవాడు రాముడు. రాముని దృష్టాంతం మనకు ఇందుకు ఉపకరిస్తుంది.

**వైశంపాయన**

**'జాగృతి' 13-03-1982 సంచిక నుంచి**

ఆధ్యాత్మికం

సప్త చిరంజీవులు

## ప్రభుభక్తి పరాయణుడు కృపుడు



కృపుడు శరద్వంతుడనే మునికుమారుడు. కురుకుల పితామహుడుగా ప్రసిద్ధి చెందిన భీష్ముని తండ్రి శంతనుడి ప్రాపకంలో పెరిగాడు. ధనుర్విద్య కోసం శరద్వంతుడు చేస్తున్న తపస్సు మెచ్చని దేవతల కోరిక మేరకు, ఆయన తపోభంగానికి ఇంద్రుడు అప్సరసను పంపుతాడు. ఆమెను చూచిన శరద్వంతుడికి వీర్యపతనమై అది కత్తిమీద పడి కుమారుడు, కుమార్తె జన్మిస్తారు.ఆయన తిరిగి తపస్సుకు వెళ్లగా వేటకు వచ్చిన శంతనుడు చిన్నారులను 'కృప'తో చేరదీయ డంతో వారికి కృపుడు, కృపి అని పేరు వచ్చింది. అనంతరం తిరిగి వచ్చిన శరద్వంతుడు కుమారుడికి శస్త్రాస్త్ర విద్యలు నేర్పాడు. కృపుడు కురుపాండవులకు తన బావ, కృపి భర్త ద్రోణాచార్య కంటే ముందటి గురువు. ధర్మరాజాదులకు ధనుర్విద్య నేర్పసాగాడు. ఆ తరువాత కురుసభలో ప్రముఖుడిగా ఉన్నాడు. పాండవ కౌరవుల అస్త్ర విద్యా ప్రదర్శనలో కర్ణుడు పాల్గొనుటకనర్హుడని మొదట ప్రకటించిందని కృపుడే. తన శక్తిని అధికంగా అంచనా వేసుకుంటున్న కర్ణుడిని ఆక్షేపించి, దుర్యోధనుడి పాండవుల బలాలు వివరించాడు. పాండవులు పట్ల దుర్యోధనుడి వైఖరి నచ్చక అదీ భీష్మునితో పాటే హితవు చెప్పేవాడు. సంగ్రామ నివారణకు కృషి చేసిన వారిలో ఆయనా ఒకరు. కృపుడు కురురాజు ఆశ్రయంలో ఉంటున్న కారణంగా ప్రభుభక్తిని చాటుకునేవాడు తప్ప గట్టిగా మందలించి ఎరుగడు. ఈ విషయంలో భీష్మ

# అసురశక్తి ముక్తిప్రదాత భగవాన్ శ్రీకృష్ణ

20




గోకులం చుట్టుపక్కల ముసురుకుంటున్న అనేక అసురశక్తులను, రాక్షస ప్రవృత్తులను సంహరించి వారందర్నీ ముక్తులను చేసాడు. వారి హృదయాలలో ధార్మికభావన, రాష్ట్ర ప్రేమభావనా నిర్మించాడు. వారిని బంధించి ఉన్న క్షుద్ర వ్యక్తిగత భావనలను తుదముట్టించి, నిస్వార్థ ప్రేమను అవలంభింపచేసి ముక్తావస్థను నిర్మించారు. ఆయన నిష్కపట, సరళ, ప్రేమపూరిత,వ్యవహార, ఆచారాలవల్లనే గోకులం లోని సమస్త స్త్రీ పురుషులు ఆయనను హార్ధికంగా ప్రేమించారు. ఆయన అంగుళీనిర్దేశ మాత్రాన సర్వస్వం త్యాగం చేయ సంసిద్ధులయ్యారు. యుగ యుగాలనుంచి ఆచరిస్తున్న 'ఇంద్రపూజ'కు ఆయన ఒక్కమాట మీద స్వస్తి చెప్పి తత్‌స్థానే 'గోవర్ధన పూజను' ఆరంభించారు. శ్రీకృష్ణుడు ప్రాచీన పరిపాటికి స్వస్తి చెప్పాడు. దాని స్థానంలో నవీన పరిపాటిని నెలకొల్పాడు. 'గోవర్ధనధారణ' ఆయన చేసిన సంఘటనా కౌశల్యానికి అపూర్వ నిదర్శనం.

మధుర నుంచి ఆయనకు పిలుపు వచ్చింది. 'కంసవధ'కు ఉపయుక్త అవసరం సమీపించింది. ప్రతి మృత్కణమునూ తనదిగా భావించి లీనం చేసుకొన్న ఆ పరమ ప్రియమైన 'గోకుల్' భూమిని విడిచిపోవలసిన అగత్యం ప్రాప్తించింది. నందుడూ, యశోదా, గోపగోపికలూ, గోపకుమారులూ, గోవులూ, గో శిశువులూ దారుణ దుఃఖాన్ని అనుభవిస్తుండేవి. వారి ఆత్మయే వారిని త్యజించుతూంది. యావద్గోపకులం కన్నీరుమున్నీరుగా విలపించింది. కృష్ణుడికి కూడా హృదయం అనేది ఉన్నది. జడుడుకాదు. శిలకాదు. కాని భావనకన్న కర్తవ్యం ముందుగా అనుష్ఠాయం. గోకులం యావత్తూ ప్రవహించే వేడి కన్నీటి కాల్వలు కూడా ఆయన మార్గాన్ని అడ్డు లేకపోయినది. రాష్ట్రీయ కర్తవ్యం కొరకు ప్రేమను బలిగా అర్పించాడు. ప్రేమ మయుడైన భగవానుని అద్భుత ప్రేమయిది.

కంసుని సంహరించడంలో ఆయనకు ఎలాంటి విపత్తును ఎదుర్కోవలసిన బాధకల్గలేదు. కారణం ప్రజయావత్తూ ఆయనకు అండగా ఉన్నది. మధురలో కంసుని దర్భారులో ప్రవేశించకముందు, కృష్ణుడు ప్రజలలో చాలమందితో కలసి మంతనాలు జరిపారు. స్వకీయ ప్రచండ పరాక్రమం ద్వారా రాజ్యాన్ని జయించినా, తాను రాజుకాలేదు. ఉగ్రసేనుణ్ణి పట్టాభిషిక్తుణ్ణి చేసాడు. కానీ ప్రజాసేవ మాత్రం చేస్తూనే ఉన్నాడు. ఆయన మధురలో ఉండడం కంసుని ఆప్తమిత్రులకూ, దగ్గర బంధువులకూ అసహ్యం అయింది. ఫలితం జరాసంధుడు మధురను ఆక్రమించాడు. కృష్ణుని ఆధ్వర్యంలో మధురా పౌరులు జరాసంధుడికి పాఠం నేర్పారు. జరాసంధుడు అవమానితుండై చిన్న బుచ్చుకొని తన స్థానాన్ని చేరుకున్నాడు. ఐతేనేం. మళ్లీ దాడిచేశాడు. ఈ సారి కూడా ఓటమి సంభవించింది; ఇల్లా 16 సంవత్సరాలదాకా ఈ యుద్ధం జరుగుతూనే వచ్చింది. ప్రతి సంవత్సరమూ తటస్థించే ఈ యుద్ధం మధురానగరికే అఘాతకరమని శ్రీకృష్ణుడు నిశ్చయించుకొన్నాడు. జరాసంధునికి మధుర మీదగల కోపం కాక, తనపై ఉన్న ద్వేషమే ఈ పోరాటానికి కారణం అని కూడ తెల్చుకున్నాడు. అందుకని మధురను విడువడానికి నిశ్చయించుకొన్నాడు. మధురను రక్షించే నిమిత్తం దానిని అసహాయనుగా చేసి విడిచిపోయినాడు జరాసంధుడు చాలా హడావిడితో ఆక్రమణ సన్నాహాలు చేసికొని వచ్చాడు. ఈ మారు కాల యముణ్ణి కూడా వెంటతెచ్చాడు. రెండుపక్షల సైన్యాలు యుద్ధానికి అయత్తమైనాయి; యుద్ధభేరీ మ్రోగింది. ఇంటిలో శ్రీకృష్ణుడు రణభూమిని వదలి పారిపోవడం ప్రజచూచింది. కృష్ణునిలాంటి వీరయోధుడు యుద్ధంలో వీపు చూపి పారిపోతున్నాడు. "కృష్ణా! ఎక్కడికి పారిపోతావీ విధంగా. ఇదా కా పురుషత" అని కేకలు వేసాడు జరాసంధుడు. నిజానికి రణం విడిచి పారిపోవడం పురుషలక్షణంకాదు. తన పేరుకు కూడా ఎంతో కళంకం ఐనా రాష్ట్ర హితం కొరకు ఆవశ్యకమైన పనియిది; అందుకనే ఏ పనిని 'అ కార్యముజుష్టమస్వర్గ్య మకీర్తికరమ్' అని తలంచి

**"క్లైబ్యం మాస్మగమంపార్థ నైతత్త్వయ్యుపపద్యతే**
**క్షుద్రం హృదయదౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరంతపః"**

అని ఉద్బోధిస్తూ అర్జునుణ్ణి చీవాట్లు పెట్టి, గీతాజ్ఞానాన్ని ఉపదేశించి యుద్ధానికి పురికొల్పిన సుక్షత్రియుడైన శ్రీకృష్ణుడే రణభూమిని విడిచి పారిపోయినాడు.

**'జాగృతి'**
**31-08-1956 సంచిక నుంచి**

ద్రోణులంతా సాహసం చూపలేదని భారతం వివరిస్తోంది. వనవాస అజ్ఞాతవాసాలలో ఉన్న పాండవుల ఆచూకీ తెలుసుకోవాలనుకున్న దుర్యోధనుడి కోరిక మేరకు గూఢచారుల్ని పంపించాడు. ఉత్తర గోగ్రహణంలో ముందు నిలిచాడు. కురుక్షేత్రం సంగ్రామంలో కౌరవుల పక్షాన శక్తివంచన లేకుండా పోరాడాడు. అయిన వారందరిని పోగొట్టుకుని జలాశయంలో దాగిన దుర్యోధనుడి దుస్థితికి చింతించి, ఆతనిక మనశ్శాంతి కలిగేలా సంభాషించాడు. ద్రోణుని మరణానంతరం యుద్ధభూమి నుంచి వెళ్లిపోయి. మరల తిరిగి వస్తాడు. ఆ యుద్ధానంతరం కౌరవ యోధులలో మిగిలిన ముగ్గురు వీరుల్లో ఒకడు. తక్కిన ఇద్దరు అశ్వత్థామ (కృపుడి మేనల్లుడు), కృతవర్మ. యుద్ధానంతరం పాండవులను మట్టుపెట్టడానికి అశ్వత్థామతో కలసి వ్యూహం పన్నుతాడు. రాత్రిపూట పాండవుల గుడారాలపై పడి అక్కడివారిని నరికి వేస్తాడు. ఆ గుడారాలకు నిప్పంటించి పాండవులు మొత్తం నశించారని ధృతరాష్ట్రుడికి చెప్పడంలో ఆయన ప్రభుభక్తి వ్యక్తమవుతుంది. తన చేతలు అనుచితమనిపించినా, 'ఉప్పు తిన్నందుకు' కృతజ్ఞతా భావం వ్యక్తమవుతుంది. ధృతరాష్ట్ర, గాంధారి దంపతు లోతపోవనానికి ప్రయాణకాగా, ధృతరాష్ట్రుడు వారించి పాండవులకు సలహాదారుగా ఉండాలని సూచించాడు. పాండవులు స్వర్గారోహణం చేస్తూ పరీక్షిత్తు బాధ్యతలను ఇతనికి అప్పగిస్తారు. ఇతణ్ణి ఆచార్య, ఆచార్య సత్తమ, భరతాచార్య, బ్రహర్షి, శారద్వత, శారద్వతపుత్ర, గౌతమ అని వ్యవహరిస్తారు.

**– రామచంద్ర రామానుజ**

## వివేకానంద సూక్తిశతి



**To Succeed you must have tremendous perseverance, tremendous will. you can drink the ocean, you can make the mountains to crumble up. Have that sort of energy, that sort of will, work hard, and you will reach the goal.**

**సఫలసిద్ధికొరకు సంకల్పమునుబూను**
**త్రాగివేయగలవు సాగరమ్ము**
**కొండనైన నీవు పిండి చేయగలవు**
**వినుడి స్వామి సద్వివేక వాణి!!**



బండిరాజుల శంకర్



శ్రీరామ నవమి
&
హనుమాన్ జయంతి
(23-04-2024)
శుభాకాంక్షలు
కమలం గుర్తుకే ఓటేద్దాం!
నియోజకవర్గ అభివృద్ధికి
పాటుపడుదాం...!
ఫిర్ ఏక్‌బార్ మోది సర్కార్
అబ్ కి బార్ చార్ సౌ పార్
పోలింగ్ తేది
13-05-2024
భీమరావు బస్వంత్ రావు పాటిల్ (బీబీ పాటిల్)
జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి



# గుడి తలుపులు తెరుచుకున్నాయి

ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతం. బస్తర్ ప్రాంతం. సుక్మా అని పిలిచే ఆ కొండ ప్రాంతం. ఇక్కడ రెండు దశాబ్దాల క్రితం అక్షరాలా మావోయిస్టుల రాజ్యం నడిచింది. వారి శాసనం చెల్లుబాటయింది. దీని చరిత్ర వింటేనే ఒళ్లు గగుర్పొడుస్తుంది. తాడ్‌మెట్ల అనే గ్రామం ఇక్కడిదే. తాడ్‌మెట్ల అనగానే 2010లో భద్రతా బలగాల మీద జరిగిన దాడి గుర్తుకు వస్తుంది. మావోయిస్టులు చేసిన ఆ దాడిలో 76 మంది జవాన్లు మరణించారు. మరొక పక్క హిడ్మా అడ్డా ఉంది. అందులోనిదే టేకులగూడ. ఇక్కడ 2021 ఏప్రిల్‌లోనే 22 మంది భద్రతా సిబ్బందిని మావోయిస్టులు చంపారు. ఈ ప్రాంతం వారికి కంచుకోటలా ఉండేది. అక్కడ వారు బస ఏర్పాటు చేసుకునే వారు. పెద్ద పెద్ద సమావేశాలు నిర్వహించే వారు. అంటే మావోయిస్టు ఉద్యమానికి అది కేంద్ర బిందువు. రామాలయమే వారికి చిరునామాగా ఉండేది. అలాంటి చోట కేర్లపెంద అనే గిరిజన పల్లెలో ఉంది ఆ రామాలయం. కచ్చితంగా పురాతనమైనదే.

తమ అడ్డాలోనే ఉన్న ఆ రామాలయం తలుపులు మావోయిస్టులు ఆదేశంతో 21 సంవత్సరాల క్రితం మూసుకున్నాయి. దర్శనం కోసం అక్కడికి అడుగు పెట్టరాదని కూడా హుకుం జారీ చేశారు. అక్కడ జరిగే చిన్న ఉత్సవాలు కూడా ఆగిపోయాయి. మావోయిస్టుల ఫర్మానాను ఆ చుట్టు పక్కల వారంతా పాటించారు. ఒక్కరు మాత్రం అంత నిర్బంధంలోనూ రోజూ మూసిన గుడి ముందే ఒక దీపం పెట్టి వెళ్లేవారు. కమ్యూనిస్టులు కావచ్చు, ఆ తానులో ముక్కలు మావోయిస్టులు కావచ్చు. లేదా ఉదారవాదులు కావచ్చు. క్రైస్తవ మిషనరీలు, ముస్లిం మతోన్మాదులు వీరిలో ఎవరైనా కావచ్చు. వీళ్లకి సాధారణంగా హిందూ దేవుళ్ల మీద ద్వేషం ఉంటుంది. వీళ్లు తలుచుకుంటే హిందూ ఆలయాలు మూత పడతాయి. పూజారులు హత్యకు గురి అవుతారు. కానీ సామన్య జనంలో మత భావన ఏనాటికీ మరణించదు. మరుగున పడుతుంది. కేర్లపెందాలోను అదే జరిగింది. మార్చి 11న కేర్లపెంద-లాఖాపాల్ గ్రామాల మధ్య ఏర్పాటు చేసిన సీఆర్‌పీఎఫ్ జవాన్లు ఆలయం కథా కమామిషు గురించి గ్రామస్థులతో చర్చించారు. ఆ ఆలయం తలుపులు తెరిచే పని కూడా మీరే చేయాలని సీఆర్‌పీఎఫ్ వారిని గ్రామస్థులు కోరారు. ఏప్రిల్ 8న ఆ రామాలయం తలుపులు తెరుచుకున్నాయి. భక్తులు బారులు తీరి రాముడిని దర్శించుకున్నారు. ఆలయాన్ని తిరిగి తెరవడంతో పాటు అదే రోజున అక్కడే వైద్య శిబిరం కూడా నిర్వహించారు. ఇన్నేళ్ల తరువాత మళ్లీ తమ రాముడి దర్శనం అయినందుకు పలువురు భజనలు చేసి నృత్యాలు చేశారు. గ్రామస్థులు కోరిక మేరకు తాము ఈ ఆలయం తలుపులు తెరిచామని సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ (72 కాప్స్) రవికుమార్ మీనా చెప్పారు. ఈ ఆలయం చరిత్ర గురించి ఇప్పుడు పరిశోధన కూడా ప్రారంభించ బోతున్నారు. ★





స్మారక స్తూపం కూల్చివేత

## మరొక చేత కూల్చివేత

నక్సల్ ప్రభావిత రాష్ట్రాలలో ఛత్తీస్‌గఢ్ ప్రధానమైంది. అనేక దశాబ్దాల నిర్లక్ష్యానికి, విస్మరణకు గురైన ఈ ప్రాంతం నక్సలైట్లకు కీలకస్థావరమైంది. ఈ రాష్ట్రంలో మరణించినంత మంది భద్రతా సిబ్బంది, నక్సలైట్లు మరొక చోట మరణించి ఉండరేమో. దాదాపు నాలుగు దశాబ్దాల అనంతరం అక్కడ సుమారు 40కి పైగా గ్రామాల్లో ప్రజలు గత ఏడాది చివర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తమ ఓటు హక్కును ఉపయోగించు కున్నారంటే ఎవరికైనా ఆశ్చర్యం కలుగక మానదు. అయినప్పటికీ, ఇక్కడ పరస్పరం చంపుకోవడం మాత్రం ఇంకా ఆగిపోలేదు.

కాగా, సిపిఐ మావోయిస్టులను నియంత్రించేం దుకు, ప్రజలలో వారి పట్ల సానుభూతి పెరగ నివ్వకుండా ఉండేందుకు, ఇండోటిబెటన్ బార్డర్ పోలీస్ (ఐటిబిపి) 53వ బెటాలియన్ ఛత్తీస్‌గఢ్, నారాయణ్‌పూర్ జిల్లా, కస్తూర్‌మెట్టలో గల ఏకపాద ప్రాంతంలో ప్రాథమిక పాఠశాలకు ఎదురుగా నిర్మించిన ఒక నక్సల్ స్మారక స్తూపాన్ని కూల్చి వేయడం ద్వారా ఒక బలమైన సందేశాన్ని పంపించారు. ఈ కూల్చివేతకు సంబంధించి ఐటిబిపి ఎక్స్‌లో ఒక వీడియోను పోస్టు చేశారు. ★




ఆ రాత్రి పడకగదిలో భర్త అనిరుధ్ ఒళ్లో పడుకుని, పొర్లి, పొర్లి ఏడ్చింది ఉష. "ఉషా! ప్లీజ్. దిసీజ్ నాచురల్. సాఫ్టువేర్ కంపెనీల ల్యాప్‌ట్యాప్ నుంచి వచ్చే రేడియేషన్, సెల్‌ఫోన్ల కాలుష్యం, ఆహారపు అలవాట్లు, మార్పులు, ఆర్గానిక్ ఆహార పదార్థాలు లేకపోవటం, పనుల వత్తిడి, టెన్షన్స్ వీటివల్ల హార్మోన్స్ మధ్య సమతౌల్యం లేక ఈ సమస్యలేర్పడ్డాయి.

"అది.. నీకూ తెలుసు.ఈ మధ్య చాలామంది ఇదే సమస్య ఎదుర్కొంటున్నారు. అందుకే ఎక్కువగా దత్తత తీసుకుంటున్నారు. లేదా అద్దె అమ్మల్ని ఆశ్రయిస్తున్నారు. నాలో లోపం లేదు. నీలో లేదు. కానీ నీ గర్భాశయం పిల్లల్ని కనలేకపోతోంది. దానికి కారణాలు ఏవైనాకాని, నాకు మాత్రం బిడ్డ కావాలి. నీకు, లేదా మనకు కావాలి.



సంబరాజు లీల (లట్టుపల్లి)

ఈ సరోగేట్ మదర్స్ ద్వారా పిల్లల్ని కనటం నాకు మాత్రం హాయిగా అనిపిస్తోంది. తొమ్మిది నెలలు హాయిగా ఉండొచ్చు. మోసే బాధ, జాగ్రత్తలు తీసుకునే బాధ తప్పుతుంది. నీకు తెలుసా? తల్లికి నెలలు నిండుతుంటే నేనూ బ్రహ్మచర్యం చేయ్యాల్సి వస్తుంది. ఆ బాధ ఇప్పుడుండదుగా!" రాని నవ్వు తెచ్చుకుని ఓదార్చాడు.

కానీ ఉష నవ్వలేదు.

"అది అంత సులభమా? పెంచుకున్నవాళ్లు మనవాళ్లవుతారా? నా కడుపులో రూపు దిద్దుకుని, పెంచి పోషించి, ఆ బిడ్డకు జన్మనిచ్చే అవకాశం నాకెందుకు లేదు?" ఏడుస్తోందామె.

"అది తప్పు ఉషా! చెట్టుకు పూసిన పూతంతా కాయలౌతాయా? ఇదీ అంతే. ఆడవాళ్లందరికి అమ్మయ్యే అవకాశం రాకపోవచ్చు. అందులో నీవూ ఉన్నావు. పూర్వం చాలమంది ఆడవాళ్లు అవకాశం లేక, అమ్మలు కాలేక మనోవేదన అనుభవిస్తూ గొడ్రాలన్న ముద్ర భరించేవారు. ఈ సంతాన సాఫల్య కేంద్రాల ద్వారా, సరోగేట్ మదర్స్ ద్వారా ఈనాడు మనకీ అవకాశమొచ్చింది. పెరిగిన విజ్ఞానాన్ని మనం అందుకుని ఆదరిస్తూ ఉపయోగించుకోవాలి. పై వాటిలో మనం ఏదో ఒక అవకాశాన్ని అందుకుని ఉపయోగించుకుందాం"



చెప్పాడు అనిరుధ్.

కళ్లు కాలువలయ్యేలా, గుండెలు పగిలేలా ఏడుస్తూ అంది ఉష.

“నన్ను కాసేపు ఒంటరిగా వదిలేయ్ అనిరుధ్! నేను ఆలోచించుకోవాలి!”

అనిరుధ్ బైటకు వెళ్లాడు.

ఇప్పటి ఉష దుఃఖం తను అమ్మను కానందుకు కాదు. కాకుండా చేసుకున్న, తన స్వయంకృతాప రాధానికి! ఆమె మనసు పశ్చాత్తాపంతో కునారిల్లి పోతున్నది.

అవి ఉష కాలేజీ రోజులు.

ఇంటర్ పూర్తయి, ఎమ్‌సెట్ రాసింది. అప్పటి నుండి మొదలయింది కసరత్తు.

చదువంటే, ఇంజనీరింగ్. సంపాదనంటే, డాలర్లలోనే. స్థిరపడటమంటే అమెరికాలోనే అనుకునే తల్లిదండ్రుల తరమిది. ఉషా, అనిరుధ్ తల్లి దండ్రులది అదే తీరు.

ఉషకు చిన్నప్పటి నుంచి గ్రూప్స్ రాసి, ఐ.ఏ.ఎస్ ఆఫీసర్ కావాలని కోరిక.

కానీ, ఉష పెద్ద ఇంజినీరు కావాలి. అమెరికా వెళ్లాలి. డాలర్లు మూటగట్టాలి. ఆమె వెంట తామూ అమెరికా వెళ్లాలి. డాలర్లే డాలర్లుగా సంపాదించి, ఇండియాలో ఆస్తులు కూడ బెట్టాలి. అన్న రీతిలో నచ్చజెప్పి ఒప్పించారు.

తన కోరికను ఏ క్షణంలో ఎవరు పాతాళానికి తొక్కేశారో కూడా తెలియని స్థితిలో విద్యావిధానాల్ని కొనేస్తున్న పేరు మోసిన ఓ కాలేజీలో ఇంజనీరింగ్ కోర్సులో చేరింది.



వారం రోజులు హోం సిక్ లీవులు!

అంతే! కోచింగ్‌లలో పడిపోయి, ఇంజనీరు నన్నట్లుగా పెరిగింది. డబ్బుకు కొదవలేదు. దుస్తులు, అలంకరణ, మాట తీరు, స్నేహాలు – అన్నీ మారి పోయాయి. త్రి బై ఫోర్తు డ్రస్సులు, జీన్స్, పోనీ టెయిల్స్, విరబోసుకోవటం, లోనెక్‌లలో కటింగ్ అందాల్ని ప్రదర్శించుకుంటూ సంప్రదాయాల్ని మరిచిపోయింది.

ఇంజినీరింగ్ ఫస్టియర్ దాటగానే మెల్లిగా బాయ్‌ఫ్రెండ్స్, సెల్‌ఫోన్ మెసేజ్‌లు అలవాటయ్యాయి. ఫోర్తియర్‌లో క్యాంపస్ సెలక్షన్స్ రాగానే పబ్బులు, క్లబ్బులు అలవాటయ్యాయి.

తొలిసారిగా రుతుస్రావం ఆగిపోయింది.

సరిగ్గా ఇరవై ఎనిమిది రోజులు కొచ్చే మెన్సెస్ ఆగింది.

‘రుతుచక్రం’ క్రమం తప్పినా మామూలు అమ్మాయిలా కంగారు పడలేదు.

జీవన గమనాన్ని మారుస్తున్న దాని గురించి కనీసం అమ్మకయినా చెప్పాలని పించలేదు. గూగుల్ నాశ్రయించి, విధానం తెలుసుకుంది. మెడికల్ షాపులో దొరికిన యంత్రంతో, గర్భాన్ని నిర్ధారించే సాధనంతో టాయ్‌లెట్‌కు వెళ్లి యూరిన్ టెస్టు చేసుకుంది.

పాజిటివ్ వచ్చింది.

వెంటనే బాయ్‌ఫ్రెండుకు ఎస్‌ఎమ్‌ఎస్ పంపించింది. అతడు డెబ్బయ్ రెండు గంటల్లో

అబార్షన్ జరిపే మాత్రల జాబితాని రెండు రోజుల కల్లా పంపించాడు.

అంతే, కొద్దిపాటి 'నొప్పి'తో తలనొప్పిని వదిలించుకుంది. ఆ తరవాత, వద్దు... వద్దు అనుకుంటూనే, ఎంజాయ్‌మెంట్ కోసం ఎన్నిసార్లు... రూపు దిద్దుకునే ప్రాణాన్ని రెస్ట్ రూముల్లో జారవిడిచిందో!

తాను పొందిన ఆనందం ముందు ఆ కాస్త నొప్పి ఏ మూలకనుకునేది. ఆ తరవాత అమెరికన్ కంపెనీ 'వీసా'తో విదేశాలు వెళ్లొచ్చింది ఉష.

అనిరుధ్‌తో పెళ్లయింది.

అప్పుడే పిల్లలు వద్దనుకున్నారు. ఆ తరువాత కావాలనుకున్నా పుట్టలేదు. తల్లిదండ్రులకు గాని, భర్త అనిరుధ్‌కుగాని, చివరికి ట్రీట్మెంట్ చేసిన డాక్టరుకయినా ఆనాటి పాప ఫలితాల గురించి



**ఈ రోజు పిల్లల కోసం తపించే తల్లిగా మిగిలింది. చదువుకునే రోజుల్లో విచ్చలవిడి శృంగారం, పబ్బులు, క్లబ్బులు, వికృతమైన లైంగిక వాంఛలు. అవీ ఇవీ ఊహించుకుని జాగ్రత్తలు పాటిస్తే ఎంజాయ్‌మెంటుండదని ఎలాగయితేనేం, అప్పటికి స్వేచ్ఛనుపయోగించుకున్నారు. ప్రెగ్నెన్సి కన్‌ఫాం అయితే తెల్లవారే సరికి అబార్షన్. కొద్దిపాటి నొప్పితో, అడ్డు తొలగిపోయేది. రక్తసిక్తమయిన రెస్టరూముల్లో ఆమె పాపం కరిగిపోయేది.**

చెప్పుకోలేకపోయింది.

ఈ రోజు పిల్లల కోసం తపించే తల్లిగా మిగిలింది. చదువుకునే రోజుల్లో విచ్చలవిడి శృంగారం, పబ్బులు, క్లబ్బులు, వికృతమైన లైంగిక వాంఛలు. అవీ ఇవీ ఊహించుకుని జాగ్రత్తలు పాటిస్తే ఎంజాయ్‌మెంటుండదని ఎలాగయితేనేం, అప్పటికి స్వేచ్ఛనుపయోగించుకున్నారు.

ప్రెగ్నెన్సి కన్‌ఫాం అయితే తెల్లవారే సరికి అబార్షన్. కొద్దిపాటి నొప్పితో, అడ్డు తొలగిపోయేది. రక్తసిక్తమయిన రెస్టరూముల్లో ఆమె పాపం కరిగిపోయేది.

ఆ క్షణంలో ఎలాంటి పశ్చాత్తాపం ఉండేది కాదామెలో.

ఒకసారి ఎంత ప్రయత్నించినా గర్భస్రావం కాలేదు. అప్పుడు అమ్మ నుంచి దాచటానికి మొదటిసారి తిప్పలు పడింది ఉష.

కాలేజీ టూరని చెప్పి, బాయ్‌ఫ్రెండ్‌తో వెళ్లి, ఓ హాస్పిటల్లో అబార్షన్ చేయించుకుంది. తాను పడ్డ నరకం, కడుపులోని బిడ్డ కూడా పడి ఉంటుందని ఆమెకు అప్పుడే అర్థమయింది.

అందుకే, అప్పటి దాకా ఏది ఆనందమయ జీవితం అనుకున్నదో, ఆ జీవితానికి స్వస్తి చెప్పి, అనిరుధ్‌తో పెళ్లికి ఒప్పుకున్నది. అప్పటికే గర్భసంచికి ఇన్‌ఫెక్షనొచ్చి విషతుల్యమయింది. గర్భసంచి గోడలనంటి ఉండే టిష్యూలు దెబ్బతిని బిడ్డను కనే సామర్థ్యాన్ని, అర్హతను పోగొట్టుకున్నదామె.

ఇదంతా తన తప్పిదం ఫలితమేనని తొలిసారిగా మనస్సాక్షి ముందు ఒప్పుకుంది ఉష.

* * *

పృథ్వీ ప్రతిసృష్టి సంతాన సాఫల్య కేంద్రం.

ఎక్కడికక్కడ నున్నటి మార్బుల్ తళతళ మెరిసే ఫ్లోరింగ్, ఆధునిక పరికరాలు, యంత్రాలతో నిండిన ల్యాబ్, లేబర్‌రూమ్, ఆపరేషన్ థియేటర్. హాస్పిటల్ నిండా తెల్లటి దుస్తులు వేసుకుని చిరునవ్వుతో దేవదూతల్లా తిరిగే వైద్యులు, నర్సులు. హెల్పర్స్‌తో కూడిన సమస్త సౌకర్యాలు.

ఎప్పుడైనా ఆ భవనమంతా తిరిగి చూస్తూ ఉంటే, అది ఆసుపత్రిలా ఉండదు. స్వర్గసుఖాల్ని పొందటానికి వెళ్లే భోగస్థలంలా ఉంటుంది.

అందులో డాక్టర్ వరద నిజంగా రోగుల పాలిట వరదాయినియే. ఆమె గొప్ప డాక్టర్ మాత్రమే కాదు. మంచి వ్యాపారవేత్త కూడా.

ఎన్నో క్లిష్టమయిన కేసుల్ని కూడా డీల్ చేసి విజయం సాధించిందామె. ఎక్కడెక్కడో తిరిగి, ఇక పిల్లలు పుట్టరని నిర్ధారణ చేసుకున్న స్త్రీలు ఇక్కడ అమ్మలయి వెళ్లారు.

ఆమె నడుస్తుంటే చైతన్యం కదులుతున్నట్లుంటుంది.

ఆమె మెదడు ఎప్పుడూ ఓ ప్రయోగశాలలా పని చేస్తుంటుంది. రోజుకు పదిహేను గంటలు 'ప్రతిసృష్టి' లోనే ఉంటుంది.

బిడ్డల కోసం తపించే దంపతులు, మాతృదానం చేసే స్త్రీలు, ఆమె రాక కోసం ఎదురు చూస్తుంటారు.

ఒక్కొక్కసారి ఆమెకే ఆశ్చర్యంగా ఉంటుంది.

విజ్ఞానం పెరిగింది. అవకాశాలు అవధులు దాటి విస్తరించాయి. వీటిని అందుకుని స్వంతం చేసుకోగల ధనం సులువుగా సమకూడుతోంది. కానీ... ఇలా ఆ విజ్ఞానక్షేత్రాల్ని అందుకోవటానికి అర్రులు చాస్తున్న తీరు ఎలా ఉంది?

డాక్టర్ వరద వచ్చి కూర్చోగానే సిస్టర్ రిపోర్ట్ తెచ్చి ఇచ్చింది. ఆ రిపోర్టులు ఎవరివో ఆ మహిళను లోపలికి పంపమని చెప్పింది. రిపోర్టులు చూస్తూ... 'పేరు- గాంధారి'. "బాగుంది" అనుకుంటూ నవ్వుకుంది డాక్టర్ వరద.

ఆమె వచ్చి కూర్చుంది. వయసు నలభై. కానీ అలా లేదు. తగ్గని అందంతో, అప్పుడే ముప్పయి దాటినట్లుగా ఉంది.

"చెప్పండి! మీ రిపోర్ట్స్ చూశాను" అన్నది డాక్టర్ వరద.

సమస్య చెప్పి, "నా భర్త నుంచి నాకు పిల్లలు కలిగే అవకాశం తక్కువని తెలుసు. కానీ, నాకు పిల్లలు కావాలి. ఎలా...?" నేరుగా అడిగిందామె.

"అవకాశాలున్నాయి. ఐ.సి.ఎస్.ఐ అనే పద్ధతుంది. కానీ, అది మీకు ఉపయోగపడుతుందా, లేదా అనేది ముందు తేల్చుకోవాలి!" చెప్పింది డాక్టర్ వరద.

"నాకూ అదే అనుమానం డాక్టర్! మావారు మంచి హేండ్‌సమ్ పర్సన్. మంచి ఆరోగ్యం. మరి.. నాకెందుకు పిల్లలు కలగడం లేదు?" సందేహం వెలుబుచ్చిందామె. ఆ ప్రశ్నలో ఆవేదనకన్నా అనుమానం, ఆసక్తి ఎక్కువున్నాయి.

"రిపోర్టులనుబట్టి, మీలో లోపంలేదు. మీ వారిలో వీర్యకణాల సంఖ్య చాలా తక్కువగా – టు పర్సెంట్ ఓన్లీ... అవీ చాల బలహీనంగా ఉన్నాయి. అదీ కారణం. మైక్రో ఇంజక్షన్ ద్వారా వీర్యకణాలను 'అండం'లోకి పంపించి, ప్రయోగం చెయ్యాలి. దానికన్నా ముందు మీకు యాంటిబయొటిక్స్, హార్మోన్ ఇంజక్షన్స్ ఉంటాయి. మీ వయసును బట్టి, అవి ఎంతవరకు విజయవంతమౌతాయో ట్రీట్‌మెంట్ ద్వారా మాత్రమే తెలుస్తుంది" చెప్పింది వరద.

"ఒకసారి మీ ప్రయోగశాల చూడాలనుంది!" అడిగింది గాంధారి.

"ష్యూర్. దానికేం! కానీ ప్రస్తుతం నాకు తీరిక లేదు. ఆ ప్రయోగశాల కూడా ఖాళీగా లేదు. అందులో ఓ తల్లి మాతృత్వ ప్రయత్నాలు జరిపించుకుంటోంది. రెండు గంటలు కూర్చుంటానంటే, ఓకే" చెప్పింది వరద.

"వెయిట్ చేస్తాను. నా ప్రయోగానికి నేనే కర్తను కదా!" నవ్వింది గాంధారి. "ఓ.. కే" డాక్టర్ వరద అంగీకరించి అక్కడ నుంచి వెళ్లింది.

రెండు గంటల తరవాత తిరిగొచ్చి పిలిచింది డాక్టర్ వరద, "రండి." గాంధారి చాల విచిత్రమైన మనిషిలా అనిపించిందామెకు.

డాక్టర్ వరద ఆమెను తన వెంట తీసుకువెళ్లి, అన్నీ చూపించి వివరించింది. గాంధారి ఆసక్తిగా అన్నీ పరికిస్తున్నది.

(సశేషం)

టిఎన్. భూషణ్

ఎన్నికల్లో గెలవడానికి జగన్ ఎన్ని ఎత్తులు వేసినా అవి ఫలించడం లేదు సరికదా తిరిగి ఆయనకే చుట్టుకుంటున్నాయి. ప్రజావిశ్వాసం కోల్పోవడంతో ఎన్నికల్లో గెలవడానికి జగన్ వేయని ఎత్తులేదు. విపక్షాలను భౌతికంగా, ఆర్థికంగా దెబ్బతీయడం నుంచి ఆ పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగించడం, నకిలీ ఓట్లు వేయించడానికి దొంగఓట్ల ఐడీలు సృష్టించడం వరకు అన్నీ చేశారు. అవి ఫలించేలా కనిపించడం లేదు. ఇక చివరాస్త్రంగా సెంటిమెంటును నమ్ముకున్నా అది కూడా వికటించి ఆయనకే చుట్టుకుంది. రెండురోజుల క్రితం బస్సు యాత్రలో విజయవాడ సింగ్‌నగర్‌లో జగన్‌పై హత్యాయత్నం జరిగినట్లు సాక్షి మీడియా, జగన్ అనుయాయులు చేస్తున్న ప్రచారం వాస్తవానికి దూరంగా ఉండటంతో ప్రజలు నమ్మడం లేదు.



# రాయి రాజకీయం

ఈ అంశంపై పోలీసులు కంటే ముందే సాక్షి మీడియా, వైసీపీ నాయకులు స్పందించి ఆయనపై ప్రతిపక్ష నాయకులు పదునైన ఆయుధంతో హత్యాయత్నం చేయించినట్లు ఆరోపణలు చేశారు. బస్సు యాత్రల్లో బహిరంగ సభలో తప్ప జగన్ బయటకు రావడం లేదు. సాయంత్రం ఆరుదాటితే యాత్ర చాలిస్తున్నారు. ఆయన వెళ్లేదారిలో కరెంటు వైర్లు తీసేస్తున్నారు. బస్సుకు నలువైపులా ఆయన నియమించుకున్న భద్రతాసిబ్బంది కాపలా కాస్తున్నారు. ఇలాంటప్పుడు ఆయనపై హత్యాయత్నం జరిగిందంటే ఇది పోలీసుల భద్రతా వైఫల్యంగా భావించవచ్చు. అంటే ప్రభుత్వ వైఫల్యంగా చెప్పాలి. భౌతికదాడులను ఖండించా ల్సిందే. కాని పోలీసులు విచారణ చేపట్టక ముందే అధికార పార్టీ నేతలు స్పందించి దానిని హత్యాయత్నంగా ఆరోపిస్తూ రాజకీయం చేయడంతో దీనిపై ప్రజలు, మీడియా అందరూ స్పందించాల్సి వస్తోంది. 2019లో ఎన్నికల ముందు ఇలాంటి సంఘటలను కోడికత్తి, వివేకానంద రెడ్డి హత్య సంఘటనలను వైసీపీ రాజకీయం చేసింది. తప్పు ఎదుటిపక్షాలపై నెట్టేసింది. తర్వాత ఆ కేసుల్లో వేళ్లన్నీ అధికారపార్టీ వైపే చూడటం, ఇప్పుడు కూడా జరిగిన సంఘటన వాస్తవానికి దూరంగా ఉండ టంతో వైసీపీ తప్పుడు ఆరోపణలు చేస్తోందని ప్రజలు నమ్ముతున్నారు.

## అసలేం జరిగింది

'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో భాగంగా 14వ రోజు సీఎం జగన్ గుంటూరు జిల్లా బస్సు యాత్రను ముగించుకుని ఎన్టీఆర్ జిల్లా విజయవాడ లోకి ఏప్రిల్ 13న సాయంత్రం ప్రవేశించింది. విజయవాడలో దాదాపు నాలుగున్నర గంటలపాటు బస్సు యాత్ర కొనసాగింది. అదే రోజు రాత్రి 8.10 గంటలకు సింగ్ నగర్ డాబా కొట్ల సెంటర్‌కు జగన్ యాత్ర చేరుకోగా, అక్కడ వివేకానంద స్కూల్, గంగానమ్మ గుడి మధ్య నుంచి బస్సుపై ఉన్న జగన్‌కు ఎడమ కంటి రెప్ప పైన రాయి తగిలిందని, అదే రాయి పక్కనే ఉన్న ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ కంటికి తగిలిందంటున్నారు. దాడి జరిగినప్పుడు అక్కడ విద్యుత్ సరఫరా లేదు. తక్షణమే భద్రతా సిబ్బంది అప్రమత్తమై జగన్‌ను, వెలంపల్లిని బస్సులోకి తీసుకువెళ్లి ప్రథమ చికిత్స చేయించారు. జగన్ మళ్లీ బస్సు నుంచి తన యాత్రను కొనసాగిస్తూ, అభిమానులకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. కేసరపల్లిలోని బస చేసే ప్రాంతానికి రాత్రి 11.15 గంటలకు చేరుకున్నారు. ఆయనకు విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందించారు. ఇదీ సంఘటన జరిగిన తీరు. అప్పటి నుంచి వైసీపీ నాయకులు ప్రతిపక్షంపై దాడి ప్రారం భించారు. ఈ హత్యాయత్నం వెనుక చంద్రబాబు, అతని కుమారుడు లోకేష్ కుట్ర ఉందని ఆరోపించారు. ఓటమి భయంతో సెంటిమెంటుతో గెలవాలని జగన్ నాటకం ఆడుతున్నారని తెదేపా, జనసేన విమర్శించింది. ఈ కేసును స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తే నిజాలు బయటపడవని, అందువల్ల కేంద్ర దర్యాప్తు సంస్థలే విచారించాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

## భద్రతా వైఫల్యం

ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ (ఐఎస్ డబ్ల్యూ), సీఎం సెక్యూరిటీ గ్రూపు (సీఎంఎస్‌జీ), క్లోజ్ ప్రాక్సిమిటీ గ్రూప్, ఎస్కార్ట్, ఇన్నర్ కార్డన్, అవుటర్ కార్డన్, పెరిఫెరీ ఇలా వందలమందితో ముఖ్యమంత్రికి భద్రత ఉంటుంది. వీళ్లు కాకుండా ఎక్కడికక్కడ స్థానిక పోలీసులు కల్పించే భద్రత అదనం. అయినా సీఎం పైకి రాయి విసిరి, గాయం చేయగలిగారంటే.. భద్రతాపరంగా పోలీసులు ఎంత ఘోరంగా విఫలమయ్యారో అర్థమవుతుంది. దాడి జరిగిన ప్రాంతానికి పోలీసు స్టేషన్ 2 కిలోమీటర్లు, సీపీ ఆఫీసు 8 కిలోమీటర్లు, డీజీపీ ఆఫీసు సుమారు 20 కిలోమీటర్ల దూరంలో ఉండగా... ప్రొటోకాల్‌పరంగా రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉన్న సీఎంపై దాడి జరగడం ఘోర భద్రతా వైఫల్యంగా భావిస్తున్నారు. దాడులకు అవకాశం ఉందని భావించినప్పుడు ఎందుకు ఆయన పర్యటన కొనసాగనిచ్చారని



ముఖ్యమంత్రి బస్సు పర్యటన సమయంలో ఆయన ప్రయాణిస్తున్న మార్గంలో చెట్లు కొట్టేస్తున్నారు. అడ్డంగా కరెంటు వైర్లుంటే తొలగిస్తున్నారు. కరెంటు సరఫరా నిలిపివేస్తున్నారు. సిఎం ప్రయాణానికి అవరోధం కలగకుండా ఈ ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నా, దీని వెనుక వున్న వాస్తవం వేరని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. సిఎం బస్సు పర్యటనకు వచ్చి నపుడు ప్రజలంతా రోడ్ల మీదకు వచ్చిన ఆయనను చూడాలని వైకాపా నిర్ణయించింది. అందుకోసం ఆయన ప్రయాణించే మార్గంలో అరగంట ముందు కరెంటు సరఫరా తీసేస్తున్నారు.

కొందరు రిటైర్డ్ పోలీసు అధికారులు ప్రశ్నిస్తున్నారు. అసలు జగన్ హెలికాప్టర్లో వస్తున్నారంటే కింద ట్రాఫిక్ అపేస్తారు. రోడ్ యాత్ర అంటే చెట్లు కొట్టేస్తారు. ఆయన రోడ్డు మీదకు రావాలంటే.. ఇంటలిజెన్స్ పోలీసులు ముందుగానే జనంలోకి కలిసిపోయి.. ఎవరైనా నిరసనలు చేస్తారేమో చూస్తారు. వారిని పట్టుకుంటారు. రాళ్లేసేవాళ్లుంటే అలక్ష్యం చేయరు. తర్వాత రోప్ పార్టీ ఉంటుంది. ఇలా చెప్పుకుంటూ పోతే.. సీఎం భద్రతా వ్యవస్థ చాలా పటిష్టంగా ఉంటుంది. అయినా రాయి పడింది. సీఎం జగన్ సాధారణంగా బస్సు టాప్ పై ఎక్కరు. రెండు, మూడు వందల మంది జనాన్ని తీసుకు వచ్చినా ఆయన తన సీట్లో నుంచి.. నమస్కారం చేస్తారు. నైట్ కరెంట్ ఆపేసి చేసిన రోడ్ షోలో అయితే.. అసలు బయటకు రాకూడదు. అది సెక్యూరిటీ ప్రోటోకాల్ కూడా. ముఖ్యమంత్రి స్వయంగా తన భద్రత కోసం ఇన్ని చర్యలు తీసుకుంటున్నా.. గులకరాయి వచ్చి పడిందంటే ఇంత కంటే చేతకాని తనం ఉన్న ప్రభుత్వం వ్యవస్థ ఉండదేమో అనేది విపక్షాల విమర్శ.

**ఎన్నో సందేహాలు**

భద్రతా ప్రొటోకాల్స్ ప్రకారం... సాధారణంగా ముఖ్యమంత్రి పర్యటన సాగుతుంటే ఆ ప్రాంతంలో విద్యుత్తుకోత, విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా ముందే చూసుకుంటారు. అదికూడా రాత్రివేళ నివాసానికి అతి సమీపంలోని ఓ ప్రైవేటు స్కూల్ వద్ద యాత్ర సాగుతుండగా ఈ ఘటన జరిగింది. అప్పుడు ఆ ప్రాంతంలో విద్యుత్తు సరఫరా లేదు. సీఎం పక్కనే ఉన్న వైసీపీ విజయవాడ సెంట్రల్ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాస్‌కూ రాయి తగిలి గాయమైనట్లు చెబుతున్నారు. ముఖ్యమంత్రిని భద్రతా సిబ్బంది బుల్లెట్ ప్రూఫ్ బస్సు లోపలికి తీసుకెళ్లి కూర్చోబెట్టాలి. కానీ అందుకు విరుద్ధంగా సీఎం బస్సు మీద నిలబడటానికి ఎలా అనుమతించారు? విద్యుత్ సరఫరా లేనప్పుడు ఫోకస్ లైట్లు ఆన్ చేసి చుట్టుపక్కల ప్రాంతాల్ని కవర్ చేయాలి. కానీ భద్రతా సిబ్బంది అవేవీ చేయలేదు. అనుభవజ్ఞులైన ఉన్నతాధికారులు ఈ సందేహాలను వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి కదిలే సమయంలో అంతర్గత బందోబస్తు, బయట, చుట్టుపక్కల బందోబస్తు ఉండాలి. కానీ జగన్‌పైకి రాయి రువ్వినప్పుడు వారు ఎందుకు గమనించలేదు? ఎందుకు అడ్డు కోలేదు? ఏం చేస్తున్నారు? స్పెషల్ బ్రాంచ్, నిఘా విభాగం సిబ్బంది ముఖ్యమంత్రి బస్సును చుట్టుముట్టి నిరంతరం గమనిస్తూ ఉండాలి. ఎవరైనా దుండగులు రాళ్లు విసురుతుంటే ఎందుకు గమనించలేదు? ముఖ్యమంత్రికి రాయి తగిలినప్పుడు సీఎం ఎస్‌ (సీఎం సెక్యూరిటీ గ్రూపు) ఎందుకు వంగి మోకాళ్లపై నిలబడింది? విద్యుత్తు కోత సమయంలో సీఎం చుట్టూ రాళ్ల వంటివి పడకుండా స్టోన్ గార్డులు ఏర్పాటుచేయాలి. కానీ అవేవీ ఎందుకు పెట్టలేదు? అనంతపురంలో ముఖ్యమంత్రిపై చెప్పులు విసిరారు. ఆ తర్వాతైనా జాగ్రత్తలు తీసుకోవాలి. కదా.. ఎందుకు చేపట్టలేదు? ఘోర భద్రతా వైఫల్యానికి కారణం నిగ్గు తేలాలంటే సీబీఐ, ఎన్ఐఏ వంటి కేంద్ర సంస్థలతో సమగ్ర దర్యాప్తు జరిపించాలని భద్రతా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**కరెంటుతీయడం వెనుక**

ముఖ్యమంత్రి బస్సు పర్యటన సమయంలో ఆయన ప్రయాణిస్తున్న మార్గంలో చెట్లు కొట్టేస్తున్నారు. అడ్డంగా కరెంటు వైర్లుంటే తొలగిస్తున్నారు. కరెంటు సరఫరా నిలిపివేస్తున్నారు. సిఎం ప్రయాణానికి అవరోధం కలగకుండా ఈ ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నా, దీని వెనుక ఉన్న వాస్తవం వేరని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. సిఎం బస్సు పర్యటనకు వచ్చినపుడు ప్రజలంతా రోడ్ల మీదకు వచ్చి ఆయనను చూడాలని వైసీపీ నిర్ణయించింది. అందుకోసం ఆయన ప్రయాణించే మార్గంలో అరగంట ముందు కరెంటు సరఫరా తీసేస్తున్నారు.



టీవీల ముందు కూర్చున మహిళలు కరెంటు పోవడంతో వేసవి ఉక్కపోతను భరించలేక బయటకు వస్తారని, అదేదారిన వచ్చే జగన్‌ను చేసేందుకు ప్రయత్నిస్తారని వైసీపీ భావిస్తోంది. అందువల్లే కరెంటు సరఫరాను తీసేస్తున్నారు. విజయవాడలో కూడా అదే జరిగింది. జగన్ బస్సు రాకముందు అరగంట నుంచి కరెంటు తీసేసి బస్సు వెళ్లిపోయాక అన్ని ప్రాంతాలకు వరుసగా కరెంటు సరఫరా ఇచ్చారు.

**రాయితో పరిష్కారం**

జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్రకు స్పందన లేదన్నది అందరికీ తెలిసిన నిజం. మరో వైపు షర్మిల, సునీత వేస్తున్న ప్రశ్న ఎన్నికల బరిలో వెనుకబడిన అన్నింటికీ పరిష్కారాన్ని గులకరాయితో వెదుక్కున్నారంటున్నారు. నియోజకవర్గంలో పోటీచేసే అభ్యర్థి అతి కష్టం మీద తీసుకు వచ్చే ఒకటి, రెండు వందల మంది తప్ప సామాన్య జనం ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇలాంటి సమయంలో బస్సు యాత్రను ఆపలేక.. కొనసాగించలేక తంటాలు పడుతున్నారు. అలాంటి సమయంలో ఏదో ఒకటి ప్లాన్ చేసుకోక తప్పని పరిస్థితి ఏర్పడినట్లుగా కనిపిస్తోందంటున్నారు. అందుకే ఈ రాయి సినిమా తీసారని అనుమానాలు వస్తున్నాయని విపక్షాలు విమర్శిస్తున్నాయి. రాయి తగిలిందని చిన్న బ్యాండేజీ వేసుకుని మళ్లీ ఆసుపత్రికి వెళ్లి అక్కడ ఆస్పత్రి డ్రెస్ వేసుకుని వైద్య పరీక్షలు చేయించుకుని ఫొటోలు మీడియాకు విడుదల చేసుకున్నారు. ఇదంతా సానుభూతి కోసమే అన్నది విపక్షాల వాదన.

**కుట్రకోణం**

వైసీపీ ఆరోపిస్తున్నట్లు దీనిని కుట్ర కోణంగా భావించవచ్చని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. సానుభూతి కోసం వైసీపీనే ప్రణాళిక రూపొందించిందని వీరంటున్నారు. అందుకే విజయవాడ సంఘటన జరగ్గానే తెనాలిలో పవన్‌కల్యాణ్‌పై రాళ్లు పడ్డాయి. అలాగే ప్రచారంలో ఉన్న చంద్రబాబుపైనే రాళ్లు రువ్వారు. రాబోయే పదిరోజుల్లో ఈ తరహా రాళ్లదాడులు తమ నేతలపై జరగవచ్చని విపక్షాలు ఆందోళన చెందుతున్నాయి. చిత్తూరు జిల్లా అంగళ్లు, నందిగామ, ఎర్రగొండపాలెం, రాజధాని ప్రాంతాల్లో చంద్రబాబుపై వందలాది మంది వైసీపీ కార్యకర్తలు రాళ్లు రువ్వడం తెలిసిందే. బీజేపీ నేత సత్యకుమార్ పైనా ఇదే రీతిలో అమరావతిలో రాళ్లదాడి చేశారు. అయితే ఈ సంఘటనలపై అప్పట్లో పోలీసులు స్పందించలేదు. ప్రజలకు భావప్రకటనా స్వేచ్ఛ ఉందని అందువల్ల ఇలా రాళ్లు వేసి దాడిచేసినట్లు అప్పటి డీజీపీ గౌతం సవాంగ్ చెప్పారు. మంత్రులైతే మరీదారుణంగా మాట్లాడారు.

**ప్రజల ప్రాణాల కన్నా విలువైనవా?**

ప్రతిపక్ష నాయకులపై దాడులు జరిగినప్పుడు వైసీపీ మంత్రులు దారుణంగా స్పందించారు.


**వైసీపీ ఆరోపిస్తున్నట్లు దీనిని కుట్ర కోణంగా భావించవచ్చని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. సానుభూతి కోసం వైసీపీనే ప్రణాళిక రూపొందించిందని వీరంటున్నారు. అందుకే విజయవాడ సంఘటన జరగ్గానే తెనాలిలో పవన్ కల్యాణ్‌పై రాళ్లు పడ్డాయి. అలాగే ప్రచారంలో ఉన్న చంద్రబాబుపైనే రాళ్లు రువ్వారు.**


"పోలీసు కాపలాలో యాత్ర నడుస్తుంటే... ఆయన పైకి ఎవరో చీకట్లో రాయి విసిరారట. ఆయనను చంపేద్దామని చెప్పి... ఇంత గులకరాయి విసిరారట. ఆయనే మైనా పావురమా... పిట్టా.. గులకరాయితో కొడితే పోవడానికి? ఎవరు విసురుతారు రాయి? ఆయనే సొంత పార్టీ కార్యకర్తలతో గులకరాళ్లు వేయించుకున్నారు, చంద్రబాబుపై రాళ్లదాడి సమయంలో మంత్రి కొడాలి నాని అన్నమాటలివి. ఆప్పట్లో మంత్రి అంబటి రాంబాబు మాటలు ఇలా ఉన్నాయి. "ఓడిపోతున్నామని తెలిసి నాటకం ఆడే పరిస్థితికి దిగజారిపోయిన మాట వాస్తవమా.. కాదా? మీరు అన్యాయంగా, అక్రమంగా కేసులు పెట్టి అందర్నీ వేధించారు కాబట్టి... మీరు వస్తున్నప్పుడు వారు నిరసన చేపట్టారు. ఎవరో తుంటరివాళ్లు రాళ్లు వేసి ఉండొచ్చు. మీ మీద ఎంత చెడు అభిప్రాయం ఉందో నేను చెప్పాల్సిన అవసరం లేదు. మంత్రిగా పేర్నినాని ఇలా అన్నారు. "వారి కలల్ని కల్లలు చేసి వాళ్లని భ్రమల్లో ఉంచి, కల్పన కల్ల జేశారు. అవన్నీ వాస్తవరూపం దాల్చకపోయేసరికి ఆ కసి, కోపంతో తిరుగుబాటు చేస్తున్నారు. డబ్బులిచ్చి పువ్వులైతే వేయించుకోగలరు గానీ... ప్రజల్ని మోసం చేస్తే చెప్పులు, రాళ్లే పడతాయి."

ఎమ్మెల్యే వంశీ ఇలా అన్నారు. "ఎమోషనల్ కనెక్టివిటీ అన్నది ఒకటుంటుంది. దేశంలో ఏ హింస జరిగినా నేరుగా సంబంధం ఉన్నవాళ్లే చెయ్యరు. వ్యక్తిగతంగా అభిమానించేవాళ్లు ఉంటారు. వ్యక్తిగతంగా దురభిమానం చూపెట్టేవాళ్లూ ఉంటారు. ఏదైనా చేయొచ్చు. మాకేం సంబంధం? బొత్స సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తానేట వనిత, కురసాల కన్నబాబు, జోగి రమేష్, ఇలా పలువురు ప్రతిపక్ష నాయకుడిపై దాడిని విమర్శించారు. ఇప్పుడు జగన్‌కు చిన్న గాయం అయితే రాష్ట్రానికే ఏదో జరిగిపోయిందని గగ్గోలు పెడుతున్నారని విపక్షాలు విమర్శిస్తున్నాయి. బాపట్ల జిల్లాలో 15 ఏళ్ల బాలుడు అమరనాథ్ గౌడ్ తన అక్కను వేధించవద్దని అన్నందుకు వైసీపీ కార్యకర్త నిర్దాక్షిణ్యంగా పెట్రోలు పోసి తగలబెడితే అప్పుడు రాష్ట్రానికి గాయం కాలేదా? చంద్రబాబునాయుడిపై రాళ్ల వర్షం కురిపిస్తే రాష్ట్రా నికి గాయం కాలేదా? రాష్ట్రంలో 30 వేలమంది ఆడబిడ్డలు అదృశ్యమైతే గాయం కాలేదా? కేవలం మీకు (జగన్) రాయి తగిలితేనే రాష్ట్రానికి గాయమైనట్లా? అని జనసేనాని పవన్ కల్యాణ్ ప్రశ్నించడం గమనార్హం. జంగారెడ్డి గూడెంలో నాటుసారా తాగి 19 మంది మరణించారు. వారి ప్రాణాలు సీఎం ప్రాణాలతో సమానమైనవి కావా? ప్రభుత్వం అమ్మే నాణ్యతలేని మద్యం సేవించి వేలాది మంది లివర్ సంబంధిత వ్యాధులతో మరణిస్తున్నారు. వారి ప్రాణాలు జగన్ ప్రాణాలతో సమానమైనవి కావా? ఇసుక లేక నెలల తరబడి పనులు ఆగిపోయి ఎందరో నిర్మాణ కార్మికులు ఆకలితో మరణించారు. వారి ప్రాణాలు జగన్ ప్రాణాలతో సమానమైనవి కావా? ఇది సగటు పౌరుడి ప్రశ్న.

**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**






'పదిహేను నిమిషాలు పోలీసులను పక్కన పెడితే ఈ దేశంలో మా సత్తా ఏమిటో చూపిస్తాం... ఈ లక్ష్మీదేవి, సరస్వతీ.. వీళ్లంతా ఎవరు? ఎవరికి పుట్టినోళ్లు?' ఇది హైదరాబాద్ పాతబస్తీని ఏలుతున్న ఒవైసీ కుటుంబ సభ్యుడు, మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ వాచాలత్వం.

తస్లిమా నస్రీన్ అనే రచయిత్రిని హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో మజ్లిస్ ఎమ్మెల్యేలు దాడి చేసి కొట్టగలరు. తరువాత అంతా మరచిపోవలసిందే.

మజ్లిస్‌కు ఓటేస్తే విద్యుత్ బిల్లు, కుళాయి బిల్లు చెల్లించే పని ఉండదు– ఇదొక మజ్లిస్ గల్లీ నాయకుడి హామీ.

మమ్మల్ని నెగ్గిస్తే ట్రాఫిక్ పోలీసులు వేసే చలాన్ల గురించి ఆలోచించనక్కరలేదు. ఇది మరొక ముస్లిం నేత హామీ.

అక్కడ పోలీసు అడుగు పెడితే నీకు ఇక్కడేం పని అన్న కరకు ప్రశ్న వస్తుంది. వేళ మించిపోయింది కాబట్టి దుకాణం కట్టేయమంటే దాడికి దిగుతారు. విద్యుత్ మీటర్లను తనిఖీ చేయడానికి వెళ్లిన ఉద్యోగుల మీద దాడులు సర్వసాధారణం.

ఇలా చెప్పవలసి రావడం బాధాకరమే అయినా, దేశంలో ఎక్కడ ముస్లిం మతోన్మాదుల ఆగడాలు జరిగినా తర్జని హైదరాబాద్ వైపే చూపుతుంది.

అక్కడ అభివృద్ధి వాసనలు ఉండవు. పిల్లలకు సరైన చదువులు ఉండవు. మహిళలకు హక్కులు ఉండవు. ముక్కుపచ్చలారని బాలికలను దుబాయ్ షేక్‌లు వారం పదిరోజుల కాపురం కోసం పెళ్లిళ్లు చేసుకుంటారు. వీరిని ఆదుకునే నాథుడే లేడు.

ఇది హైదరాబాద్ పాతబస్తీ దుస్థితి. అయితే ప్రత్యేక పరిస్థితులలో ఇప్పుడు దేశం మొత్తం ఆసక్తిగా చూస్తున్న హైదరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ ఫలితాన్ని నిర్దేశించేది పాతబస్తీయే. ఇప్పుడేమిటి? గడచిన నాలుగు దశాబ్దాలుగా ఆ ఫలితాన్ని పాతబస్తీయే నిర్దేశిస్తున్నది. ఇంకా చెప్పాలంటే ఆ ఫలితాన్ని ఎప్పుడూ దారి మళ్లిస్తున్నది.

నాలుగు దశాబ్దాలుగా ఇదే దృశ్యం మారకుండా కొనసాగడానికి కారణాలు రెండు. మొదటిది– పాతబస్తీ మీద ఆధిపత్యం కొనసాగిస్తున్న మజ్లిస్ ఇత్తేహాదుల్ ముసల్మీన్ (ఎంఐఎం). రెండు. ఉదారవాదుల, సెక్యులరిస్టుల ద్వంద్వ వైఖరి. తమ బుజ్జగింపు ధోరణితో ఇక్కడ మజ్లిస్ గెలవడానికి దశాబ్దాలుగా ఈ పార్టీలన్నీ బలహీన అభ్యర్థులను నిలుపుతున్నాయి. ఒకప్పుడు మాత్రం ఇక్కడ నుంచి హిందువులు కూడా నెగ్గి లోక్‌సభలో ప్రవేశించారు.



అసదుద్దీన్ ఓవైసీ

కానీ ఒక శతాబ్దానికి సరిపడా చలోక్తి అక్కడి నుంచి వినిపిస్తుంది. కేవలం మతం పేరుతో ఉన్న పార్టీ, ఎప్పుడూ ముస్లింల కోసం, ముస్లిం చేత, ముస్లింల కొరకు మాత్రమే పనిచేసే ఒవైసీలు సెక్యులరిజం అంటూ గొంతు చించుకుంటారు. మెజారిటీ మతోన్మాదం అంటూ రంకెలు వేస్తారు.

హైదరాబాద్ లోక్‌సభ స్థానం పరిధిలో ఈ పాతబస్తీ ఉంది. 1984 నుంచి ఇప్పటి వరకూ జరిగిన 10 లోక్‌సభ ఎన్నికల్లోనూ మజ్లిస్ ఇత్తేహాదుల్ ముసల్మీన్ (ఎంఐఎం) మాత్రమే విజయం సాధించింది. ఆరుసార్లు సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ, నాలుగు సార్లు ఆయన కొడుకు అసదుద్దీన్ ఓవైసీ గెలిచారు. 2024 ఎన్నికలలో కూడా అసదుద్దీన్ పోటీ చేయక తప్పదు. హైదరాబాద్ లోకసభ స్థానం పరిధిలోని దాదాపు అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల్లో శాసన సభ్యులు ఆ పార్టీ వారే. అక్కడ రాష్ట్ర ప్రభుత్వం, మున్సిపల్ కార్పొరేషన్, ఇతర ప్రభుత్వ విభాగాలకన్నా దారుస్సలాం (ఎంఐఎం ప్రధాన కార్యాలయం) ఇచ్చే హుకుంలే చెల్లుబాటు అవుతాయి. అవి పరోక్షంగా ఫత్వాలే.

దేశమంతా ఏ పార్టీ గాలి వీచినా, రాష్ట్ర రాజకీయ పరిణామాలు ఏ మలుపు తిరిగినా హైదరాబాద్ పాతబస్తీ యథాతథంగా ఉంటుంది.



# ...పఫలం ...లో మతరాజ్యం

మజ్లిస్ అలవోకగా గెలుస్తుంది. ఫలితం– అభివృద్ధి, సుపరిపాలన అక్కడి ప్రజలకు అందని ద్రాక్ష. నాలుగు దశాబ్దాలుగా పాతుకు పోయిన కుటుంబ పాలన ఇది. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి, మంత్రులు ఏ జిల్లాకైనా వెళ్లి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తారు. కానీ పాతబస్తీలో మాత్రం స్వతంత్రంగా ఆ పని చేయలేరు. ఆ పార్టీ నాయకుని అనుమతి లేనిదే అక్కడ ఎవరూ పర్యటించలేరు. వారి అంగీకారం లేకుండా ఒక్క పనీ జరగదు. సమైక్య ఆంధ్రప్రదేశ్ అయినా, తెలంగాణ ఏర్పడిన తర్వాత అయినా పరిస్థితి ఇలాగే కొనసాగుతోంది.

**అభివృద్ధికి దూరంగా**

హైదరాబాద్ అంటే దేశ విదేశాల దృష్టిలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మహానగరం. ప్రపంచ ఐటీ హబ్, విశ్వనగరం. ఇక్కడి కంపెనీల్లో పని చేసేందుకు దేశం నలుమూలల నుంచి సాంకేతిక నిపుణులు వస్తుంటారు. విశాలమైన రోడ్లు, మెట్రోరైలు, ఫ్లయ్ ఓవర్లు ఆకాశాన్ని అంటే భవంతులు, షాపింగ్ మాల్స్ కళ్ల ముందు కనిపిస్తుంటాయి. ఇదంతా నాణేనికి ఒకవైపు మాత్రమే. రెండోవైపే హైదరాబాద్ పేరుతో కొనసాగుతున్న పార్లమెంట్ స్థానం పరిధిలోని పాతబస్తీ.

పాతబస్తీ జనాభాలో ముస్లింల సంఖ్య సగానికి మించిపోయింది. కొన్ని నియోజకవర్గాల్లో దాదాపు వారే ఉంటారు. మూసీ నదికి ఎగువన ఉన్న కొత్తనగరం శరవేగంగా అభివృద్ధికి చెందింది. కానీ నాలుగు శతాబ్దాల చరిత్ర ఉండి, మూసీ నది దిగువన ఉండే పాత నగరం ఇందుకు పూర్తిగా భిన్నం. ఇరుకు గల్లీలు, అధ్వాన్నమైన రోడ్లు, చెత్త కుప్పలు, రోడ్ల మీద పారే డ్రైనేజీ వరదలు, నీళ్ల పైప్‌లైన్ కోసం అక్రమంగా తవ్వుకున్న గుంతలు.. ఇక విద్య, వైద్య వసతులు తగినంతగా అందుబాటులో లేవు.

ప్రభుత్వాలు ఏమైనా అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టినా, కుంటి సాకులతో అడ్డుకుంటారు ఇక్కడి ప్రజాప్రతిధులు. హైదరాబాద్ న్యూసిటీ, సికింద్రాబాద్, శివారు ప్రాంతాల్లో మెట్రో రైలు పరుగులు తీస్తున్నా.. పాత నగరంలో కనీసం పిల్లర్లు కూడా పడలేదు. పురాతన కట్టడాలు దెబ్బతింటాయనే కుంటి సాకుతో అడ్డుకున్నారు. రోడ్ల విస్తరణ కూడా ముందుకు సాగడంలేదు. ఫలితంగా రవాణా వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్థంగా మారిపోయింది.

**మజ్లిస్ దౌర్జన్యాలు**

పాతబస్తీ పేరు చెప్పగానే గుర్తుకు వచ్చేవి మజ్లిస్ దౌర్జన్యాలే. ఇక్కడ పని చేసే ప్రభుత్వ అధికారులు, సిబ్బంది స్వతంత్రంగా పని చేసే స్వేచ్ఛ ఉండదు. తెలంగాణ మొత్తం మీద విద్యుత్ బిల్లులు, నీటి బిల్లులు అతి తక్కువ వసూలయ్యేది ఇక్కడే. ఆస్తిపన్ను కట్టరు. కానీ హిందువులు నివసించే ప్రాంతాల్లో ముక్కుపిండి వసూలు చేయించుకునే సిబ్బంది మజ్లిస్ ఇలాకాలకు పొరపాటున కూడా వెళ్లరు. ఎక్కడైనా చిన్న గొడవ జరిగితే ఏకంగా ఎంఐఎం ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, పార్టీ లోకల్ లీడర్లు వచ్చేస్తారు.

ప్రభుత్వ భూములను, ఖాళీస్థలాలను కబ్జా చేసినా చూసీ చూడనట్లు వ్యవహరించాలి. ఎవరైనా ఉద్యోగి కొంచెం బాధ్యతాయుతంగా వ్యవహరించ దలిస్తే ఉద్యోగం వదిలిపోవాల్సిన పరిస్థితి. ఇక్కడ చట్టం జాడే ఉండదు. ఇష్టానుసారం వేగంగా వాహనాలు నడపడం, రాంగ్ రూట్‌లో వెళ్లి ఇతరులను ప్రమాదాలకు గురి చేయడం సర్వసాధారణం. ఎవరైనా నేరాల్లో ఇరుక్కొని అరెస్టయితే, వారిని విడిపించేందుకు మజ్లిస్ పార్టీ సిద్ధంగా ఉంటుంది. అక్రమ కట్టడాలు, ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగిస్తే మూకుమ్మడి ఆందోళనలకు దిగుతారు. వీరేం చేసినా చూసీ చూడనట్లు వదిలేయాల్సిందే.

పాతబస్తీలో పన్నులు సక్రమంగా చెల్లించే హిందూ బస్తీలు కనీస సౌకర్యాలకు దూరంగా ఉండిపోయాయి. పన్నులు చెల్లించని ప్రాంతాలకు తాగునీరు, విద్యుత్ సరఫరా నిరాటంకంగా కొనసాగుతుంది. చిరకాల ఎంపీ అసదుద్దీన్ ఒవైసీతో పాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలు పొరపాటున కూడా ముస్లిమేతర బస్తీలకు వెళ్లరు. కానీ ప్రోటోకాల్ ప్రకారం తమ పేరు శిలా ఫలకాల మీద ఉండాలని పట్టుపడతారు.

**భయపెట్టే మత కలహాలు**

ఒకప్పుడు హైదరాబాద్ చుట్టుపక్కల జిల్లాల వారిలో పాతబస్తీ అంటే ఒక భయం ఉండేది. ఆ వైపు వెళ్లొద్దని జాగ్రత్తలు చెప్పేవారు. కారణం పాతబస్తీ మత కలహాల చరిత్రే. రెండు దశాబ్దాల క్రితం వరకూ దేశంలో మత కలహాలు అత్యధికంగా జరిగే నగరాల్లో హైదరాబాద్ పేరు వినిపించేది. దీనికి తోడు ఉగ్రవాద ఘటనలు. దేశంలో ఎక్కడ ఉగ్రవాద ఘటనలు జరిగినా హైదరాబాద్‌తో ఏదో రూపంలో సంబంధాలు కనిపిస్తాయి.. పాతబస్తీలో నిషేధిత, అనుమానిత సంస్థల స్లీపర్ సెల్స్ తలదాచుకున్న సందర్భాలు అనేకం. ఎక్కడో పోలీసులకు సమాచారం అంది, వారు వచ్చి అరెస్టు చేసే వరకూ స్థానికులకు కూడా వారి గురించి తెలిసేది కాదు. ఇంత ప్రమాదకర వ్యక్తుల మధ్య మనం ఇంతకాలం ఉన్నామా అని భయపడేవారు.

చీటికీమాటికీ జరిగే మత ఘర్షణలు, రోజుల తరబడి కర్ఫ్యూలతో పాతబస్తీ సామాన్యుడి బతుకు బండిని దుర్భరం చేసేవి. ఇనుప కంచెలతో పోలీసు పహారా నడుమ నిర్మానుష్యంగా కనిపిస్తున్న దృశ్యాలు. 1978 నుంచి 1985 వరకూ దాదాపు ఏటా మత ఘర్షణలు జరిగాయి. ఆ తర్వాత 1990 నాటి


సలావుద్దీన్ ఓవైసీ


అక్బరుద్దీన్ ఓవైసీ

ఘర్షణలు పతాకస్థాయిలో నిలచి వారాల తరబడి కొనసాగాయి. 1978, 1979, 1980, 1981, 1984, 1990ల్లో ఎక్కువగా ఘర్షణలు చోటు చేసుకున్నాయి. 11సార్లు 113 రోజులపాటు కర్ఫ్యూ విధించారు. ఈ ఘటనల్లో 554 మంది ప్రాణాలు కోల్పోయారు. 4,798 మంది గాయాల పాలయ్యారు.

1990లో జరిగిన మతఘర్షణలు హైదరాబాద్ చరిత్రనే కుదిపేశాయి. ఆనాటి ఘర్షణల్లో చనిపోయిన వారి సంఖ్య అధికారికంగా 208. అనధికారికంగా ఇంకా ఎక్కువే అంటారు. వారాల తరబడి కర్ఫ్యూ కొనసాగింది. సైన్యం రంగంలోకి దిగాకనే పరిస్థితులు అదుపులోకి వచ్చాయి. హిందువులు వేలాది సంఖ్యలో పాత నగరాన్ని వదిలి వెళ్లారు. అల్లర్లలో ప్రాణాలు, ఆస్తులు కోల్పోయిన వారంతా హిందువులే. పార్ధీవాడలో పండ్ల వ్యాపారం చేసుకునే గిరిజనులు ఉండేవారు. వారిని పిట్టలోళ్లు(పార్దిలు) అని పిలుస్తారు. వీరిలో చాలామంది ప్రాణాలు కోల్పోయారు. ఇప్పుడు ఆ వర్గం అక్కడ లేదు. నాటి అల్లర్లకు కాంగ్రెస్‌లోని ఒక వర్గం కారణమని, ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డిని పదవిలోంచి దించేందుకు బయటి నుంచి వచ్చిన వ్యక్తులు పన్నిన కుట్ర అనే కథనం కూడా ఉంది. కానీ అవి పూర్తిగా మత ఘర్షణలే. హిందు, ముస్లిం పండుగలు ఒకేసారి వస్తే హైదరాబాద్ గడగడలాడేది. వినాయక చవితి రోజులు దుర్భరం. ఈ అల్లర్ల వెనుక శక్తి మజ్లిస్.

**ఉగ్రవాద ఘటనలు**

1992లో హిజ్బుల్ ముజాహిద్దీన్‌కు చెందిన ఉగ్రవాదులు టోలీచౌకి దగ్గర అదనపు ఎస్పీ (ఎస్ఐబీ) కృష్ణప్రసాద్‌ను హత్య చేశారు. 2002లో దిల్‌సుఖ్ నగర్ సాయిబాబా గుడి వద్ద లష్కరేతోయిబా జరిపిన బాంబు పేలుళ్లలో ఇద్దరు మృతి చెందగా, 19మంది గాయపడ్డారు. 2007లో మక్కా మసీదులో బాంబు పేలుళ్ల జరిగి 9మంది మృతి చెందగా, 50 మందికి గాయాలయ్యాయి. అదే సంవత్సరం లుంబినీ పార్కు, గోకుల్‌చాట్‌లలో బాంబు పేలుళ్లు జరిగి 43 మంది చనిపోగా, 47 మందికి గాయాలయ్యాయి. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో జంట పేలుళ్లలో 17 మంది మృతి చెందగా, 138 మందికి గాయాలయ్యాయి.

హిజ్బుల్ ముజాహిద్దీన్, లష్కరేతోయిబా, హర్కతుల్ ఉల్ జిహాద్ అల్, ముస్లిం డిఫెన్స్ ఫోర్స్ సంస్థలు ఈ ఘటనలకు పాల్పడ్డాయి. దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో మారణకాండకు పాల్పడ్డ ఉగ్రవాద సంస్థలకు చెందిన వారికి హైదరాబాద్‌తో గల సంబంధాలు బయటపడ్డాయి. దేశం నడిబొడ్డున ఉన్న హైదరాబాద్‌లో విదేశీశక్తులు పాతుకుపోవడం ఆందోళన కలిగించే విషయం. దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన బంగ్లాదేశీయులు, పాకిస్తానీలు, మయన్మార్ నుంచి వచ్చి నివసిస్తున్న రొహింగ్యాలు ఇక్కడ స్థిరపడిపోయారు. వీరికి రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, పాస్‌పోర్టులు ఇప్పిస్తున్నది ఎవరు అనేది బహిరంగ రహస్యమే. పోలీసు ఉన్నతాధికారులను హత్య చేసి శిక్ష అనుభవించిన నిందితులను మజ్లిస్ వెనుకేసుకు వచ్చింది. వారికి క్షమాభిక్ష కోసం ప్రభుత్వంతో బేరసారాలు సాగించింది.

**పాలు పోసిన వైఎస్**

మజ్లిస్ పార్టీ పాత బస్తీపై పట్టు సాధించడంలో కాంగ్రెస్ సహకారం జగద్విదితం. మజ్లిస్‌కు గట్టిపోటీ ఇచ్చే పార్టీకి మొదటి నుంచీ బీజేపీయే. ఏలె నరేంద్ర, బద్దం బాల్‌రెడ్డి లాంటి నాయకులు ఇక్కడి హిందువుల్లో విశ్వాసం కలిగించేవారు. వారికి అన్ని వేళలా అండగా నిలిచేవారు. ఈ టైగర్, గోలుకొండ సింహంగా పేరొందిన ఈ ఇద్దరు నాయకులు శాసన సభ్యులుగా గెలిచినా, హైదరాబాద్ ఎంపీగా విజయం సాధించలేకపోయారు. కారణం సుస్పష్టం. ముస్లింల ఓట్లు ఏకపక్షంగా మజ్లిస్‌కు పడేవి. నిజానికి వాళ్లే వేసుకునేవారు. హిందూ ఓట్లు కాంగ్రెస్, టీడీపీల కారణంగా చీలిపోయేవి. కాదు, కావాలని చీల్చేవారు.

గతంలో హైదరాబాద్ లోక్‌సభ స్థానం పరిధిలో రంగారెడ్డి జిల్లా పరిధిలోని తాండూరు, వికారాబాద్, పరిగి నియోజకవర్గాలు ఉండేవి. 1991 లోక్‌సభ ఎన్నికల్లో సలావుద్దీన్ ఒవైసీకి బద్దం బాల్‌రెడ్డి గట్టి పోటీ ఇచ్చారు. ఒవైసీ 4,54,823 ఓట్లు తెచ్చుకోగా, బాల్ రెడ్డి 4,15,299 ఓట్లు సాధించారు. ఆ తర్వాత ఎన్నికల్లో మారిన వ్యూహాలు ఎంఐఎంను మరింత బలోపేతం చేశారు.

2009లో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. నాటి ముఖ్యమంత్రి రాజశేఖరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని హైదరాబాద్ లోక్‌సభ పరిధి నుంచి గ్రామీణ ప్రాంతాలను తొలగించారు. హిందువులు ఎక్కువగా నివసించే ప్రాంతాలను వివిధ అసెంబ్లీ సెగ్మెంట్లలోకి మార్చారు. హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో చార్మినార్, చంద్రాయణ గుట్ట, బహదూరపురా, కార్వాన్, యాకుత్‌పురా, మలక్‌పేట, గోషామహల్ అసెంబ్లీ సెగ్మెంట్స్ ఉన్నాయి. ఇందులో మొదటి ఆరు ముస్లింల ఆధిక్యత ఉంటూ గోషామహల్‌లో హిందువులు ఎక్కువగా ఉన్నారు. ఇక్కడ మాత్రమే బీజేపీ వరుసగా విజయాలు సాధించగలుగుతోంది. చార్మినార్, చంద్రాయణ గుట్ట, బహదూరపురా, కార్వాన్, యాకుత్‌పురా, మలక్‌పేటలతో పాటు సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలోని నాంపల్లిల నుంచి 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థులు గెలిచారు

**ముస్లింలకు చేసిందేమీ లేదు**

మజ్లిస్ పార్టీ కేవలం ముస్లింల ఓట్లతో గెలుస్తున్నా, ఆ వర్గం అభ్యున్నతి కోసం చేసిందేమీ లేదని ఎవరైనా అంగీకరించక తప్పదు. పాతబస్తీలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. హిందువులతో పాటు ముస్లిం బస్తీలదీ అదే పరిస్థితి. వారి సామాజిక, ఆర్థిక అభ్యున్నతి కోసం ఎంఐఎం ఏనాడూ చొరవ తీసుకోలేదు. తోపుడు బండ్లు, ఫుట్‌పాత్ వ్యాపారాలు, ఆటోలు నడిపేవారంతా ముస్లింలే. నిరక్షరాస్యత, బాల్య వివాహాలు, బాలికలపై వివక్షతను స్పష్టంగా చూడొచ్చు. ముస్లింలు పెద్ద పెద్ద ఉద్యోగాలు తెచ్చుకోలేకపోతున్నారు. ఒవైసీ కుటుంబ ఆధ్వర్యంలోని మైనారిటీ విద్యాసంస్థల్లో ఫ్రీ సీట్లను ముస్లింలకు ఇవ్వకుండా బయటివారికి అమ్ముకుంటారనే ఆరోపణలున్నాయి

భారతదేశ ప్రధానిగా బురఖా ధరించిన మహిళను చూస్తామని ప్రగల్భాలు పలికారు అసదుద్దీన్ ఓవైసీ. కానీ ఆయన ఏనాడు మహిళలకు అసెంబ్లీ టికెట్లు ఇవ్వలేదు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఉన్నచోట విధిలేక కార్పొరేటర్ టికెట్లు ఇచ్చారు. మహిళలపై బాహాటంగా వ్యతిరేకత ప్రదర్శిస్తారు ఎంఐఎం ఎమ్మెల్యేలు. అప్పట్లో హైదరాబాద్‌కు వచ్చిన బంగ్లాదేశ్ రచయిత్రి తస్లీమా నస్రీన్ మీద బాహాటంగానే చేయి చేసుకున్నారు. ఇలాంటి పరిణామాలతో ముస్లింలలో కూడా మార్పు మొదలైంది.

ఎంఐఎం మీద వ్యతిరేకత పెరుగుతోంది. తాము ఎవరినీ నమ్మలేక విధిలేని పరిస్థితుల్లోనే మజ్లిస్‌కు ఓటు వేస్తున్నట్టు చెబుతున్న వారిని పాతబస్తీలో గమనించవచ్చు..

**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**



MARCHING
—AHEAD WITH—
INDIA
SURYA
Integrating India with state-of-the-art products. Adding bright colours to every Indian's life.
Spearheading the league of bringing a change. Setting new landmarks. Understanding global trends in business.
Anticipating challenges. Adopting faster. Upgrading business processes. And delivering.
Just like India, an ever-growing, ever-emerging nation, Surya has been scripting an awe-inspiring growth story for the last 5 decades. No wonder, it has come a long way since its incorporation back in 1973.
I am SURYA
CELEBRATING 50 YEARS OF TRUST
DURABLE PRODUCTS
ASSURED QUALITY
CONSUMER LIGHTING
PROFESSIONAL LIGHTING
APPLIANCES
FANS
PVC PIPES
STEEL PIPES
SURYA ROSHNI LIMITED
E-mail: consumercare@surya.in I www.surya.co.in I Tel.: +91-1147108000
Toll Free No.: 1800 102 5657
/suryalighting I /surya_roshni



'ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రమేయం నిజం. డబ్బులు చేతులు మారిన మాటా నిజం. అందుకే ఈడీ అరెస్ట్ చట్టవిరుద్ధం కాదు. ఎప్పుడు అరెస్టు చేయాలో, దర్యాప్తు ఎలా జరగాలో ముఖ్యమంత్రి నిర్ణయించలేరు. ముఖ్యమంత్రి అయినంత మాత్రాన ఆయనకి ప్రత్యేక హక్కులు ఉండవు.' ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్ మీద అక్కడి హైకోర్టు నిష్కర్షగా చెప్పేసిన మాటలు ఇవే. అంటే చట్టం ముందు అందరూ సమానమేనన్న విషయాన్ని స్పష్టం చేయడం వ్యక్తిగతంగా కేజ్రీవాల్‌కే కాదు, అతడి పార్టీకి, వారి వెనుక ఉన్న శక్తులకూ కూడా షాక్ ఇవ్వడమే. కింది కోర్టు మొదలుకుని, సుప్రీం కోర్టు వరకూ ఎక్కడా కేజ్రీవాల్ పప్పులు ఉడకడం లేదు. గంటకు లక్షలు, కోట్లు తీసుకునే న్యాయవాదులే వాదిస్తున్నా, తమ ఎదుట ఈడీ ఉంచిన ఆధారాల కారణంగా న్యాయస్థానాలు లొంగకపోవడం గమనార్హం. ఢిల్లీ హైకోర్టు చేత బాగా అక్షింతలు వేయించుకున్న వెంటనే విక్రమార్కుడి చందంగా కేజ్రీవాల్, అతడి న్యాయవాదులు అర్జెంట్ అంటూ సుప్రీం కోర్టును ఆశ్రయించినా, అక్కడ న్యాయమూర్తులు కేసును పక్కకు పెట్టడం కేజ్రీని, అతడి మద్దతుదారులను తీవ్ర నిరాశలోకి నెట్టి వేసింది.

కేజ్రీవాల్ అరెస్టు నేపథ్యంలో ఇటీవల యు.ఎస్, జర్మనీ, పశ్చిమ దేశాలు, ఐక్యరాజ్యసమితి చేసిన వ్యాఖ్యలు, ఆ దేశాల మీడియా ప్రచారం వెనుక వాటి భారత వ్యతిరేక అజెండా స్పష్టమవుతోంది. భారత్‌పై ఇంతలా విషం కక్కేలా పశ్చిమ దేశాలు సంబంధాలు నెరపుతున్నాయంటే ప్రధాన కారణం వ్యాపారం, భౌగోళిక రాజకీయాల్లో మనదేశం కీలక పాత్ర పోషించడం వల్ల మాత్రమే. వీటికి తోడు పశ్చిమ దేశాల మీడియా కేజ్రీవాల్ అరెస్ట్‌ను 'విపక్షాలను అణచివేసే చర్య'గా చూపుతూ మోదీపై విమర్శలు గుప్పించడం విచిత్రమే.

"దేశంలో చట్టపరమైన కార్యకలాపాలు స్వేచ్ఛాయుత వాతావరణంలో, పారదర్శకంగా కొనసాగాలని కోరుకుంటున్నాం", లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్ అరెస్ట్ తర్వాత అమెరికా స్పందన ఇది. అమెరికా వ్యవహారశైలిపై భారత్ తీవ్రంగా స్పందించింది. యు.ఎస్. సీనియర్ దౌత్యవేత్త గ్లోరియా బెర్బినాను పిలిపించి, ఇది భారత అంతర్గత వ్యవహారమని తీవ్రస్థాయిలో తన నిరసనను తెలియజేసినప్పటికీ, యు.ఎస్. తన వ్యవహార శైలి మార్చుకోలేదు. పైగా కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు బ్యాంకు ఖాతాలను ఐటీ శాఖ ఫ్రీజ్ చేసినట్టు ఆ పార్టీ నేతలు వెల్లడించిన నేపథ్యంలో "లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ సమర్థవంతంగా ప్రచారం చేయకుండా ఆ పార్టీకి చెందిన పలు బ్యాంకు ఖాతాలను ఐటీ శాఖ ఫ్రీజ్ చేసినట్టు వచ్చిన ఆరోపణలు మాకు తెలుసు. ఈ విషయంలో కూడా మేం పారదర్శకత, సమయానుకూల న్యాయ ప్రక్రియను ప్రోత్సహిస్తాం" అని అమెరికా విదేశాంగ ప్రతినిధి మ్యాథ్యూమిల్లర్ పేర్కొన్నారు. జర్మనీ కూడా కేజ్రీవాల్ అరెస్ట్‌పై అంతకుముందు స్పందించింది. ఆ దేశ దౌత్యవేత్తను పిలిపించి తీవ్ర నిరసన వ్యక్తం చేసిన తర్వాత జర్మనీ వెనక్కి తగ్గడం గమనార్హం. అమెరికా స్పందించిన తర్వాత ఒక్కరోజు వ్యవధిలో ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ అధికార ప్రతినిధి స్టెఫాన్ దుజారిక్ ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు 'భారత్ సహా ఎన్నికలు జరిగే ప్రతి దేశంలో ప్రజల, రాజకీయ పౌరహక్కులు సురక్షితంగా ఉంటాయని భావిస్తున్నాం. స్వేచ్ఛ, న్యాయమైన వాతావరణంలో ప్రతి ఒక్కరూ ఓటు వేస్తారని ఆశిస్తున్నాం' అని పేర్కొన్నారు. ఈ రకమైన స్పందనలు భారత్‌ను ఇబ్బందుల్లోకి నెట్టేందుకు చేసే ప్రయత్నాలు తప్ప మరోటి కాదు. అమెరికా వంటి ప్రజాస్వామ్య దేశాలు తమ సహచర ప్రజాస్వామ్య దేశాల్లో కొనసాగుతున్న చట్టపరమైన కార్యకలాపాలపై వ్యాఖ్యలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని భారత్ స్పష్టం చేసింది. ఇతర దేశాల ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం అనేది రెండు మార్గాల రహదారి వంటిది. ఇది ఇబ్బందికర పరిస్థితులకు దారి తీస్తుందని భారత్ హెచ్చరించింది.




**జమలాపురపు విఠల్‌రావు**

సీనియర్ జర్నలిస్ట్


**కేజ్రీవాల్ అరెస్ట్ నేపథ్యం**

కేజ్రీవాల్ అరెస్ట్ నేపథ్యానికి వస్తే లిక్కర్ స్కామ్‌కు సంబంధించి తొమ్మిదిసార్లు ఈడీ సమన్లు జారీచేసినా హాజరు కాలేదు. విలువలు గురించి నిత్యం మాట్లాడే కేజ్రీవాల్ విచారణకు హాజరై తన సచ్ఛీలతను నిరూపించుకోవాల్సింది. కానీ జరగలేదు. చివరకు ఈడీ అధికార్లు ఆయన ఇంటికి వెళ్లి అరెస్ట్ చేయాల్సివచ్చింది. నిజానికి 2013లో అవినీతి వ్యతిరేక ఉద్యమ కార్యకర్తగా ఉన్న కేజ్రీవాల్ అసలు రాజకీయాల్లోకే అడుగుపెట్టనన్నారు. కాంగ్రెస్‌తో అసలు జట్టు కట్టే ప్రసక్తేలేదన్నారు. ఈ రెండు వాగ్దానాలను ఆయన నిలుపుకోలేదు.

అవినీతి మరకలతో ఏడురోజుల కస్టడీ ముగిసిన తర్వాత మార్చి 28న ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టులో ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా ముందు ఆయన స్వయంగా నాటకీయ రీతిలో తన వాదనను వినిపించారు. ఇప్పటివరకు ఈడీ 31వేల పేజీలను కోర్టులో ఫైల్ చేసిందని, 162 మందిని విచారించిందని, 25వేల పేజీల నివేదికను ఫైల్ చేసిందని, తన పేరు కేవలం నాలుగు స్టేట్‌మెంట్లలోనే ఉన్నప్పుడు తననెందుకు అరెస్ట్ చేశారంటూ ప్రశ్నించినప్పుడు, న్యాయమూర్తి ఈ వాదనను అఫిడవిట్ రూపంలో సమర్పించాలని ఆదేశించారు.

**ఢిల్లీ హైకోర్టు అక్షింతలు**

మరోవైపు, లిక్కర్ కేసులో ఈడీ అరెస్ట్ అక్రమమంటూ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఏప్రిల్ 9న ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. లిక్కర్ స్కామ్‌కు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సేకరించిన సమాచారం, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ స్థాయిలో వ్యక్తిగతంగా ఇతరులతో కలిసి ఈ కుట్రలో పాలు పంచుకున్నట్టు స్పష్టం చేస్తోందని హైకోర్టు న్యాయమూర్తి స్వర్ణకాంత శర్మ వెల్లడించారు. అందువల్ల ఈడీ అరెస్ట్ 'చట్టవిరుద్ధం' కాదని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తనను విచారించాలన్న కేజ్రీవాల్ అభ్యర్థనను తిరస్కరిస్తూ, ఏవిధంగా

# 'ఢిల్లీ లిక్కర్'తో అల్లరే అల్లరి

విచారించాలనేది కోర్టు నిర్ణయిస్తుందన్నారు. ఢిల్లీ హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా ఈ పిటిషన్‌పై విచారణను పరిశీలిస్తామని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ తెలపడం, తక్షణమే విచారణ చేపట్టేందుకు తిరస్కరించడంతో తీహార్ జైల్లో జ్యుడిషియల్ కస్టడీలో రిమాండ్ ఖైదీగా మరికొంతకాలం కొనసాగక తప్పని పరిస్థితి!

ఇదిలావుండగా ఖలిస్తాన్ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నున్‌కు చెందిన ఒక వీడియో ఇటీవల విడుదలైంది. 2014-22 మధ్యకాలంలో ఆమ్ ఆద్మీ పార్టీకి 16 మిలియన్ డాలర్లు (సుమారు రూ.133.54 కోట్లు) ఖలిస్తానీ గ్రూపు చెల్లించినట్లు గురు పత్వంత్ సింగ్ పన్నున్ ఆ వీడియోలో పేర్కొన్నారు. అసలే లిక్కర్ స్కాంలో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఆమ్ ఆద్మీ పార్టీకి, ఈ వీడియో శరాఘాతంగా మారింది.

కాగా కేజ్రీవాల్ ప్రైవేట్ పర్సనల్ సెక్రటరీ బిభవ్ కుమార్‌ను ఢిల్లీ డైరెక్టరేట్ ఆఫ్ విజిలెన్స్ విధుల్లోనుంచి తొలగించడం తాజా పరిణామం. 2007లో విధులు నిర్వర్తించకుండా అడ్డుకుని బెదిరింపులకు పాల్పడ్డారని బిభవ్ కుమార్‌తో పాటు మరో ముగ్గురిపై నోయిడా డెవలప్‌మెంట్ అథారిటీ మహేష్‌పాల్ అనే మరో అధికారి కేసు పెట్టడంతో పోలీసులు ఎఫ్.ఐ.ఆర్. దాఖలు చేశారు. దీనికి సంబంధించిన విచారణ ఇంకా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో పాలనాపరమైన చర్యల్లో భాగంగా బిభవ్‌కుమార్‌ను కేజ్రీవాల్ ప్రైవేటు సెక్రటరీగా విధులనుంచి తొలగిస్తూ ఏప్రిల్ 11న ఉత్తర్వులు జారీఅయ్యాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఈడీ ఈయన్ను ఏప్రిల్ 8వ తేదీన ప్రశ్నించడం గమనార్హం. కోర్టుల నుంచి సానుకూల స్పందన రాకపోవడం తీహార్ జైల్లో వున్న కేజ్రీవాల్‌కు మరో దెబ్బ కాగా, ఢిల్లీ రాష్ట్ర గిరిజనశాఖ మంత్రి రాజ్‌కుమార్ ఆనంద్ ఏప్రిల్ 10న తన పదవితో పాటు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయడం కేజ్రీవాల్‌కు అశనిపాతం వంటిది. ఈయన రాజీనామాతో ఆప్‌లో రానున్న కాలంలో ఎటు వంటి పరిణామాలు సంభవిస్తాయో నన్న ఆసక్తి నెలకొంది.

**రాఘవ్ ఛద్దా వివాదం**

మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా కేజ్రీవాల్‌కు అత్యంత సన్నిహితుడుగా పేరుపడిన



రాఘవ్ చద్దా లండన్‌లో ఖలిస్తాన్ మద్దతుదారు, బ్రిటన్ పార్లమెంట్‌లో మొట్టమొదటి సిక్కు మహిళా ఎంపీ ప్రీత్ కౌర్ గిల్‌తో కలసి దిగిన ఫోటోలు ఆమ్ ఆద్మీ పార్టీని మరింత ఇరకాటంలోకి నెట్టాయి. ఆప్‌కి చెందిన ఈ వివాదాస్పద రాజ్యసభ సభ్యుడు రాఘవ్ ఛద్దా ఇంకా లండన్‌లో ఉన్నారు. ఈ బంధం వెనుక రహస్యం వెల్లడించాలని బీజేపీ ఐటీ విభాగం నాయకుడు అమిత్ మాలవీయ కోరారు. 2017 బ్రిటన్‌లో జరిగిన ఎన్నికల్లో ఎడ్‌బాస్టన్ సీటునుంచి లేబర్ పార్టీ తరపున దిగువ సభకు ఎన్నికైన తొలి సిక్కు మహిళ గిల్. ఆమె భారత వ్యతిరేకి, ఖలిస్తాన్ అనుకూలవాది అని తెలియజెప్పే ఉదాహరణలు చాలా ఉన్నాయి.

**'డీప్ స్టేట్' ప్రభావం**

యు.ఎస్. మొదలైన దేశాల్లో ప్రభుత్వాల విధానాలపై కీలకమైన ప్రభావాన్ని కలిగివుండే 'అనధికార ప్రైవేటు వ్యక్తులు లేదా ఎన్నికలతో సంబంధంలేని రహస్య ఏజెన్సీలు, మీడియా సంస్థలు' (వీరినే డీప్ స్టేట్ అని వ్యవహరిస్తారు) భారత రాజకీయ, పాలనా వ్యవస్థలో ఎప్పటికప్పుడు కలుగ జేసుకుంటూ అస్థిరం చేసే ప్రక్రియలో భాగమే కేజ్రీవాల్ అరెస్ట్‌పై ఆయా దేశాల స్పందనకు కారణమని చెప్పాలి. పుణేకు చెందిన గ్లోబల్ స్ట్రాటిజిక్ పాలసీ ఫౌండేషన్ చీఫ్ డాక్టర్ అనంత్ భాగవత్ అభిప్రాయం ప్రకారం, రాబోయే ఎన్నికల్లో నరేంద్ర మోదీ నేతృత్వంలో బలమైన ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు కావడం యు.ఎస్. నేతృత్వంలోని పశ్చిమ దేశాలకు ఎంతమాత్రం ఇష్టంలేదు. అమెరికాకు చెందిన బిలియనీర్ జార్జ్ సోరోస్ అరవింద్ కేజ్రీవాల్ వంటి విపక్ష నేతలకు మద్దతు కొనసాగిస్తుంటాడన్నది చాలామంది అభిప్రాయం. జార్జ్ సోరోస్‌కు అనుకూలంగా భారత జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగా కేజ్రీవాల్ వ్యవహారశైలి ఉన్నదనేది మరొక ఆరోపణ. కేజ్రీవాల్‌కు మద్దతుగా జర్మనీ, యు.ఎస్. వంటి దేశాలు తమ గళమెత్తాయంటే, వాటిలోని భారత వ్యతిరేకత బయట పడటమే కాదు, కేజ్రీవాల్ విశ్వసనీయత కూడా ప్రశ్నార్థకంగా మారింది.

పశ్చిమ దేశాలు కేజ్రీవాల్‌లాంటి నాయకులకు అవార్డులు వంటివాటి ద్వారా అంతర్జాతీయంగా ఒక గుర్తింపు తెస్తాయి. ఇందులో పాశ్చాత్య మీడియా కూడా పాలుపంచుకుంటుంది. కేజ్రీవాల్ అరెస్టయిన వెంటనే వాషింగ్టన్ పోస్ట్ "భారత విపక్షాల అణచివేత" అనే పెద్ద శీర్షికతో ఒక వార్తను ప్రచురించింది. ఇక బీబీసీ కేజ్రీవాల్ అరెస్టును ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 మధ్యకాలంలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో 'క్షీణించిన ప్రజా స్వామ్యం' అని వ్యాఖ్యానించడం వంటివి ఇందులో భాగమే. అయినా మోదీకి భారత ప్రజల మద్దతు తగ్గలేదని ఆ దేశాలు గ్రహించాయి.

గత జనవరిలో నాటి జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్‌ను అతిపెద్ద భూకుంభకోణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేస్తే దీన్ని గురించి విదేశీ పత్రికల స్పందన నామమాత్రం. దీన్నిబట్టి చూస్తే, మనదేశంలో కేజ్రీవాల్‌ను కేంద్రంగా చేసుకొని బీజేపీ ప్రభుత్వాన్ని ఇబ్బందుల పాలు చేయాలన్న డీప్‌స్టేట్ దురుద్దేశం స్పష్టమవుతోంది. ఇక్కడ 'నీతి', 'అవినీతి' కాదు సమస్య. మోదీ ప్రభుత్వాన్ని పడగొట్టడమే అజెండా! న్యూయార్క్‌టైమ్స్, వాషింగ్టన్ పోస్ట్ వంటి పత్రికలు అమెరికాకు, అక్కడి వ్యవస్థకు ప్రాతినిధ్యం వహిస్తాయి.

2020 ఎన్నికల్లో జోబైడెన్‌కు అనుకూలంగా డెమొక్రట్‌లు ఓటింగ్ అక్రమాలకు పాల్పడ్డారని డోనాల్డ్ ట్రంప్ ఎన్నో ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో పాశ్చాత్య మీడియా గురివింద మాదిరి భారత ప్రజాస్వామ్యం, ఎన్నికలపై వ్యాఖ్యలు చేయడం తగనిపని. ఒక్క ప్రశ్న. నిజంగా ప్రజాస్వామ్యం క్షీణిస్తే, విపక్షాలు కొన్ని రాష్ట్రాలలో అధికారంలోకి రాగలవా? ఇదంతా ఈ మీడియా ప్రచారం చేసే 'స్వచ్ఛమైన' అబద్ధాలు మాత్రమే! ★

కథ

"అనుకోకుండా మూడు రోజులు సెలవులు కలిసొస్తున్నాయి . ఎక్కడికన్నా ట్రిప్‌కి వెడదాము " హుషారుగా అన్నాడు రాకేష్.

"సెలవు కదా అని షికారు వెళ్లిపోతే ఎలాగ?" అంటూ నవ్వుతూ కళ్లెగరేసాడు అనంత్.

"మరి ఏం చేస్తాము.. సరదాగా ఎంజాయ్ చేయక" విసుగ్గా అన్నాడు సందీప్.

"ఏముంది, రూమ్‌లో కూర్చుని భజన చేద్దాము" వ్యంగ్యంగా అన్నాడు రాకేష్.

"ఓయ్.. రేపు సెలవు ఎందుకో మర్చిపోయారా? అందుకే ఇలా మాట్లాడుతున్నారా... రేపుమటుకు క్యాంపస్‌లో ఉందాము. కావాలంటే మిగతా రెండురోజులు ఎటన్నా వెడదాము" తేల్చి చెప్పాడు అనంత్.

''ఏమిటి, రేపు అంత ముఖ్యమైన పని క్యాంపస్‌లో" ఒకేసారి ప్రశ్నించారు రాకేష్, సందీప్.

''అదేంటి... మర్చిపోయారా? రేపు 'ఇండిపెండెన్స్ డే' కదా! మన క్యాంపస్‌లో జరుగుతున్న 'జండా వందనంకు 'ఫంక్షన్ ఎటెండ్ అవ్వొద్దా? ఇది క్యాంపస్‌లో మన మొట్టమొదటి స్వాతంత్ర్య దినోత్సవం" గొంతులో ఓ ఆరాధనా భావంతో అన్నాడు అనంత్.

"అబ్బా, ఇంకా అలాంటి వేడుకలకి హాజర్ అవ్వటమా? హైస్కూల్ నుండే అలాంటి వన్నీ మాయ మయ్యిపోయాయి "చేతులతో యాక్షన్ చేస్తూ అన్నాడు రాకేష్.

"నీకు బిస్కట్స్, చాక్లెట్స్ కావాలంటే మేము కొనిస్తాములే" అంటూ అనంత్ భుజం మీద గట్టిగా చరిచాడు సందీప్ నవ్వుతూ.

"ఏనాడు కూడా ఆ రోజు పంచే బిస్కట్స్, చాక్లెట్స్ కోసం స్వాతంత్ర్యదిన వేడుకలకు నేను వెళ్లలేదు. మా నాన్న చెప్పిన 'దేశం పట్ల ప్రేమ, ఉండాలి. మనకు స్వాతంత్ర్యం సాధించిన ఆనాటి మహ నీయులను స్మరించుకోవటం, జెండా వందనం చేయటం మన కనీస బాధ్యత" అనంత్ గొంతు నిండా నిజాయితీ.

దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఇనిస్టిట్యూట్‌లో ఆ ఏడే గ్రాడ్యుయేషన్‌లో చేరిన విద్యార్థులు వాళ్లు. ఆ ముగ్గురూ రూమ్మేట్స్ కూడా. వారి మధ్య ఇప్పుడిప్పుడే స్నేహం అల్లుకుంటోంది.

"రేపు వేడుకకు ఎటెండ్ అవ్వటం మాత్రమే కాదు..ముందుగా ఆ ఫంక్షన్ ఏర్పాట్లలో కూడా సాయం చేయాలని డిసైడ్ అయిపోయా. మరి ఆ పనులు చూసుకోవాలి కదా... బై" అంటూ రూమ్ నుండి బయటకు నడిచాడు అనంత్.

"మా నాన్న రైతు. నాది కృష్ణా జిల్లాలో ఓ పల్లెటూరు" అని మొట్టమొదట రోజు, క్లాసులో పరిచయాలప్పుడు అనంత్ గర్వంగా చెప్పుకోవటం ఆ క్షణాన సందీప్ మనసులో మెదిలింది.

"పల్లెటూరిలో పుట్టినవాడు కదా! అందుకే ఇంత మంచి ఇనిస్టిట్యూట్‌లో చేరి, మనలాంటి మోడర్న్ వాళ్లతో కలిసి ఉంటున్నా ఆ పాత తరం ఆలోచనలు, అలవాట్లు పోయినట్లు లేవు" అని కిసుక్కున నవ్వాడు.

సందీప్‌తో తనూ జత కలిపాడు రాకేష్.

హైస్కూల్‌కి వచ్చిన దగ్గర నుండి కోచింగులు, పరుగులతో 'ఆగష్టు 15 అంటే ఓ సెలవు దినంగా ఊపిరి పీల్చుకోవటమే తప్ప స్వాతంత్ర్యం వచ్చిన పవిత్రమైన రోజు అనే మాటే మర్చిపోయిన భారత పౌరులు వాళ్లు.

వాళ్లకి అనంత్ 'పల్లెటూరి వాడు' అనే చిన్నచూపు ఉంది. కానీ అది అనంత్ ముఖం మీద ప్రదర్శించక పోవటానికి కారణం వాళ్ల సంస్కారం కాదు. అతను క్లాస్‌లో చూపించే తెలివి, దానికి ప్రొఫెసర్స్ చూపే మన్ననే వారికి అడ్డుపడుతోంది.

* * *

డైనింగ్ హాల్ విద్యార్థుల కోలాహలంతో, పక్షులు చేరిన చెట్టులాగా నిండుగా... గలగలగా ఉంది. సందీప్, అనంత్, రాకేష్ కూడా ఓ ప్రక్కన చేరి కబుర్లాడుకుంటూ డిన్నర్ చేస్తున్నారు.

అంతలోనే అనంత్ చటుక్కున లేచి, అప్పుడే డిన్నర్ ముగించి చేయి కడుక్కోవటానికి వెడుతున్న ఓ విద్యార్థిని 'ఎక్స్క్యూజ్ మీ' అంటూ పిలిచి ఆపాడు. అర్థం కానట్లు చూశాడు అతను.

'చూడు మిత్రమా, ఎందుకు ఆహారాన్ని అలా వృథా చేస్తావు? కావలసినంత పెట్టుకు తినొచ్చు కదా" అంటూ అతని ప్లేట్‌లో వృథాగా వదిలివేసిన పదార్థాల కేసి చూపిస్తూ చెప్పాడు అనంత్.

అతను ఏదో జవాబు చెప్పబోయి ఆగిపోయి, 'ఓకే... ఇకపై అలా వేస్ట్ చేయను" అంటూ వాష్ బేసిన్ వైపు అడుగులు వేశాడు. వాళ్లను గమనిస్తున్న కొందరు వింతగా చూశారు.



"ఫుడ్ వేస్ట్ చేయొద్దు" అంటూ మమ్మల్ని ఎలాగూ చంపుతావు. కానీ ఎవరో ముక్కూ మొహం తెలియని వాళ్లకి నీ స్పీచ్ ఏంటి బాబు? అందరూ మన వంక ఎలా చూస్తున్నారో చూడు. అయినా, కొంచెం ఫుడ్ వేస్ట్ చేస్తే ఏం కొంప మునిగిపోతుంది" చిరాకు పడిపోయాడు సందీప్.

తిరిగి వచ్చి, తన ప్లేట్ ముందు కూర్చుంటున్న అనంత్ ఒక్క క్షణం చుట్టూ చూశాడు.

"రైతు బ్రతుకును మీరు దగ్గరగా చూస్తే, ఒక్క మెతుకు కూడా వృథా చేయలేరు ఎవరూ" ఖంగుమంది అనంత్ గొంతు. ఆ తరువాత తెలియని నిశ్శబ్దం అలుముకుంది అక్కడ.

భోజనం ముగించి చెయ్యి కడుక్కుని "అమ్మ మెసేజ్ చేసింది ఇందాకా, డిన్నర్ తరువాత కాల్ చెయ్యమని. మాట్లాడి వస్తాను.. బై .." అంటూ బయటకు నడిచాడు అనంత్.

"అబ్బా, వీడితో మహా కష్టం రా" అనంత్ వెళ్లిన వైపు చూస్తూ అన్నాడు సందీప్.

"మనలాగా రిచ్ బాక్ గ్రౌండ్‌తో సిటీలో పెరగలేదుగా వాడు. పైగా వాళ నాన్న ఓ రైతు. డబ్బులు లేనోళ్లు అలా కాక ఎలా మాట్లాడుతారు" రాకేష్ గొంతులో నిరసన.

"అవునురా... వాడు సినిమాకి, షాపింగుకు, బయట డిన్నర్‌కి... దేనికీ ఎప్పుడు పడితే అప్పుడు రాడు. అన్నీ ఓ లెక్కే. చివరకు తినే మెతుకులు కూడా లెక్క పెడుతున్నాడు చూడు. డబ్బులున్న బ్యాచ్ కాదు కదా"

"అందుకే తన చేతకాని తనాన్ని కవర్ చేస్తూ ఇట్లా స్పీచ్‌లు ఇస్తున్నాడు"

వెటకారపు మాటలతో అనంత్ గురించి పరోక్షంలో మాట్లాడుకుని ఇద్దరూ సంతృప్తి పడ్డారు.

* * *

కొన్ని నెలల కాలం కరిగిపోయాయి.

'మా ఊరికి రండి ఈ సంక్రాంతి సెలవులకి... పల్లె అందాలు చూద్దురు' అని అనంత్ మనల్ని తెగ పిలుస్తున్నాడు. వెడితే మంచి భోజనం అన్నా పెట్టగలడా మనకు' ఎగతాళిగా అన్నాడు రాకేష్.

"ఏమో, నాకు నమ్మకం లేదు. అసలు ఆ పల్లెటూరిలో ఎలా ఉంటామురా బాబు" అంటూ నుదురు కొట్టుకున్నాడు సందీప్.

"పోనీ, ఓ పని చేద్దాం. అంత ముచ్చట పడుతున్నాడుగా, వెళ్లి ఓ లుక్ వేద్దాము. మనకి

# ధ్యేయం

**సి. యమున**



వాడిని ఆట పట్టించటానికి మెటీరియల్ దొరుకు తుందేమో" హుషారుగా ఈల వేశాడు రాకేష్.

"ఓకే... ఇదేదో బానే ఉన్నట్లుంది" అంటూ బొటన వేలు ఎత్తి చూపుతూ తన సంసిద్ధతను వెలిబుచ్చాడు సందీప్.

లైబ్రరీ నుండి అప్పుడే వచ్చిన అనంత్‌తో "మీ ఊరికి రావటానికి మేము సిద్ధం" అని ప్రకటించారు ఇద్దరూ.

"ఇన్నాళ్లుగా మనం రూమ్మేట్స్‌గా ఉన్నాము. స్నేహితులమైపోయాము. మీరు మా ఊరికి రావటం మహా సంతోషంగా ఉంది" అంటూ వారిని ఆనందంగా ఆలింగనం చేసుకున్నాడు అనంత్.

***

తమ క్యాంపస్ నుండి ముందు రోజు రాత్రి బయలుదేరిన ముగ్గురు మిత్రులు, తెల్ల తెల్ల వారుతుండగా రైల్వే స్టేషన్‌లో దిగారు. బయటకు రాగానే "వచ్చారా బాబు" అంటూ ఓ వ్యక్తి వాళ్లను రిసీవ్ చేసుకుని ప్రక్కనే ఉన్న ఎడ్ల బండీ కేసి నడిచాడు.

"బాబోయ్, ఈ బండీలో ప్రయాణమా? మా జీవితంలో ఎప్పుడూ ఎక్కలేదు" అయిష్టంగా మొహాలు

పెట్టారు రాకేష్, సందీప్.

"ఈ బండిలో ఓపెన్‌గా కూర్చుని, పచ్చటి చెట్లు, పొలాల మధ్య నుండి చల్లగాలి పీలుస్తూ సాగే ప్రయాణం ఎంత బాగుంటుందో తెలుసా... రండి రండి. తొందరగా ఎక్కండి" అంటూ వాళ్లకు చెయ్యి అందించి బండి ఎక్కించాడు.

రాకేష్, సందీప్ ఒకరి కళ్లలోకి ఒకరు చూసుకున్నారు.

వారి కళ్లల్లోని భావం చదవగలిగితే "తన లేనితనాన్ని కప్పి పుచ్చుకునే కబుర్లు" అని అనంత్‌కు అర్థమయ్యేది.

దోవలో తను, తన స్నేహితులతో కలిసి ఆడుకున్న ప్రదేశాల్ని, చదువుకున్న పాఠశాలని... ఆ ఊరి గ్రామ దేవత గుడిని అనంత్ వారికి పరిచయం చేశాడు.

అయిష్టంగా ఎడ్ల బండీలో ప్రయాణానికి సిద్ధపడిన ఆ ఇద్దరూ, ఎక్కిన తరువాత ఎంతో థ్రిల్‌కి గురయ్యారు. మెడలో కట్టిన మువ్వలు మోగుతుంటే, చెంగున చెంగున పరుగులు పెడుతున్న ఎడ్లు, దోవకు ఇరువైపులా స్వాగతిస్తున్నట్లుగా ఊగుతున్న చెట్లు... పచ్చగా కనువిందుచేస్తున్న పొలాలు, విరిసిన పూలతోటలు వారికి ఓ కొత్త అనుభూతిని కలుగ చేశాయి.

అంతలోనే బండి అంత ఎత్తున రాజ ప్రాసాదంలా ఉన్న ఇంటి ముందు ఆగింది. ఇంటి ముందు ఖరీదైనా కార్లు రెండు పార్క్ చేసి ఉన్నాయి.

అది చూసిన రాకేశ్, సందీప్‌లకు ఆశ్చర్యంతో నోట మాట రాలేదు.

"మా నాన్న" అని అనంత్ త్రీ ఫోర్త్‌తో, టీ షర్ట్‌తో అప్పుడే అక్కడకు వచ్చిన వ్యక్తిని పరిచయం చేశాడు. రైతు అంటే, 'పంచే లాల్చీ, తలపాగాతో ఉంటాడు' అన్న వారి ఊహకి భిన్నంగా ఉన్న ఆయనని చూసి

**అయిష్టంగా ఎడ్ల బండీలో ప్రయాణానికి సిద్ధపడిన ఆ ఇద్దరూ, ఎక్కిన తరువాత ఎంతో థ్రిల్‌కి గురయ్యారు. మెడలో కట్టిన మువ్వలు మోగుతుంటే, చెంగున చెంగున పరుగులు పెడుతున్న ఎడ్లు, దోవకు ఇరువైపులా స్వాగతిస్తున్నట్లుగా ఊగుతున్న చెట్లు... పచ్చగా కనువిందుచేస్తున్న పొలాలు, విరిసిన పూలతోటలు వారికి ఓ కొత్త అనుభూతిని కలుగ చేశాయి. అంతలోనే బండి అంత ఎత్తున రాజ ప్రాసా దంలా ఉన్న ఇంటి ముందు ఆగింది. ఇంటి ముందు ఖరీదైనా కార్లు రెండు పార్క్ చేసి ఉన్నాయి.**



రాకేష్, సందీప్ ఒకింత షాక్‌య్యారు. ఆయన వెనుకే నిండుగా నవ్వుతూ అనంత్ అమ్మ.

"మా అబ్బాయి 'నాకు మంచి రూమ్మేట్స్ దొరికారు. మంచి ఫ్రెండ్స్ అయిపోయాము మేము' అని మీ గురించి చెపుతుంటాడు. రండి రండి" అంటూ అనంత్ వాళ్లనాన్న, అమ్మ ఎంతో ఆత్మీయంగా ఆ ఇద్దరినీ రిసీవ్ చేసుకున్నారు. కానీ ఆ ఇద్దరిలో ముడుచుకుపోయిన భావన.

"వాళ్లు సిటీ పిల్లలు. కారు పంపుతానురా" అంటే వినలేదు. 'కార్లు వాళ్లకు కొత్త కాదు కానీ ఎడ్ల బండీ ఎక్కే ఛాన్స్ వాళ్లకు లేదుగా. అందుకని ఎడ్లబండీ పంపండి. నాకు తెలుసు... వాళ్లు సూపర్‌గా ఎంజాయ్ చేస్తారు' అని మీ ఫ్రెండ్ గొడవ పెడితే పంపాను. ప్రయాణం బానే ఉందా?" కరచాలనం చేస్తూ ఆప్యాయంగా అడిగాడు ఆయన.

"చాలా ఎంజాయ్ చేశాం అంకుల్" ఇద్దరూ నిజాయితీగా జవాబిచ్చారు.

పల్లెటూరిలో అత్యంత ఆధునికంగా అన్ని సౌకర్యాలతో ఉన్న ఇల్లు వారిని అబ్బుర పరిచింది.

ఆ మధ్యాహ్నం అనంత్ వాళ్ల నాన్న, విశాలంగా విస్తరించి ఉన్న తన పొలాన్ని, పండిస్తున్న ప్రతి పంట గురించి దగ్గరుండి శ్రద్ధగా వివరించి చూపించాడు.

'ఇంత సంపద ఉండి, అనంత్ ఎందుకు అంత లెక్కగా ఉంటున్నాడు?' అనే ప్రశ్న వాళ్ల మనసుల్లో కందిరీగలాగా రొద పెడుతోంది.

ఆ సాయంత్రం 'మేడ మీద గది చూద్దురు గాని రండి' అని ఇద్దరినీ వెంట పెట్టుకుని పైకి తీసుకెళ్లాడు. అది గది కాదు పుస్తకాల గుడి... లైబ్రరీ. అలా ఊహించని రాకేష్, సందీప్ గోడ మీద కాన్వకేషన్ డ్రెస్‌లో ఉన్న అనంత్ నాన్న ఫోటో చూసి మరింత షాక్‌కు గురయ్యారు.

"మీ డాడీ ఏనా" ఆశ్చర్యంగా అడిగాడు రాకేష్.

"అవును, మా నాన్నే. 'విజ్ఞానానికి, మానస వికాసానికి చదువు ముఖ్యం' అని నాన్న నమ్మకం. అందుకే ఎమ్.టెక్. చేశారు. వ్యవసాయం మీద మక్కువతో తిరిగి తన ఊరికి వచ్చి రైతుగా స్థిరపడ్డారు. తను సంపాదించిన విజ్ఞానాన్ని తన వ్యవసాయ అభివృద్ధికే కాక ఊరిలోని రైతులకు కూడా అందచేశారు" అన్నాడు గర్వంగా అనంత్.

"మరి ఇన్నీ ఉండి, నువ్వు అంత సింపుల్‌గా, ఓ లెక్కగా ఎలా" అప్పటిదాకా ఉగ్గ బట్టుకున్న ప్రశ్నని ఇహ ఆపుకోలేనట్లు ఆరాటంగా అడిగాడు సందీప్.

"నేను గ్రాడ్యుయేషన్ కోసం బయలుదేరినప్పుడు నాన్న ఒక మాటన్నారు..." ఒక్క క్షణం ఆగాడు ఆలోచనగా అనంత్.

ఊపిరి బిగపట్టి చూస్తున్నారు ఇద్దరూ.

"నువ్వు అక్కడికి వెళ్లేది విద్య కోసం. నీ స్థాయిని చూపెట్టుకోవటం కోసమో, లభించిన స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకోవటం కోసమో కాదు. పైగా సరదాలకి, చదువుకీ ... రెండిటికీ కూడా ఈ వయసే సరి అయినది. కానీ బాలెన్స్ కోల్పోకు... ధ్యేయాన్ని మరిచిపోకు. అనుభవంతో చెపుతున్నా" అన్న నాన్న మాటలు నాకు ఎప్పుడూ మనసులో మెదులుతూ ఉంటాయి. అందుకే అలా "అన్నాడు తేలికగా నవ్వేస్తూ అనంత్".




వచ్చేవారం కథ..

**వీధిబడి**

- ఎ. విజయలక్ష్మి




మనోజవం మారుతతుల్య వేగం
జితేంద్రియం బుద్ధిమతాం వరిష్టం
వాతాత్మజం వానర యూథ ముఖ్యం
శ్రీరామదూతం శిరసా నమామి
హనుమాన్ జయంతి
23-04-2024
శుభాకాంక్షలు
కమలం గుర్తుకే ఓటేద్దాం!
నియోజకవర్గ అభివృద్ధికి
పాటుపడుదాం...!
ఫిర్ ఏక్‌బార్ మోది సర్కార్
అబ్ కి బార్ చార్ సౌ పార్
పోలింగ్ తేది
13-05-2024
ఈటల రాజేందర్
మల్కాజగిరి లోక్‌సభ నియోజకవర్గ
బీజేపీ అభ్యర్థి

# బలాఢ్యమైన

కేరళలోని పాలక్కాడ్‌లో మార్చి 19న ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన రోడ్‌షో సంచలనంగా మారింది. అసలు దక్షిణ భారతదేశంలో బీజేపీ ఎన్నికల ప్రచారానికి ప్రధాన కేంద్రం కేరళ రాష్ట్రమే అన్న అభిప్రాయం ఇప్పుడు ఏర్పడింది. ఇటీవలి కాలంలోనే ప్రధాని నరేంద్ర మోదీ ఆరుసార్లు దక్షిణాది రాష్ట్రాలలో పర్యటించారు. బీజేపీ క్రమంగా ఓట్ల శాతం పెంచుకుంటున్న రాష్ట్రం కేరళ. ఏప్రిల్ 15 నాటి ప్రధాని పర్యటన దానికి కొనసాగింపు. అక్కడ రాజకీయ, మత, సామాజిక సమీకరణలను బీజేపీ మార్చగలిగిందన్నది నిజం. 'ఇందులో ఆశ్చర్యపడవలసినదేమీ లేదు. భారతీయ జనతా పార్టీ ఈ ఎన్నికలలో బలాఢ్యమైన ప్రత్యర్థి!' ఇది సంఘ పరివార్ సభ్యుడు ఎవరో చేసిన వ్యాఖ్య కాదు. కాంగ్రెస్ ప్రముఖుడు, విదేశ వ్యవహారాల శాఖ మాజీ సహాయ మంత్రి శశి థరూర్ వ్యక్తం చేసిన అభిప్రాయం. మంచి రచయిత కూడా అయిన శశి గడచిన రెండు లోక్‌సభ ఎన్నికలలో తనకు ఎదురైన అనుభవాల ద్వారా ఆ విషయం విశ్లేషించారు. '2009 ఎన్నికలలో నేను పోటీ చేశాను. అప్పుడు ఆ స్థానాన్ని (తిరువనంతపురం) కమ్యూనిస్టుల నుంచి చేజిక్కించుకున్నాను. బీజేపీ రెండో స్థానంలోకి వచ్చి చేరింది' అన్నారాయన. అంటే ఆ రెండు సమరాలలోను ఆయన సమీప ప్రత్యర్థి సీపీఎం కాదు. బీజేపీయే. ఏఎన్ఐ వార్తా సంస్థతో మార్చి 15న ఈ విషయాలు శశి చెప్పారు.

బీజేపీ విజయావకాశాల గురించి కమ్యూనిస్టులు చెబుతున్నవన్నీ శుష్క వాదనలేనని కూడా తేల్చేశారు. ఇందులో ఆశ్చర్యపోవలసిన అవసరం లేదు. తాను ఓడిపోతాననని ఏ నాయకుడు చెబుతాడు! కమ్యూనిస్టులైతే అసలే చెప్పరు. ఈ ఎన్నికలలో బీజేపీ కమ్యూనిస్టులను దాటి పోతుందనే అనుకుంటున్నట్టు కూడా శశి శషబిషలు లేకుండా చెప్పేశారు. తిరువనంతపురం లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ బలంగా ఉంది. ఇక్కడ నుంచి కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌ను బీజేపీ రంగంలోకి దింపింది. అయితే రాజీవ్ చంద్రశేఖర్ ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్‌లో అబాద్ధాలు ఉన్నాయని, ప్రత్యర్థులతో కంటే ఆ అంశంతోనే ఆయన ఎక్కువ పోరాటం చేస్తున్నారని శశి ఆరోపించారు. చంద్ర శేఖర్ వాస్తవంగా కలిగి ఉన్న ఆస్తులకు, ఆయన చెల్లించే పన్నులకు మధ్య పొంతన లేదని కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. ఈ ఆరోపణలను చంద్రశేఖర్ ఖండించారు. తిరువనంతపురం నుంచి వామపక్ష కూటమి అభ్యర్థిగా పన్నయన్ రవీంద్రన్ పోటీ చేస్తున్నారు. ఈయన యథా ప్రకారం– ఇక్కడ పోటీ కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్‌కీ, ఎల్‌డీఎఫ్‌కే, బీజేపీ లెక్కలో లేదని యథా ప్రకారం రికార్డు వేసి వినిపించారు. బీజేపీ కమ్యూనిస్టులను భయపెడుతున్నదని చెప్పడానికి ఈ మాట చాలు.

తమ ఆధిపత్యానికి రోజులు దగ్గర పడ్డాయన్న సంగతి సీపీఎం నేతలకు కూడా తెలుసు. ఈ ఎన్నికలలో కనుక మనం విజయం సాధించకపోతే మన సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తు హుష్ కాకి అయిపోతుందని సీపీఎం నాయకుడు ఏకే బాలన్ హెచ్చరించాడని కథనాలు వెలువడినాయి. లోక్‌సభ ఎన్నికల తరువాత ఆపార్టీ తన గుర్తును కోల్పో వచ్చునన్న అనుమానాలు ఇప్పుడే మొదలయ్యాయి. ఓటమిని, వాస్తవాన్ని కాస్త కూడా ఏనాడూ అంగీకరించని కమ్యూనిస్టులే ఈ మాట అంటున్నారు. బాలన్ సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు. మాజీ మంత్రి. ఈసారి నిజాయితీగా కష్టపడకపోతే మన పార్టీ గుర్తు మనకి దక్కదని ఆయన వాపోయి నాడని 'న్యూస్ మినిట్' కథనం. సుత్తీకొడవలి పైన నక్షత్రం గుర్తే పోతే ఇక మనం ఆక్టోపస్, పాంగోలిన్ వంటి జంతువుల గుర్తులతో పోటీ చేయవలసి వస్తుందని కూడా ఆయన కార్యకర్తలను జడిపించాడని తెలుస్తున్నది.

ప్రస్తుతం లోక్‌సభలో సీపీఎం బలం ఎంత? కేవలం మూడు. ఆ మూడింటిలో రెండు తమిళనాడు నుంచి వచ్చాయి. ఒక్కటే కేరళ నుంచి నెగ్గింది. దానికే ఇంతటి వీరంగం. భారతదేశంలో పోలైన ఓట్లలో ఏ పార్టీకి ఎంత శాతం అని చూసినప్పుడు, 2019 ఎన్నికలలో సీపీఎం తెచ్చుకున్న ఓట్ల శాతం 1.77 శాతం. కేరళ రాష్ట్రం వరకు సీపీఎంకు పోలైన ఓట్లు మాత్రం 25.97 శాతం. రెండు సీట్లు ఇచ్చిన తమిళనాడులో ఆ పార్టీకి పోలైన ఓట్లు 2.38 శాతం. కాబట్టి సీపీఎంకి ఉన్న ఒకే ఒక్క ఆశ కేరళ. అలా అని కేరళ అసెంబ్లీ ఎన్నికలలో (2021) సీపీఎం భూమ్యాకాశాలను బద్దలు కొట్టే స్థాయిలో విజయం సాధించిందని అనుకోవద్దు. కేరళ శాసనసభలో మొత్తం స్థానాలు. 140. అందులో సీపీఎం సాధించుకున్నవి 62. ప్రభుత్వం స్థాపనకు అవసరమైన బలం కంటే ఎనిమిది తక్కువే. ఊతకర్రల సాయంతో సర్కారును నడిపిస్తున్నారు. దానికే సంకీర్ణమని పేరు.

ఇండీ కూటమిలో భాగస్వాముల బంధాలు దేశమంతటా ఒకే విధంగా లేవు. మూలిగే నక్క మీద తాటికాయ పడిన చందంగా కేరళలో తమ పరిస్థితి అలా ఉంటే వాయనాడ్‌లో రాహుల్ గాంధీ పోటీ చేయడం ఏమిటి? అంటున్నాయి వామపక్షాలు. అక్కడ ఉన్న 20 లోక్‌సభ స్థానాలలో 2019 ఎన్నికలలో సీపీఎం గెలిచినది ఒక్క స్థానమే. అక్కడ ఇండీ కూటమి పార్టీల మధ్య ప్రచారం కంటే మాటల యుద్ధం వేడి వాడిగా సాగుతోంది. ఇండీ కూటమి బంధం ఇప్పుడు బ్రహ్మ పదార్థంలా తయారైంది. అది ఎక్కడ కలసి పోటీ చేస్తున్నదో తెలియదు కానీ, ఎక్కడెక్కడ ఆ కూటమి నాయకులు మాటల యుద్ధంలో మునిగి ఉన్నారో మాత్రం స్పష్టంగానే తెలుస్తున్నది. కేరళలో అది మరీ సుస్పష్టం. అక్కడ రాహుల్ కమ్యూనిస్టుల పాలిట పిలవని పేరంటం.



రాహుల్ దక్షిణాదికి, అందునా కేరళకి వచ్చి పోటీ చేయడం ఏమిటి? బీజేపీ బలంగా ఉన్నచోట పోటీకి దిగొచ్చు కదా అంటున్నది సీపీఐ. ఆయనే ఉంటే క్షురకుడు ఎందుకు అన్నట్టు ఆ మాత్రం శక్తే ఉంటే రాహుల్ ఈ మూల కేరళకు వస్తాడా? దీనికి కమ్యూనిస్టుల వినిపిస్తున్న తిక్క తార్కికవాదం మరొక వింత. 2019 ఎన్నికలలో వాయనాడ్ స్థానాన్ని రాహుల్ గెలుచుకున్న మాట నిజం. ఇప్పుడూ అక్కడి నుంచే తాను పోటీ పడతానంటే, కాదు ఇది మా స్థానం అంటున్నది వామపక్షం.

కేరళ వామపక్షులు రాహుల్‌ని మాత్రమే లక్ష్యంగా చేసుకోలేదు. తిరువనంతపురం నుంచి పోటీ పడుతున్న శశి థరూర్‌ని కూడా చీకాకు పెడుతున్నారు. అక్కడ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా సీపీఐ

# ప్రత్యర్థి బీజేపీ

కార్యకర్తలు చేస్తున్న ప్రచారం బీజేపీ వ్యతిరేక ఓటును చీల్చే విధంగానే ఉంది అని ఆయన ధ్వజమెత్తారు. దీనికి సీపీఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా మోతాదుకు మించి స్పందించారనాలి. అసలు ఈ సువిశాల భారతదేశంలో మతశక్తులతో పోరాడే శక్తి ఎవరికైనా ఉన్నదీ అంటే, కమ్యూనిస్టులకేనంటూ గొప్ప సాహసంతో ప్రకటించారు. దీనికి రాజా తర్కం ఏమిటి? చాలామంది కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిపోతుంటే, కమ్యూనిస్టులు మాత్రం మారకుండా పోరాటం చేస్తున్నారట. రాహుల్ పప్పు బిరుదాంకి తుడే కావచ్చు. కానీ కమ్యూనిస్టు పార్టీ నుంచి జారుకునే వారి సంఖ్యని కాంగ్రెస్ పార్టీ నుంచి జారుకునే వారి సంఖ్యతో పోలిస్తే ఎలా? రాహుల్



శశి థరూర్, రాజీవ్ చంద్రశేఖర్, పన్నయన్ రవీంద్రన్

వయనాడ్ పోటీపై రాజా కడుపు మంటకి పెద్ద కారణమే ఉంది. అక్కడ సీపీఐ అభ్యర్థిగా పోటీలో ఉన్న ఆనీ రాజా రాజాగారి సతీమణి. బీజేపీ మీద పోరాటంలో కత్తి పట్టి ప్రథమ శ్రేణిలో సేనానిలా ఉన్నానని చెప్పుకునే రాహుల్ కేరళ వచ్చి వామపక్షాల మీద పోటీ చేయడం ఏమిటి అని రాజా ఆక్రోశించారు. ఇంతకీ కాంగ్రెస్‌కు అసలు శత్రువులు ఎవరు కమ్యూనిస్టులా, కమలమా? వెంటనే వివరణ ఇవ్వాలని గర్జించారాయన. ఈ గొడవంతా మతోన్మాదశక్తుల మీద పోరాటమూ కాదు, సెక్యులరిజం మీద ప్రేమా కాదు. ముస్లింల ఓట్ల గురించి పోటీ మాత్రమే అని తిరువనంతరపురం బీజేపీ అభ్యర్థి చంద్రశేఖర్ తేల్చి చెప్పారు. తమకు మిగిలిన ఒకే ఒక్క రాష్ట్రంలో కూడా ముస్లిం ఓట్లలో కాంగ్రెస్ వాటాకి వస్తే కమ్యూనిస్టులకి బాధే మరి!

ఇండీ కూటమి సొగసు కేరళలోనే చూడాలి. అక్కడ కాంగ్రెస్ పార్టీ విపక్షంలో ఉంది. ఆ స్ఫూర్తితోనే వ్యవరిస్తోంది కూడా. తన పాలనలోని లొసుగులని కప్పి పుచ్చుకోవడానికే ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ కాంగ్రెస్ పార్టీ మీద, రాహుల్ గాంధీ మీద రెచ్చి పోతున్నారని రాష్ట్ర కాంగ్రెస్ నిప్పులు చెరుగుతోంది. కాబట్టి విజయన్ ధోరణి బీజేపీ విజయానికే దోహదపడుతుందని కూడా వెల్లడించింది. నెల రోజుల నుంచి చూస్తున్నాం, ఒకే ఉపన్యాసం విజయన్ చదివి వినిపిస్తున్నారని విపక్ష నాయకుడు వీడీ సతీశన్ ఆక్రోశించారు. ఆ ఊకదంపుడులో ఎక్కడా మోదీ, బీజేపీల మీద విమర్శలే లేవు, కాంగ్రెస్, రాహుల్‌ను మాత్రమే విజయన్ ఆడిపోసుకుంటున్నారని కూడా సతీశన్ గుర్తు చేశారు. 'కాంగ్రెస్ సాయం లేకుండానే జాతీయ స్థాయిలో మతోన్మాద శక్తులను ఎదుర్కొనగలవా? ఈ ఒక్క ప్రశ్నకు విజయన్ సమాధానం చెబితే చాలు' అని పరీక్ష కూడా పెట్టారు సతీశన్. సీపీఎం ఇంత గోల ఎందుకు చేయడం వెనుక దేవ రహస్యాన్ని కాంగ్రెస్ నాయకుడు బయటపెట్టారు. లోక్‌సభ పోలింగ్ తేదీ (ఏప్రిల్ 29) ముంచుకొస్తున్నా చెప్పుకోవడానికి సీపీఎం ప్రభుత్వానికి ఒక్క ఘనకార్యం కూడా లేదు అని తేల్చారాయన. సీపీఎం సర్కారు పాలనలో వైఫల్యం కావడమే కాదు, నిండా అవినీతిలో మునిగిందని సతీశన్ చాటారు. ఈ సీపీఎం ప్రభుత్వం ఎంత అడ్డదిడ్డమైనదో చెప్పడానికి రూ. 1500 కోట్ల కెఫ్ఓఎన్ పథకమే సాక్ష్యమని, ఏడేళ్లయినా దానిని పూర్తి చేయలేదని విమర్శించారు. ఈ పథకంలో జరిగిన అవినీతిని వెలికి తీయడానికి సీబీఐ దర్యాప్తు చేయాలని సతీశన్ చెబుతున్నారు.

2019 లోక్‌సభ ఎన్నికలలో రాష్ట్రంలో బీజేపీ ఖాతా తెరవలేదు. అయినా కమ్యూనిస్టులకి ఎందుకు ఇంత దిగులు? ఖాతా తెరవకపోయినా 13 శాతం ఓట్లు వచ్చాయి. ముస్లింలవి సరే, క్రైస్తవ మైనారిటీ ఓట్లు కూడా ఏనాటికీ బీజేపీకి పడవు అన్న పిచ్చి భ్రమలో ఉన్న కమ్యూనిస్టులకు ఈ మధ్య క్రైస్తవులు కంగారు పుట్టిస్తున్నారు. ఇందుకు లవ్ జిహాద్ ఒక కారణం. ఇదే అంశంతో నిర్మించిన 'కేరళ స్టోరీ' చిత్రాన్ని ఇటీవల కొన్ని చర్చిలలో ప్రదర్శించి ముఖ్యమంత్రికి ముచ్చెమటలు పట్టించారు క్రైస్తవులు. కేరళలో ముస్లిం మతోన్మాదం, లవ్ జిహాద్ కమ్యూనిస్టు ప్రభుత్వం అండతోనే సాగుతున్నాయి. అందులో క్రైస్తవ బాలికలు, యువతులు కూడా సమిధలే. దీనికి విరుగుడును క్రైస్తవులు బీజేపీలో చూస్తున్నారు. క్రైస్తవుల ఓట్లు బీజేపీ వైపు తరలించే పనిలో ఈ చిత్రాన్ని చర్చిలలో ఆ వర్గం యువతీ యువకులు, బాలబాలికల కోసం ప్రదర్శించారు. మణిపూర్ హింసను, అందులో క్రైస్తవ వ్యతిరేకతను




చూపిస్తున్నా కేరళ క్రైస్తవులు బీజేపీ పట్ల సానుభూతితో ఉన్నారు. ఈ వర్గం 22 శాతం ఉంది. కేథలిక్, సిరియన్ క్రైస్తవులు ఇటీవలి కాలంలో బీజేపీ వైపు మొగ్గుతున్నారు. లాటిన్ క్రైస్తవులు, ప్రొటెస్టెంట్ వర్గ క్రైస్తవులు బీజేపీ వైపు మొగ్గు చూపకున్నా ఎల్‌డీఎఫ్‌కు దూరంగా జరుగుతున్నారు. కమ్యూనిస్టుల నాయకత్వంలోని ఎల్‌డీఎఫ్, కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్‌లను పక్కన పెట్టి పలువురు క్రైస్తవ పెద్దలు బీజేపీ తమ వర్గంలో బలపడేందుకు దారి చూపుతున్నారు. ముస్లిం మతోన్మాదం కారణంగా ఇప్పుడు కేరళలో ఒక కొత్త ఓట్ బ్యాంక్ తయారవుతున్న మాట వాస్తవం. అది బీజేపీని నమ్ముతున్నది. అటు హిందువుల, ఇటు క్రైస్తవులు కూడా ముస్లిం మతోన్మాదం పట్ల పెంచుకుంటున్న ద్వేషం ఈ కొత్త రాజకీయ సమీకరణకి దోహదం చేస్తున్నది. ఈ వాదాన్ని పట్టించుకోకుండానే, క్రైస్తవులు ఇటీవలి కాలంలో తమ వైపు చూస్తున్న సంగతి నిజమేనని బీజేపీ ఒప్పుకుంటున్నది. దీనికి మంచి రుజువు క్రైస్తవుల నుంచి పలువురు నాయకులు ఇప్పుడు బీజేపీలో కనిపిస్తున్నారు. అలాంటివారిలో వెంటనే గుర్తుకు వచ్చే నేత అనిల్ ఆంటోని. ఆయన కాంగ్రెస్ ప్రముఖుడు ఏకే ఆంటోని కుమారుడే. గ్రామ పంచాయతీ స్థాయిలో కూడా బీజేపీ నాయకులు గణనీయంగానే ఉన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను బట్టి బీజేపీని తమ సహజ ఎంపికగా ఆ వర్గం భావిస్తున్నదని విశ్లేషకుల అంచనా. అటు ఎల్‌డీఎఫ్, ఇటు యూడీఎఫ్ రెండూ ముస్లిం ఓట్ల కోసమే వెంపర్లాడుతూ ఉంటే, క్రైస్తవులకు మిగిలేది బీజేపీయే. దీనికి తోడు బీజేపీ అభివృద్ధి ఎజెండా సహజంగానే క్రైస్తవులను అటు నడిపిస్తున్నదని కేరళ ప్రాంత రాజకీయ పరిశీలకుడు జోసెఫ్ సి మాథ్యూ చెబుతున్నారు. మోదీ హవా కేరళలోను ఉన్నదనే సర్వేలు చెబుతున్నాయి. ఈసారి బీజేపీకి మూడు స్థానాలు వస్తాయని సర్వేల అంచనా. ★



" పనిచేసే ప్రసాద్ - మన వరప్రసాద్ "
తిరుపతి పార్లమెంటు అభివృద్ధే నా లక్ష్యం... ప్రజా సంక్షేమమే నా ధ్యేయం...!
తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గంలో
భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం, జనసేన పార్టీల
ఉమ్మడి అభ్యర్థులుగా పోటీ చేయుచున్న
తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి
డా॥ వెలగపల్లి వరప్రసాదరావు గారికి
తిరుపతి పార్లమెంట్ కమలం పువ్వు గుర్తుకు
తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించ ప్రార్థన
వెంకటగిరి అసెంబ్లీ అభ్యర్థి
కురుగొండ లక్ష్మీసాయి ప్రియ
గూడూరు MLA అభ్యర్థి
డా॥ పాశిం సునీల్ కుమార్
సత్యవేడు అసెంబ్లీ అభ్యర్థి
శ్రీ కోనేటి ఆదిమూలం
శ్రీకాళహస్తి అసెంబ్లీ అభ్యర్థి
బొజ్జల సుధీర్ రెడ్డి
తిరుపతి MP అభ్యర్థి
డా॥ వెలగపల్లి వరప్రసాదరావు
Rtd. IAS
సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
సర్వేపల్లి అసెంబ్లీ అభ్యర్థి
శ్రీ ఆరణి శ్రీనివాసులు గారు
తిరుపతి అసెంబ్లీ అభ్యర్థి
సూళ్ళూరుపేట అసెంబ్లీ అభ్యర్థి
శ్రీమతి నెలవెల విజయ శ్రీ
ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరగాలంటే
బి.జె.పి - టి.డి.పి - జనసేన ల సంకీర్ణ ప్రభుత్వం రావాల్సిందే
పోలింగ్‌తేది: 13-05-2024 సోమవారం


టిడిపి, జనసేన బలపరిచిన బిజెపి
విశాఖ ఉత్తర నియోజకవర్గ MLA అభ్యర్థి
పి. విష్ణుకుమార్ రాజు
మీ యొక్క అమూల్యమైన ఓటును
కమలం గుర్తు పై
వేసి గెలిపించ ప్రార్థన
VOTE
BJP
పోలింగ్ తేది : 13-05-2024



# హస్తం.. రెండు చేతుల

**కొద్దివారాలలోనే జరగుతున్న లోక్‌సభ ఎన్నికల మీద కాంగ్రెస్ పార్టీకి పెద్దగా ఆశలు లేవు. 'ఈసారికి ఇంతే!' అన్న ధోరణికి హస్తం పార్టీ నేతలు వచ్చేశారు. అందుకే, సీనియర్ నాయకులు పోటీకి పెద్దగా ఆసక్తి చూపడం లేదు. టికెట్ ఇస్తామన్నా వద్దనే అంటున్నారు. అవకాశం ఉన్న నాయకులు ఇతర పార్టీలలో చేరి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఎవరి దాకానో ఎందుకు, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కూడా పార్లమెంట్ ప్రవేశానికి కొత్త దారులు వెతుక్కున్నారు. సోనియా గాంధీ రాజ్యసభ దారి, నిజానికి దొడ్డిదారి, ఎంచుకున్నారు. అందుకు శతాధిక కాంగ్రెస్ చెపుతున్న కారణం సోనియా వయసు, అనారోగ్యం. ఆ కారణాలు కొంత సహేతుకమే అయినా, అసలు కారణం ఓటమి భయమేనని అనుకోవడంలో తప్పులేదు. రాజ్యసభకు అడ్డురాని వయసు, అనారోగ్యం లోక్‌సభకు పోటీ చేయడానికి ఎందుకు వస్తాయి? అదీకాక, గత ఎన్నికల్లో 80 సీట్లున్న యూపీలో కాంగ్రెస్ నిలబెట్టుకుంది ఒకే ఒక్క సీటు, రాయ్‌బరేలీ. ఈసారి ఎన్నికలపై అయోధ్య ప్రభావం బలంగా ఉంటుందని భావిస్తున్న నేపథ్యంలో, ఆ ఒక్క సీటు కూడా కష్టమనే సంకేతాలు స్పష్టమవుతున్నాయి. గత ఎన్నికల్లోనే రాయ్‌బరేలీ నుంచి సోనియా అతికష్టం మీద గట్టెక్కారు. ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాయ్‌బరేలీ లోక్‌సభ నియోజక వర్గం పరిధిలోని ఐదు అసెంబ్లీ సెగ్మెంట్స్‌లోనూ కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోయారు. అందుకే సోనియా గాంధీ, 'సేఫ్ రూట్'ను ఎంచుకున్నారు. రాజస్థాన్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు.**

---

రాహుల్ గాంధీ విషయానికి వస్తే, 2019 ఎన్నికల్లో ఓటమి చవిచూసిన అమేథీలో మరోమారు తమ అదృష్టాన్ని పరిక్షించుకునేందుకు భయపడుతున్నారు. అందుకే, మిత్రపక్షం సీపీఐ వద్దు పొమ్మన్నా వినకుండా, గత ఎన్నికల్లో గెలిపించి పరువు నిలబెట్టిన, కేరళలోని 'వాయనాడ్' నుంచి నామినేషన్ దాఖలు చేశారు. సిపిఐ జాతీయ కార్యదర్శి డి.రాజా సతీమణి, అన్నే రాజపై పోటికి దిగారు. రాహుల్ గాంధీ 'వాయనాడ్' నుంచి పోటీ చేయడాన్ని మిత్రపక్షం సీపీఐ ఎద్దేవా చేయడమే కాదు, అమేథీలో బీజేపీ అభ్యర్థి, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీపై పోటీ చేయాలని సూచన లాంటి సవాలు విసిరింది. రాహుల్ గాంధీ తమ ప్రధాన ప్రత్యర్థి, బీజేపీ అభ్యర్థిపై పోటీ చేసి సత్తా చాటుకోవాలే కానీ, మిత్రపక్షంపై పోటీ చేసి సాధించేది ఏమిటని, సీపీఐ ప్రధాన కార్యదర్శి రాజా గట్టిగానే చురకలు పెట్టారు. ఇదొక విధంగా, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతగా చెలామణి అవుతున్న రాహుల్ స్థాయి నాయకునికి ఇరకాటమే. తలవంపుల వ్యవహారమే. అయినా, రాహుల్ అదేమీ పట్టించుకోలేదు. సీపీఐ సవాలును స్వీకరించలేదు. గత ఎన్నికల్లో 50 వేలకు పై చిలుకు ఓట్లతో తనను ఓడించిన బీజేపీ అభ్యర్థి, ప్రస్తుత కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీతో మరోమారు తలపడే సాహసం చేయలేదు. నిజానికి అదొకటే కాదు...రాహుల్ వాయనాడ్‌లో నామినేషన్ వేసిన సందర్భంగా 'ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్' (ఐయుఎంఎల్) మద్దతు కోసం కాంగ్రెస్ జెండాలు లేకుండానే ర్యాలీ నిర్వహించారు. ఇదొక సంచలన పరిణామంగా వార్తలకెక్కింది.



**రాజనాల బాలకృష్ణ**
సీనియర్ జర్నలిస్ట్

రాయ్‌బరేలీ నుంచి సోనియా, అమేథీ నుంచి రాహుల్ తప్పుకోవడం ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే కాదు, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పరువు తీసేసింది. ముఖ్యంగా, ముందుగానే కాంగ్రెస్ ఓటమి ఖరారు అయిన నేపథ్యంలో తెలంగాణ వంటి రాష్ట్రాలలో ఏదో ఒక కారణంగా కాంగ్రెస్‌కు ఓటేయాలనుకునే తటస్థ ఓటర్లు మనసు మార్చుకునే ప్రమాదం ఉంటుందని ఎన్నికల విశ్లేషకులు అంటున్నారు.

రాయ్‌బరేలీ, అమేథీ నియోజకవర్గాలు నెహ్రూ కాలం నుంచి కాంగ్రెస్ పార్టీకి, గాంధీ కుటుంబానికి కంచుకోటలు. మధ్యలో ఒకటి రెండు సందర్భాలు మినహా గాంధీ కుటుంబ సభ్యులే ఈ నియోజక వర్గాలకి ప్రాతినిధ్యం వహిస్తూ వస్తున్నారు. అలాంటిది, ఇప్పుడు అదే కుటుంబానికి చెందిన తల్లీ కొడుకులు చెరో దారిన పలాయనం చిత్తగించడం, కాంగ్రెస్ దయనీయ స్థితికి దర్పణం పడుతోందని అంటున్నారు. అత్యవసర పరిస్థితి అనంతరం 1977 సార్వత్రిక ఎన్నికల్లో రాయ్ బరేలీ, అమేథీ నుంచి పోటీ చేసిన తల్లీ కొడుకులు ఇందిరాగాంధీ, సంజయ్ గాంధీ ఓడిపోయారు. మళ్లీ ఇప్పుడు గాంధీ కుటుంబం మూడో తరం తల్లీ కొడుకులు సోనియా, రాహుల్ ఓటమికి భయపడి పలాయనమే చిత్తగించారు. దీంతో, కాంగ్రెస్ పరిస్థితి ఏమిటో దేశ ప్రజలకు అర్థమైంది. ఆ ప్రభావం యూపీలోనే కాదు, వెలుపల కూడా ఫలితాలపై ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు.

ఇంతవరకు వచ్చిన అన్ని సర్వేలు, 'ఫిర్ ఏక బార్ మోదీ సర్కార్' అనే నినదిస్తున్నాయి. సంఖ్య విషయంలో కొంత తేడాలున్నా, కేంద్రంలో బీజేపీ హ్యాట్రిక్ ఖాయమనే నిర్ణయం జరిగిపోయిందనే విశ్లేషకులు అంటున్నారు. మరోవంక కాంగ్రెస్ పార్టీకి వరసగా మూడవసారి ఓటమితో పాటుగా సీట్ల సంఖ్య ఇంకా తగ్గి చివరకు ప్రాంతీయ పార్టీల స్థాయికి చేరినా ఆశ్చర్యపోనవసరం లేదని విశ్లేషకులు అంటున్నారు.

**భావ దారిద్ర్యం... భాషా దారిద్ర్యం**

ఏదో విధంగా బీజేపీ, ఎన్డీఏ సంఖ్యా బలాన్ని తగ్గించేందుకు, తద్వారా తమ ఉనికిని కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కొత్త ఎత్తులు వేస్తోంది. అందులో భాగంగానే, కాంగ్రెస్ పార్టీ గత వారంలో 2024 సార్వత్రిక ప్రణాళికను విడుదల చేసింది. ఓట్ల కోసం వరాల జల్లు కురిపించింది. కురువృద్ధ పార్టీకి ఇవే తొలి ఎన్నికలు అన్నట్లుగా, ఒక్క అవకాశం ఇస్తే అద్భుతాలుచేసి చూపిస్తామని చిటికెల పందిళ్లు వేసింది. దేశానికి స్వాతంత్రం సిద్ధించిన నాటి నుంచి, 75 ఏళ్లలో అత్యధిక కాలం కాంగ్రెస్ పార్టీనే దేశాన్ని పాలించింది. అందులోనూ, మూడువంతులకు పైబడిన కాలాన్ని, గాంధీ కుటుంబం ఒక్కటే పాలించింది. ఈ మొత్తంకాలంలో పంచాయతీ మొదలు పార్లమెంట్ వరకు ప్రతి ఎన్నికకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలను ప్రకటిస్తూనే ఉంది. హామీలను కురిపిస్తూనే వుంది. ముఖ్యంగా,



# ...యా ఎత్తేసింది!

పేదరిక నిర్మూలన, పేద ప్రజల ఉద్ధరణ, బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి, మైనారిటీ సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు కొత్త కొత్త పథకాలను ప్రకటిస్తూ వచ్చింది. పథకాలను ఎరగా వేసి పేద ప్రజల ఓట్లతో అధికారాన్ని హస్తగతం చేసుకుంటూ వచ్చింది.

అదే క్రమంలో 1971లో ఇందిరా గాంధీ 'గరీబీ హఠావో.. దేశ్ కో బచావో' నినాదంతో ఎన్నికలలో గెలిచి అందలం ఎక్కారు. ఆ ఐదేళ్లలోనే కాదు, తదనంతర కాలంలో ఇంచుమించుగా ఓ 30 ఏళ్లకు పైగానే కాంగ్రెస్ ప్రభుత్వాలు దేశాన్ని పాలించాయి. అయినా, కాంగ్రెస్ ప్రభుత్వాల సుదీర్ఘ పాలనలో పేదరికం పెరిగింది కానీ, తగ్గింది లేదు. నిజానికి స్వతంత్ర భారతదేశ చరిత్రలో పేదరికం దిగివచ్చింది అంటే, అది గత పదేళ్ల బీజేపీ పాలనలోనే.. అవును.. ఈ పదేళ్లలో ఇంచుమించుగా 25 కోట్ల మందికి పైగా భారతీయులు బహుముఖ పేదరికం నుంచి విముక్తి పొందారు.

కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్న 50 ఏళ్ల పైబడిన కాలంలో ఇచ్చిన హామీల్లో సగం అమలు చేసినా, దేశ పరిస్థితే కాదు కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఇంత అధ్వానంగా ఉండేది కాదు. అలాగే, కాంగ్రెస్ పార్టీ సక్రమంగా ఇచ్చిన హామీలను అమలుచేసి ఉంటే, ప్రాంతీయ, కుటుంబ పార్టీలు కుక్క గొడుగుల్లా పుట్టుకొచ్చేవే కాదు. అలాగే, ఈరోజున కాంగ్రెస్ పార్టీ కనీసం ప్రతిపక్ష హోదాకు అయినా నోచుకోని దౌర్భాగ్య స్థితి వచ్చేది కాదు. కాంగ్రెస్ గతాన్ని వదిలేసి, ఇంతవరకు అధికారం వాసనే తెలియని, పార్టీ అన్నట్లుగా, ఒక్క ఛాన్స్ ఇస్తే అద్భుతాలు సృష్టిస్తామని నమ్మ పలుకుతోంది.

ఇప్పుడు కూడా హస్తం పార్టీ, 'న్యాయ పత్రం' పేరిట విడుదల చేసిన మేనిఫెస్టో మేడిపండులా నిగనిగలాడుతున్నా, లోపల భావ దారిద్ర్యం, భాషా దారిద్ర్యం పోటాపోటీగా పరుగులు తీస్తున్నాయని సీనియర్ పాత్రికేయులు, రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. భూమి తనచుట్టూ తానూ తిరుగుతూ సూర్యుని చుట్టూ తిరుగుతున్నట్లు, తన చుట్టూ తాను తిరుగుతూ, రాహుల్ చుట్టూ తిరుగుతున్న హస్తం పార్టీ మేనిఫెస్టో, ఆయన అపరిపక్వ, అనాలోచిత ఆలోచనలకు అద్దం పడుతోందనే భావన/భయం పార్టీ వర్గాల్లో వినవస్తోంది.. ఎక్కడివో ఫోటోలు తెచ్చి పెట్టుకోవడమే కాక, భాషను, భావాలను కూడా ఎరువు తెచ్చుకున్న కాంగ్రెస్ మేనిఫెస్టోలో భావ దారిద్ర్యం, భాషా దారిద్ర్యం ఒకదానితో ఒకటి పోటీపడినట్లుందని అంటున్నారు.

నిజానికి కాంగ్రెస్ మేనిఫెస్టోలో కొత్త విషయం ఏమైనా ఉందా అని తరచి చూస్తే, ఏమీ కనిపించదు. అవే గ్యారెంటీలు, అవే పథకాలు, అవే ఉచితాలు, అవే హామీలు. కర్ణాటక, తెలంగాణా అసెంబ్లీ ఎన్నికల్లో గట్టెక్కించిన గ్యారెంటీలనే తిరగేసి, మరగేసి మళ్లీ వండి వడ్డించారు. యువకులు, మహిళలు, రైతులు, శ్రామికులు, అల్పసంఖ్యాక వర్గాలకు




న్యాయం చేకూరుస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టో హామీఇచ్చింది. అందులో కొత్తదనం లేకపోగా, 'హస్తలాఘవం' కళ కొంచెం చాలా ఎక్కువగా ఉట్టిపడుతోందని సీనియర్ పాత్రికేయులు, రాజకీయ పండితులు విశ్లేషించారు. నిజానికి, రేపటి ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ లేదా కాంగ్రెస్ సారథ్యంలోని 'ఇండీ' కూటమి అధికారంలోకి వస్తుందనే విశ్వాసం ఎవరికీ లేదు. అలాగే, 'ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్' అనే విషయంలోనూ ఎవరికీ ఎలాంటి అనుమానం లేదు. ఎటొచ్చి 'ఇస్ బార్.. చార్ సౌ పార్...' సాధ్యాసాధ్యాల విషయంలోనే, ఇటు మీడియాలో అటు, రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల కార్యక్రమాన్ని మొదటి నుంచి చివరివరకు ఆసక్తిగా చూసిన సీనియర్ జర్నలిస్ట్, పొలిటికల్ కాలమిస్ట్ తవ్లీన్ సింగ్, 'ఆ వీక్షణం మహా దుర్భరం' (It made for dismal watching) అని వ్యాఖ్యానిచ్చారు. అలాగే, కురువృద్ధ కాంగ్రెస్ నాయకుల ముఖాలలో ఓటమి, బలహీనత కనిపించాయని అన్నారు. ఆ సందర్భంగా కురువృద్ధ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన వాగ్దానాలు, నేరుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎన్నికల ప్రసంగాల నుంచి ఎత్తుకొచ్చినట్లున్నాయని కూడా ఆమె ఒక పత్రికకు రాసిన వ్యాసంలో విమర్శించారు. ప్రధానమంత్రి ప్రసంగాలలోని పదాలను సైతం మక్కికి మక్కి పట్టుకోచ్చుకోవడం తనను ఆశ్చర్య పరిచిందని తవ్లీన్ సింగ్ వ్యాసంలో పేర్కొన్నారు. ఉదాహరణకు ప్రధాని మోదీ చాలా కాలంగా తమ ఎన్నికల ప్రసంగాలలో, మోదీకా భరోసా.. మోదీ గ్యారెంటీ అనే పదాన్ని వాడుతున్నారు. అదే పదాన్ని కాంగ్రెస్ నాయకులు ఏకరువు పెట్టడం విస్మయ పరిచిందని ఆమె పేర్కొనారు. అన్నిటినీ మించి, కాంగ్రెస్ 'న్యాయపత్రం'లో పొందుపరిచిన అంశాలు భాషా దారిద్ర్యంతో పాటు భావ దారిద్ర్యానికి అద్దంపడుతోందనే అర్థంవచ్చే రీతిలో తవ్లీన్‌సింగ్, భాషతో పాటుగా భావాలను కూడా కాంగ్రెస్‌పార్టీ మోదీ ప్రసంగాల నుంచి కాపీ కొట్టిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎన్నికల ప్రక్రియ ప్రారంభానికి ముందు నుంచి, తమ దృష్టిలో, 'యువత, మహిళా, రైతు, పేదలు' అనే నాలుగే కులాలే ఉన్నాయని చెపుతున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తమ ప్రసంగంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోకు.. యువత, మహిళ, రైతు, పేదలు నాలుగు స్తంభాలని పేర్కొన్నారు. అందుకే ఇలా ఆలోచనలు భావాలు, పదాలు చివరకు ఫోటోలును కూడా ఎరువు తెచ్చుకునే దౌర్భాగ్య పరిస్థితి, ఏమిటని, కాంగ్రెస్ పార్టీలో ఇంతటి భావ దారిద్ర్యం.. ఏమిటని కాంగ్రెస్ నాయకులు, అభిమానులు సైతం విచారం వ్యక్తపరుస్తున్నారు. ఇక్కడ కొసమెరుపు, ఖర్గే ఉపన్యాసానికి చప్పట్లు కరువయ్యాయి. చివరకు ఆయన, 'చప్పట్లు కొట్టడం మర్చిపోయారు'.. అని గుర్తు చేయవలసి వచ్చింది. సో .. ఈ పరిస్థితులను గమనిస్తే.. హస్తం పార్టీ చేతులు ఎత్తేసిందనే అభిప్రాయమే వ్యక్తమవుతోంది. ★

అరుణ




తెలుగమ్మాయి అంజలి 2006లో శివ నాగేశ్వరరావు దర్శకత్వం వహించిన 'ఫోటో' మూవీతో కథానాయికగా తెలుగు చిత్రసీమలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత గీత రచయిత కులశేఖర్ దర్శకత్వం వహించిన 'ప్రేమలేఖ రాశా' మూవీలో నటించింది. ఆపైన తమిళ చిత్రసీమకు వెళ్లి తన అదృష్టం పరీక్షించు కుంది. తిరిగి కొన్నేళ్లకు 'సీతమ్మవాకిట్లో సిరిమల్లెచెట్టు'లో వెంకటేశ్ సరసన నటించి చక్కని గుర్తింపు తెచ్చుకుంది. అప్పటి నుండి అడపాదడపా తెలుగు సినిమాలు చేస్తూనే ఉంది. అంజలి ద్విపాత్రాభినయం చేసిన 'గీతాంజలి' సినిమా 2014లో విడుదలైంది. ఇప్పుడు దానికి సీక్వెల్ గా 'గీతాంజలి మళ్లీ వచ్చింది' సినిమా రూపుదిద్దుకుంది. ఇది అంజలికి 50వ చిత్రం కావడం విశేషం.




# టైమ్ పాస్ కోసం

'గీతాంజలి' అప్పట్లో ప్రేక్షకులను బాగానే అలరించింది. తన చెల్లి గీతాంజలి ద్వారా తనకు జరిగిన అన్యాయానికి ప్రతీకరం తీర్చుకునే పుష్పాంజలి కథతో అప్పట్లో 'గీతాంజలి' తీశారు. ఇప్పుడీ సీక్వెల్‌ను తన తండ్రిని హత్య చేసిన గీతాంజలిపై ప్రతీకారం తీర్చుకునే కొడుకు కథగా మలిచారు. సో... 'గీతాంజలి' కథకు ఇది కొనసా గింపు. కథ విషయానికి వస్తే... 'గీతాంజలి' మూవీతో విజయాన్ని అందుకున్న శ్రీను (శ్రీనివాసరెడ్డి) ఆ తర్వాత వరుసగా మూడు ఫ్లాప్స్ ఇచ్చి అవకాశాల కోసం ఎదురుచూస్తుంటాడు. రైటర్స్ అయిన అతని స్నేహితులు ఆత్రేయ (సత్యం రాజేశ్), ఆరుద్ర (షకలక శంకర్)లదీ అదే పరిస్థితి. తినడానికి డబ్బులు లేకపో వడంతో, నటుడు కావాలని కలలు కంటున్న వైజాగ్‌లోని తమ స్నేహితుడు అయాన్ (సత్య) నుండి డబ్బులు గుంజుతూ ఉంటారు. వీళ్లను నమ్మి, కాబోయే మావగారితో తాను హీరో అయ్యి కనిపిస్తానని శపథం చేసి హైదరాబాద్ వచ్చేస్తాడు అయాన్. తీరా ఇక్కడి వచ్చాక స్నేహితులు తనని మోసం చేశారని తెలుస్తుంది. సినిమా అవకాశాలు రాక ఇక ఎవరి స్వస్థలానికి వారు వెళ్లిపోదాం అనుకుంటున్న టైమ్‌లో వారికి ఊటీ నుండి ఫోన్ వస్తుంది. విష్ణు (రాహుల్ మాధవ్) అనే ఎన్.ఆర్.ఐ. వాళ్లతో ఓ సినిమా తీయాలని అనుకుంటాడు. కథను అతనే ఇచ్చి, హీరోయిన్‌గా అక్కడే కాఫీ షాప్ రన్ చేస్తున్న గీతాంజలి (అంజలి)ని పెట్టుకోమని చెబుతాడు. శ్రీనుకు గతంలోనే పరిచయం ఉండ టంతో వారి మాట కాదనలేక గీతాంజలి అంగీకరి స్తుంది. అయితే విష్ణు ఊటీ శివార్లలో ఉన్న సంగీత్ మహల్‌లోనే షూటింగ్ చేయాలనే షరతు పెడతాడు. అందులో దెయ్యాలు ఉంటాయని, అక్కడికి వెళ్లిన వారు తిరిగి రాలేదని ఊటీలో చెప్పుకుంటారు. సినిమా ఛాన్స్ మిస్ చేసుకోవడం ఇష్టంలేక సంగీత్ మహల్‌లోకి వెళ్లిన అంజలి అండ్ శ్రీను బృందం ప్రాణాలతో బయటపడిందా? వీళ్లను అక్కడకు పంపడం వెనుక విష్ణు మోటివ్ ఏమిటీ? అనేదే ఈ సినిమా.

'గీతాంజలి' సినిమా వచ్చి పదేళ్లు కావడంతో మొదటి భాగంలోని సన్ని వేశాలను టైటిల్స్ పడుతున్నప్పుడే చకచకా చూపించారు. ఒకవేళ దానిని చూడక పోయినా ఈ సినిమా ప్రేక్షకులకు అర్థమౌతుంది. ఇదీ రివెంజ్ డ్రామానే! కాకపోతే విలన్ కొడుకువైపు నుండి జరిగే రివెంజ్. మొదటి భాగంలానే దీనిని సినిమా నేపథ్యంలో తీశారు. ప్రథమార్ధం సాదా సీదాగా సాగినా... ద్వితీయా ర్థంలో అసలు కథ మొదలై ఆసక్తికరంగా నడిచింది. ముఖ్యంగా దెయ్యాలను మెథడ్ యాక్టింగ్ ఆర్టిస్టులుగా నటీనటులు నమ్మడం వాళ్లతో చాలా క్యాజువల్ గా సంభాషించడం థియేటర్‌లో నవ్వులపువ్వులు పూయిస్తుంది. ఇటీవల ప్రతి నాయకుడిగా నటిస్తున్న సునీల్ మళ్లీ ఒక్కసారి తనలోని పాత హాస్యనటుడిని బయటకు తీసుకొచ్చాడు. సినిమాటోగ్రాఫర్ 'కిల్లర్' నానిగా అలరించాడు. అలానే సత్య సినిమా ప్రారంభం నుండి ముగింపు వరకూ తనదైన మార్క్ పంచ్ డైలాగ్స్‌తో ఆకట్టుకున్నాడు. అతని పాత్రకే అని కాకుండా ప్రతి పాత్రకు భాను భోగవరపు, నందు సవారిగాన చక్కని మాటలు రాశారు. 'గీతాంజలి' సినిమా మొత్తం అంజలి చుట్టూనే తిరుగుతుంది. కానీ 'గీతాంజలి మళ్లీ వచ్చింది'లో ఆమెది ఒక కీలక పాత్ర తప్పితే... పూర్తి స్థాయిలో ఆమె సినిమా అని చెప్పుకోలేం. అయితే క్లయిమాక్స్ ఆమె మీదనే సాగు తుంది. ఎంత లాజిక్‌ను పట్టించుకోక పోయినా... కొన్ని సన్నివేశాలను దర్శకుడు శివ తుర్లపాటి టేకిట్ ఫర్ గ్రాంటెడ్‌గా తీసేశాడనిపిస్తుంది. మరీ ముఖ్యంగా గీతాంజలితో లివ్ ఇన్ రిలేషన్‌లో ఉన్న పాత్రధారి హత్యకు గురై మాయమైతే ఆమె దానిని విస్మరించడం సమంజసంగా అనిపించదు. ఒకవేళ ఆ సన్నివేశా లను చిత్రీకరించి, నిడివి దృష్ట్యా ఎడిట్ చేశారేమో తెలియదు. అలాంటి స్కిప్పింగ్ సీన్స్ చాలానే ఉన్నాయి. ద్వితీయార్థంలో ఫిల్మ్ మేకింగ్ సమయంలో దెయ్యాలకు, ఆర్టిస్టులకు మధ్య వచ్చే సీన్స్ మీద పెట్టిన శ్రద్ధ పూర్తిస్థాయిలో కథను బలంగా తయారు చేసుకోవడం మీద పెట్టలేదనిపిస్తుంది. ఈ కథలో అంజలికి గొప్ప ప్రాధాన్యం లేకపోయినా... ఆమె కెరీర్‌లో ఇది యాభైవ చిత్రం కావడంతో ఆమె మీద ఓ ప్రత్యేక గీతాన్ని చిత్రీకరించి, సంతృప్తి పరిచారు.

నటీనటుల విషయానికి వస్తే సత్య అందరికంటే ఎక్కువ మార్కులు స్కోర్ చేశాడు. అంజలి తనదైన శైలిలో నటించింది. ఆమె నటించిన తొలి చిత్రం 'ఫోటో' సైతం హారర్ మూవీనే. ఇప్పుడీ 50వ చిత్రం కూడా అదే కావడం విశేషం. ఈ మధ్యలోనూ అంజలి ఆరేడు హారర్ చిత్రాలలో కీలక పాత్రలు పోషించింది. ఈ మూవీలో శ్రీనివాసరెడ్డి, 'సత్యం' రాజేశ్, షకలక శంకర్, అలీ, రవిశంకర్, ప్రియ, శ్రీకాంత్ అయ్యంగార్, రావు రమేశ్, ముక్కు అవినాశ్, రవికృష్ణ, వడ్లమాని శ్రీనివాస్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. మలయాళ నటుడు రాహుల్ మాధవ్ విలన్‌గా ఈ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చాడు. బిగ్ బాస్ ఫేమ్ సిరి హన్మంతు ఓ పాటలో మెరిసింది. దిల్ రాజు, బీవీయస్ రవి, నిర్మాత ఎంవీవీ సత్యనారాయణ తదితరులు గెస్ట్ అప్పీయరెన్స్ ఇచ్చారు. శేషం ఏమంటే... ఇదే యేడాది నటి అంజలి మరో రెండు తెలుగు సినిమాలతో జనం ముందుకు రాబోతోంది. అందులో ఒకటి 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' కాగా రెండోది ఎస్.శంకర్ డైరెక్ట్ చేస్తున్న రామ్ చరణ్ మూవీ 'గేమ్ ఛేంజర్'. ఈ రెండు సినిమాల్లోనూ పూర్తి భిన్నమైన పాత్రలను అంజలి చేస్తోంది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్


యత్రయత్ర రఘునాథ కీర్తనం
తత్రతత్ర కృతమస్తకాంజలిం
బాష్పవారి పరిపూర్ణ లోచనం
మారుతిం నమత రాక్షసాంతకం
అయోధ్యలో భవ్యమైన రామ మందిరం
నిర్మాణమైన తరువాత
తొలిసారిగా హనుమాన్ జయంతి ఉత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా
మెదక్ పార్లమెంట్
నియోజకవర్గ ప్రజలకు
హనుమాన్ జయంతి
శుభాకాంక్షలు...
ఫిర్ ఏక్‌బార్ మోది సర్కార్
అబ్ కి బార్ చార్‌సౌ పార్
కమలం గుర్తుకే ఓటేద్దాం!
మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ
అభివృద్ధికి పాటుపడుదాం...!
పోలింగ్ తేది: 13-05-2024
మాధవనేని రఘునందన్ రావు
మెదక్ లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి

# విశ్వవ్యాప్తంగా డా. అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలు



**విజయవాడ:** డా. అంబేడ్కర్ జయంతి192 దేశాల్లో జరుగుతున్నాయని కొత్తపల్లి మోహనరావు తెలిపారు. నూతక్కి గ్రామంలో డా బి ఆర్ అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న జరిగిన అంబేడ్కర్ జయంతి సభకు అధ్యక్షత వహించి ప్రసంగించారు. అంబేడ్కర్ జీవితంలోని ముఖ్య సంఘట నలను న్యాయవాది పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పసల పొన్నారావు వివరించారు. నూతక్కి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అంబేడ్కర్ గొప్ప నాయకుడని మొదటగా ప్రజలకు పరిచయం చేసిన మహానుభావుడు సాహూ మహరాజ్ అని తెలిపారు. ఇంద్రధనస్సులో రంగులు అన్నీ కలసి ఉన్నట్లు మనమందరం కలసి ఉండాలని విభాగ్‌సంఘచాలక్ కొనేరు దుర్గాప్రసాద్ కోరారు. కార్యక్రమంలో నూతక్కి మాధవి, తదితరులు పాల్గొన్నారు

# పిండ మార్పిడి ద్వారా దేశంలో తొలి పుంగనూరు ఆవుదూడ జననం

**రైల్వేకోడూరు:** రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న పిండ మార్పిడి విధానంలో ప్రత్యేక శిక్షణ పొందిన డాక్టర్ వై ప్రతాప్ రైల్వేకోడూరు మండలం శెట్టిగుంట గ్రామంలో హరి అనే రైతుకు చెందిన నాటు ఆవులో పుంగనూరు జాతిపిండాన్ని శెట్టిగుంట పశువైద్యశాలలో ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ పిండ మార్పిడి విధానంలో నిర్ణీత సమయంలో గన్ లోడింగ్ కి పశుమిత్ర సాంబశివరావు సహకరించారు. 2023 నవంబర్ 17వ తేదీన పుంగనూరు జాతి దూడ జన్మించింది. ఘనీకృత పిండ మార్పిడి ద్వారా పుంగనూరు జాతి దూడ జన్మించడం దేశంలోనే మొట్టమొదటిసారి. ఈ సందర్భంగా ఏప్రిల్ 9న రైల్వేకోడూరులో ఆర్.ఎస్.ఎస్. నిర్వహించిన ఉగాది ఉత్సవంలో శెట్టిగుంట పశువైద్యాధికారి డా॥ వై.ప్రతాప్‌ను సన్మానించారు.



# సామాజిక సమరసతా వేదిక ఆధ్వర్యంలో సత్కారాలు



**పాలమూరు :** ఏప్రిల్ 14న డా॥ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా సామాజిక సమరసతా వేదిక ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవ లందిస్తున్నవారిని సన్మానించారు. పాలమూర్ రామకృష్ణ సేవా సమితిలో అంబేడ్కర్ జయంతి ఉత్సవం జరిగింది. వేదిక ప్రధాన కార్యదర్శులు విజయ్‌రెడ్డి, డా॥జి.శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేడ్కర్ ఔన్నత్యాన్ని వివరించారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అందరూ కృషి చేయాలని కోరారు. విద్య, వైద్యం, సాహిత్యం, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో సేవ లందిస్తున్న డా॥ లావణ్య, ధనలక్ష్మి, సులోచన, వనజ, మాధవి, సుజాత, రాము, నార్యానాయక్, శ్రీనివాస్ నాయక్‌లకు పురస్కారం అందించారు.

# కరినగర్‌లో ఉగాది ఉత్సవం





**కరినగర్ :** ఆర్‌ఎస్‌ఎస్ కరినగర్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 9న ఉగాది ఉత్సవం జరిగింది. పట్టణంలోని రెవెన్యూ క్లబ్‌లో ఏర్పాటుచేసిన ఉగాది ఉత్సవ వేడుకల కార్యక్రమంలో ముందుగా గర్రెపల్లి మహేశ్వరశర్మ పంచాంగ శ్రవణం చేశారు. కార్యక్రమ ముఖ్యఅతిథిగా శ్రీనిధి చిట్‌ఫండ్ మేనేజింగ్ డైరెక్టర్ హనుమండ్ల పాల్గొన్నారు. ముఖ్య వక్త ఆర్.ఎస్.ఎస్. తెలంగాణ ప్రాంత కార్యవాహ కాచం రమేష్ పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ఉగాదిలో ఉగ అంటే నక్షత్ర గమనమని, సృష్టి ఆరంభమైన దినమే ఉగాది అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమణాచారి, బాలరాజు, హనుమండ్ల శ్రీనివాస్, దక్షిణామూర్తి, భానుజి, శంకరయ్య తదితరులు పాల్గొ న్నారు. ఏడుమందలమంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# భారతీయత మీద దుష్ప్రచారాన్ని అడ్డుకోవాలి!

## రాజమహేంద్రవరంలో ప్రజ్ఞాప్రవాహ సంయోజకులు నందకుమార్

'యుద్ధం, ఆయుధ ప్రయోగం ద్వారా ఏదైనా ఒక సమాజాన్ని కొంతవరకు ప్రభావితం చేయవచ్చు. కొద్దిమందిని నిర్మూలించవచ్చు. కాని ఏదైనా ఒక జాతిని లేక సమాజాన్ని కొన్ని వ్యతిరేక కథనాల ద్వారా వారి బుర్రల్లో విషాన్ని, విద్వేషాన్ని నింపి... ఆ జాతి మొత్తాన్ని విచ్ఛిన్నం చేయవచ్చు. ఆ సమాజాన్ని నిర్వీర్యం చేయవచ్చు. ఆత్మ విస్మృతికి లోనైన ఆ సమాజం తరతరాలపాటు భావదాస్యంలో కొట్టుమిట్టాడుతుంది' అని ప్రజ్ఞాప్రవాహ అఖిల భారత సంయోజకులు నందకుమార్ పేర్కొన్నారు. ఏప్రిల్ 11, 2024న సమాలోచన రాజమహేంద్ర వరం శాఖ ఆధ్వర్యంలో ప్రమాదకర భారత వ్యతిరేక కథనాలు – వాటిని తిప్పికొట్టడంలో మేధావుల పాత్ర (Dangerous anti India narratives role of intalectuals to counter it) అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన పాల్గొన్నారు. వివిధ వర్గాలకు చెందిన ఆలోచనపరులు, విద్యావంతుల సమావేశంలో ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. సమాజానికి పట్టిన ఈ దుస్థితి నుంచి బయటపడి, సమాజాన్ని రక్షించుకోవడం, జాతి వ్యతిరేక కథనాలను తిప్పికొట్టడం, జాతి జనులలో ఆత్మవిశ్వాసం నింపే కథనాలను ప్రచారం చేసే పని ఆ సమాజం లోని మేధావులు, ఆలోచనపరుల బాధ్యతని ఆయన గుర్తు చేశారు. ఆలోచనపరులు, ఉపాధ్యాయులు, ముఖ్య వర్గాలవారు అధ్యయనశీలురై జాతి వ్యతిరేక కథనాలను తిప్పికొట్టి, జాతిజనులలో ఆత్మవిశ్వాసం నింపే కథనాలను ప్రచారం చేసే కార్యక్రమంలో తగిన పాత్ర పోషించాలని కోరారు.

దేశంలోని వివిధ ప్రాంతాల్లో వివిధ సంస్థలు, వేదికలు దేశ వ్యతిరేక కథనాలను గుర్తించి వాటిని తిప్పికొట్టి, దేశ అనుకూల కథనాలను వ్యాప్తి చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 'సమాలోచన', తెలంగాణలో 'ప్రజ్ఞాభారతి' ఆ పని చేస్తున్నాయని అఖిల భారత స్థాయిలో అటువంటి వేదికలన్నింటినీ ప్రజ్ఞాప్రవాహ పేరుతో సమన్వయం చేస్తున్నట్లు నందకుమార్ తెలిపారు. మేధావులు సమాజంలోని వివిధ వర్గాల్లో దేశభక్తి పూరితమైన ఆలోచనలు ప్రచారం చేయాలని కోరారు. విద్యావంతులు వివిధ విషయాలపై తగిన అధ్యయనం చేయాలని తద్వారా దేశ వ్యతిరేక కథనాలను గుర్తించి తిప్పికొట్టి రాష్ట్రానుకూల కథనాలను వ్యాప్తి చేయగలరని నందకుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ రోజు మన దేశంలో దేశ సమగ్రతను విచ్ఛిన్నం చేసే శక్తులకు, దేశభక్తులకు మధ్య మేధోపరమైన పోరాటం జరుగుతోందని, విద్యా వంతులు దేశ సమగ్రత పరిరక్షణలో తగిన పాత్ర పోషించాలని నందకుమార్ కోరారు. న్యూఢిల్లీలో జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం నుండి హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వరకు దేశంలోని ఉన్నత విద్యాసంస్థలు దేశ వ్యతిరేక శక్తుల అడ్డాగా మారడాన్ని ఆయన గుర్తుచేశారు.

'ఆంగ్లేయులు ఆసియాటిక్ సొసైటీ స్థాపించి భారతీయ భాషల్లో సాహిత్యంపై లోతుగా పరిశోధన చేశారు. తరువాత కాలంలో సంస్కృతంలోని భారతీయ వాఙ్మయాన్ని ఆంగ్లంలోకి అనువదించారు. భారతదేశాన్ని సుదీర్ఘకాలం పరిపాలించేందుకు అనువుగా భారతీయ సమాజంలో అనేక అపోహలను, కల్పనలను ప్రవేశపెట్టారు. ఆర్యద్రావిడ సిద్ధాంతం ఆ కోవకు చెందినదే. దీనికి ఏ విధమైన శాస్త్రీయ ఆధారాలు లేకపోయినా ఈనాటికి సమాజంలో విభజనకు కారణమవుతోంది' అని ఆయన చెప్పారు.

'డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చెప్పినట్లుగా సంస్కృతం భారతీయ మేధోసంపత్తికి తాళం (Key) చెవి వంటిది. పండిట్ నెహ్రూ సంస్కృతాన్ని మృతభాషగా చెప్పేవారు. మనం అంతా సంస్కృతం నేర్చుకోవటం ద్వారా మనదైన ప్రాచీన వాఙ్మయాన్ని అధ్యయనం చేయవచ్చు. యోగి అరవిందులు సనాతన ధర్మాన్ని మన జాతీయతగా చెప్పారు. నిరంతర అధ్యయన శీలురుగా ఉంటూ సకారాత్మక కథనాలను సమాజం లోకి తీసుకువెళ్లటం ద్వారా దేశ విచ్ఛిన్నకర శక్తుల పన్నాగాలను తిప్పికొట్టాలి' అని ఆయన పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో "సమాలోచన" రాజ మహేంద్రవరం శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ మట్టారెడ్డి, కార్యదర్శి సనత్‌కుమార్, సమాలోచన ఆంధ్రప్రదేశ్ సంయోజకులు గిరిధర్ మామిడి తదితరులు పాల్గొన్నారు.

"సమాలోచన ఆంధ్రప్రదేశ్" పేరుతో ఒక యూ ట్యూబ్ ఛానల్‌ను నందకుమార్ ప్రారంభించారు.

– వి.వి. సుబ్బారావు





తెలుసుకుందాం

## ఉమామహేశ్వరాలయం యాగంటి



ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల జిల్లా యాగంటిలో కొలువుదీరిన ప్రముఖ శైవ క్షేత్రమిది. పోతులూరి వీరబ్రహ్మం గారు నివసించిన బనగానపల్లికి సమీపంలో ఉంటుంది. ఇక్కడ ప్రతిష్ఠించిన నంది విగ్రహానికి ‘యాగంటి బసవన్న’ అని పేరు. ఈ విగ్రహం ప్రతి 20 ఏళ్లకు ఒక అంగుళం పెరుగుతోందని పురావస్తు శాఖ ధృవీకరించింది. ఈ ఆలయాన్ని 15వ శతాబ్దంలో సంగమ వంశానికి చెందిన హరిహర బుక్కరాయలు నిర్మించారు.

## కథ | నిజాయితీపరుడు



మగధ రాజ్యాన్ని రాజనందుడు అనే రాజు పాలిస్తుండేవారు. ఆయన నిస్వార్థపరుడు. బంధు ప్రీతి, తరతమ భేదాలు లేకుండా అందరినీ సమానంగా చూస్తూ మంచి పరిపాలకుడిగా పేరు తెచ్చుకున్నాడు.

ఆ రాజ్యంలో కోశాధికారిగా పనిచేస్తున్న సుషేణుడు పదవీ విరమణ చేశాడు. ఆ స్థానాన్ని భర్తీ చేసే బాధ్యతను మహామంత్రికి అప్పగించాడు రాజనందుడు.

కోశాధికారి పదవికి తగిన అభ్యర్థి కోసం మహామంత్రి రాజ్యంలో దండోరా వేయించాడు. నిర్ణీత సమయానికి కొందరు వచ్చారు. మహామంత్రి వారి యోగ్యతలను, విద్యలను పరిశీలించి ఆనందుడు, దీప్తుడు అనే ఇద్దరిని అర్హులుగా తేల్చాడు. ఇద్దరూ సమ ఉజ్జీలుగా ఉన్నారు. కోశాధికారి పదవికి కావలసింది ఒక్కరే కాబట్టి వారిద్దరిలో ఒకరిని ఎంపిక చేయటానికి తన ఇంటికి తీసుకెళ్లాడు మహామంత్రి.

వారితో కాసేపు లోకాభిరామాయణం మాట్లాడిన మహామంత్రి.. ఆనందుడిని పక్కకి తీసుకెళ్లి “చూడు మిత్రమా! మీ ఇద్దరిలో నేనెవరిని ఎంపిక చేస్తే వారికే ఈ కొలువు వస్తుంది. కాబట్టి నీవు నాకు వెయ్యి వరహాలు ఇవ్వు” అన్నారు. దానికి ఆనందుడు “మహామంత్రి! నాకు కొంత వ్యవధి ఇవ్వండి. మీరు కోరిన వెయ్యి వరహాలు ఇవ్వటమే కాకుండా కోశాగారం నుంచి మీరు

## పద్యం



**మిరెము గింజ చూడ మీద నల్లగనుండు**
**కొరికి చూడ లోనచురుక్కుమనును**
**సజ్జనులగువారి సార మిట్లుండురా**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**భావం :** మిరియము గింజ పైకి చూచినచో నల్లగా యున్ననూ, కొరికి చూచినచో కారంగా మంటగా ఉండును. ఆ విధంగానే మంచివాడు పైకి చూచుటకు అలంకారములు లేకపోయిననూ, లోపల హృదయంలో మేధాసంపత్తి నిండి ఉంటుందని భావం.

## శ్లోకం

**సర్వాంగం దుర్జనే విషమ్**
**వృశ్చికస్య విషం పుచ్ఛం**
**మక్షికస్య విషం శిరః**
**తక్షకస్య విషం దంష్ట్రా**
**సర్వాంగం దుర్జనే విషమ్**

**భావం :** తేలుకు తోకలో, దోమకు తలలో, పాముకు కోరల్లో విషం ఉంటుంది. దుర్జనుడికి మాత్రం శరీరమంతా విషమే. అతను విష ప్రాణుల కంటే ప్రమాదకారి అని భావం.

## జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| నేత చట్రం | కేసిమిర్ ఫంక్ |
| సబ్ మరైన్ | ఆర్. ఆర్క్ రైట్ |
| టైప్ రైటర్ | రూడోల్ఫ్ డీసెల్ |
| డీసెల్ ఇంజన్ | డేవిడ్ బుష్నెల్ |
| విటమినులు | డబ్ల్యు.ఎ.బర్ట్ |

సమాధానాలు : నేత చట్రం – ఆర్.ఆర్క్ రైట్, సబ్ మరైన్–డేవిడ్ బుష్నెల్, టైప్ రైటర్–డబ్ల్యు.ఎ.బర్ట్, డీసెల్ ఇంజన్–రూడోల్ఫ్ డీసెల్, విటమినులు–కేసిమిర్ ఫంక్.

నిర్వహణ : నయనశ్రీ

## భారత స్వాతంత్ర్య సమరయోధులు



### వెంకటరామ రామలింగం పిళ్లై

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. 1888 అక్టోబర్ 19న తమిళనాడులో జన్మించారు. స్వాతంత్ర్యం గురించిన కవితలు రాసి గుర్తింపు పొందారు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. సంవత్సరం పాటు జైలుకు కూడా వెళ్లారు. 1971లో భారత ప్రభుత్వం నుండి పద్మభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. 1972, ఆగస్ట్ 24న మరణించారు.



ఎప్పుడు డబ్బు తీసుకున్నా వాటిని లెక్కల్లో చూపించకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటాను, కాబట్టి ఈ కొలువు మీరు నాకే ఇవ్వండి” అని కోరాడు. ఆ తర్వాత దీప్తుడి వద్దకు వెళ్లి ఇదే విషయం చెప్పాడు మహామంత్రి. దానికి దీప్తుడు ‘నీకు లంచాలు, కానుకలు ఇచ్చి పదవి పొందే వాడిని కాదు. ఎప్పటికైనా స్వశక్తితో, తెలివి తేటలతో, నైపుణ్యంతో పదవిని పొందుతాను. అంతేగాని ఇలాంటి అడ్డదారులు తొక్కను. ఇంకో విషయం, నేను ఈ కొలువులో చేరితే నీలాంటి వారిని మహారాజుకి పట్టిస్తాను’ అని నిర్భయంగా చెప్పాడు.

దానికి మహామంత్రి ‘శభాష్.. మీ ఇద్దరిలో ఎవరు నిజాయితీపరుడో తెలుసుకునేందుకు ఇలా మాట్లాడాను. ఈ ఉద్యోగానికి నువ్వే ఎంపిక య్యావు’ అని చెప్పాడు. ★



## జనరల్ నాలెడ్జ్

1. ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన క్రీడ ఏది?
2. మానవ శరీరంలో అతి పెద్ద అవయవం ఏది?
3. సౌర వ్యవస్థలో అతి చిన్న గ్రహం పేరు ఏమిటి?

జవాబులు : 1. ఫుట్‌బాల్ (సాకర్) 2. చర్మం 3. బుధుడు.

## మెదడుకు మేత



కదలలేదు, కానీ
కావలికి గట్టివాడు..
ఏమిటది?

జవాబు : తాళం

## మంచిమాట

నిరంతర గమనం వలనే సూర్యుడు తేజో సంపన్నుడు అయ్యాడు.. అలాగే నిరంతరం శ్రమిస్తేనే అనుకున్నది సాధించి లక్ష్యాన్ని చేరగలడు.




# వారఫలాలు

22 - 28 ఏప్రిల్, 2024




సింహంభట్ల సుబ్బారావు

6300674054


**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. ముఖ్యమైన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. వివాహ, ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. గతంలో చేజారిన కొన్ని వస్తువులు తిరిగి లభ్యమయ్యే అవకాశం. ఉద్యోగులకు పోస్టులు పెరుగుతాయి. పారిశ్రామిక, రాజకీయవేత్తలు, క్రీడాకారులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. 27,28 తేదీలలో ఖర్చులు అధికం. అనారోగ్యం. దూరప్రయాణాలు. దత్తాత్రేయస్తోత్రాలు పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

ముఖ్యమైన కార్యక్రమాలు సాఫీగా కొనసాగుతాయి. రాబడికి లోటు ఉండదు. కొత్త అగ్రిమెంట్లు చేసుకుంటారు. ఒక సమాచారం మరింత ఉత్సాహాన్నిస్తుంది. వాహనాలు, ఇళ్ల కొనుగోలు యత్నాలు సఫలమవుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. నిరుద్యోగుల దీర్ఘకాలిక నిరీక్షణ ఫలిస్తుంది. కవ్యాపారస్తులకు లాభాలు అందుతాయి. 22,23 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. కుటుంబంలో సమస్యలు. శివాష్టకం పఠించండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

కొన్ని ఇబ్బందులు ఎదురైనా ఆత్మవిశ్వాసంతో అధిగమిస్తారు. ఆదాయం క్రమేపీ మెరుగుపడుతుంది. ముఖ్యమైన కార్యక్రమాలు నిదానంగా పూర్తి చేస్తారు. సమాజసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. విద్యార్థులకు అనుకూల ఫలితాలు రావచ్చు. వ్యాపారులు లాభాలదిశగా కొనసాగుతారు. 24,25 తేదీల్లో బంధువిరోధాలు. తీర్థయాత్రలు. కనకధారా స్తోత్రాలు పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

చేపట్టిన కార్యక్రమాలు విజయవంతంగా సాగుతాయి. స్థిరాస్తి వివాదాలు కొలిక్కి తెచ్చుకుంటారు. వాహనాలు, స్థలాలు కొంటారు. విద్యార్థులకు ఫలితాలు ఊరటనిస్తాయి. నిరుద్యోగులకు లక్ష్యం నెరవేరుతుంది. వ్యాపారులు క్రమేపీ లాభపడతారు. ఉద్యోగులకు గుర్తింపు, ప్రోత్సాహం. రాజకీయవేత్తలు, కళాకారులు, రచయితలకు సత్కారాలు. 25,26 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. బంధువిరోధాలు. దేవీస్తోత్రాలు పఠించండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

ఏ కార్యక్రమం చేపట్టినా ముందుకు సాగదు. కుటుంబ బాధ్యతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. ఆదాయం ఆశించినంతగా లేక అప్పులు చేయాల్సిన పరిస్థితి. ఉద్యోగస్తులకు బాధ్యతలపై నిర్లక్ష్యం కూడదు. రాజకీయ, పారిశ్రామికవేత్తలు, క్రీడాకారులకు సామాన్యంగా ఉంటుంది. 26,27 తేదీలలో శుభవార్తలు. కార్యజయం. విందువినోదాలు. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.. సభలు ,సమా వేశాలలో పాల్గొంటారు. ఆదాయానికి లోటు లేకుండా గడుస్తుంది. వ్యాపారస్తులకు పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగులు మరింత గుర్తింపు పొందుతారు. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, పరిశోధకులు సత్తా చాటుకుంటారు. 24,25 తేదీలలో వృథా ఖర్చులు. శారీరక రుగ్మతలు. శివపంచాక్షరి పఠించండి.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

అనుకున్న కార్యక్రమాలు కొంత జాప్యంతో పూర్తి చేస్తారు. ఆస్తుల వివాదాలు పరిష్కారంలో చొరవ చూపుతారు. రాబడి కొంత పెరిగి అప్పులు సైతం తీరుస్తారు. విద్యార్థుల ప్రతిభ వెలుగులోకి వస్తుంది. పారిశ్రామికవేత్తలు, కళాకారులు విదేశీ పర్యటనలు జరుపుతారు. రచయితలకు శుభవార్తలు. 22,23తేదీల్లో వృథా ఖర్చులు. శారీరక రుగ్మతలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

సమస్యలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. నిరుద్యోగులకు ఉద్యోగలాభం. చిరకాల మిత్రులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. ఆస్తుల వ్యవహారాలు ఎట్టకేలకు కొలిక్కి తెస్తారు. రాజకీయవేత్తలు, కళాకారులు పరిశోధకులకు అనుకూల వాతావరణం. 26,27 తేదీల్లో దూరప్రయాణాలు. బంధువిరోధాలు. ఆంజనేయ దండకం పఠించండి.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

ఆదాయం కొంత తగ్గినా అవసరాలు తీరతాయి. ఆస్తి ఒప్పందాలలో ఆటంకాలు తొలగుతాయి. సేవాభావంతో ముందుకు సాగి అందర్నీ ఆకట్టుకుంటారు. ఉద్యోగులకు సమస్యల నుంచి విముక్తి. రచయితలు, పరిశోధకులు విజయాలు సాధిస్తారు. 25,26 తేదీల్లో అనుకోని ఖర్చులు. స్నేహితులతో విభేదాలు. అంగారక స్తోత్రాలు పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

భూములు, వాహనాలు కొనుగోలు చేస్తారు. ఆదాయం పెరిగి అవసరాలు తీరతాయి. ఆర్థిక పరమైన హామీల విషయంలో తొందరపాటు వద్దు. గృహనిర్మాణాలలో అవాంతరాలు అధిగ మిస్తారు. వంతం. రాజకీయవేత్తలు, పరిశోధకులకు అరుదైన ఆహ్వానాలు అందుతాయి. 22,23 తేదీలలో వృథా ఖర్చులు. శారీరక రుగ్మతలు. ఈశ్వరారాధన మంచిది.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

చేపట్టిన కార్యక్రమాలను కొంత శ్రమానంతరం పూర్తి చేస్తారు. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. వ్యాపారస్తులకు ఈతిబాధలు తొలగుతాయి. ఉద్యోగులు కోరుకున్న విధంగా ప్రమోషన్లు పొందుతారు. రాజకీయవేత్తలు, కళాకారులు, రచయితలకు మరింత గుర్తింపు లభిస్తుంది. 24,25 తేదీలలో దూరప్రయాణాలు. శారీరక రుగ్మతలు. ఆదిత్య హృదయం పఠించండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

ఏ కార్యక్రమం చేపట్టినా విజయమే. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. స్థిరాస్తి వివాదాలు కొలిక్కి వస్తాయి. కొత్త కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వ్యాపారులు లాభాలు అందుకుంటారు. రాజకీయవేత్తలు, కళాకారులు, పరిశోధకులకు మరింత అనుకూల పరిస్థితులు ఉంటాయి. 26,27 తేదీలలో ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబ, ఆరోగ్య సమస్యలు. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

నిర్వహణ : పోపూరి విశ్వనాథ్ 9133197111

# పదరసం-461

## ఆధారాలు

**అడ్డం**

1) కీలకఘట్టం లాంటిది (5)
4) ఈ మధ్యే తిరగబడింది (4)
6) హద్దు, మేర సవ్యంగాలేదు (3)
8) శివుని వాద్యం (4)
11) ఉప్పు,కారం లేని (3)
12) పిల్లలని పెంచుకోవడం (3)
14) చెరువు నిండినపుడు నీళ్ళు పోవడానికి ఉన్న దారి (3)
15) పేరు గొప్ప ....అని సామెత (4)
16) వేసవికాలం వస్తే ఈ ఊరగాయ పెట్టాల్సిందే (4)
17) ఇంట్లో ఊడ్చిన చెత్త, పాచి చెదరిపోయింది (3)
20) వర్షం (2)
22) ఆవు, గేదెలకు పట్టే ఆహారం (3)
24) మ్యాన్మార్‌కు ఉన్న ప్రాచీనమైన పేరు (4)
25) ఎల్లప్పుడూ (4)

**నిలువు**

1) గొడవ (3)
2) ఉబ్బసం, షడ్రుచులలో ఒకటి (3)
3) ఆసక్తి తత్పరత, ధ్యాస (2)
4) పైకెగిరిన తరంగం (2)
5) తామరతంపర లాంటిది (6)
7) స్త్రీ (3)
9) ఎముకలు (3)
10) దీనికిలేని దురద కత్తిపీటకి దేనికి అని సామెత (2)
11) నూనె (3)
13) భాసుడు రచించిన సంస్కృత నాటకంలోని నాయిక పైకొచ్చింది (5)
14) ఇంద్రజాలికులు సాధారణంగా ఈమాట అంటూఉంటారు (5)
15) డోల (3)
18) భగత్ సింగ్, రాజ్‌గురులతో పాటు ప్రాణాన్ని త్యజించిన దేశభక్తుడు (4)
19) వేగం (2)
21) మహాపెద్ద పట్టణం (3)
22) గుడిసె (3)
23) చీకటి (3)

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | 3 | | 4 | | | 5 |
| | | | | 6 | 7 | | | | |
| 8 | 9 | | 10 | | | | 11 | | |
| | | | 12 | 13 | | | | | |
| 14 | | | | | | 15 | | | |
| | | | 16 | | | | | | |
| 17 | | 18 | | | | | | 19 | |
| | | | | 20 | 21 | | 22 | | 23 |
| 24 | | | | | | | | | |
| | | | | 25 | | | | | |

## పదరసం - 460 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అ[1] | మ్మ | క | చె[2] | ల్ల | | ల[3] | ప[4] | లు | వె[5] |
| ర | | | ప్పు | | ప్రా[6] | | లు | | ల్లు |
| కు[7] | బో[8] | రు | డు | | పు[9] | ను[10] | గు | పి[11] | ల్లి |
| | స | | మా[12] | త్ర | | సి | | సి | |
| కా[13] | రి | మా | ట | | చె[14] | | త[15] | ని | వి |
| ర్య | | | లు[16] | పా | న్న | వి | | గొ | |
| క[17] | ట్ట | డి[18] | | | ప | | పు[19] | ట్టు | |
| ర్త | | వ[20] | ర | క[21] | ట్నం | | ష్క | | అ[22] |
| | | ర | | ల | | | రా[23] | చి | ప్పి |
| చి[24] | ల | వ | లు | ప | ల | వ | లు | | చ్చి |


హనుమాన్ జయంతి
(23-04-2024)
శుభాకాంక్షలు
ఫిర్ ఏక్‌బార్ మోది సర్కార్
అబ్ కి బార్ 400 పార్
కమలం గుర్తుకే ఓటేద్దాం!
నియోజకవర్గ అభివృద్ధికిపాటుపడుదాం...!
పోలింగ్ తేది: 13-05-2024
సికింద్రాబాద్ లోక్‌సభ
నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి
జి.కిషన్ రెడ్డి MP సికింద్రాబాద్
కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మరియు
ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి మంత్రి



శ్రీరామ నవమి మరియు
హనుమాన్ జయంతి
(23-04-2024)
శుభాకాంక్షలు
ఫిర్ ఏక్‌బార్ మోది సర్కార్
అబ్ కి బార్ చార్ సా పార్
కమలం గుర్తుకే ఓటేద్దాం!
చేవెళ్ల నియోజకవర్గ
అభివృద్ధికి
పాటుపడుదాం...!
పోలింగ్ తేది
13-05-2024
కొండ విశ్వేశ్వర్ రెడ్డి
చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 24


# నివేదిత గురుకులం

(మేనేజ్‌మెంటు : శ్రీ విజ్ఞాన విహార, విజయవాడ.)
ఉంగుటూరు గ్రామం, గన్నవరం దగ్గర, కృష్ణా జిల్లా
Contact No : 8341153131, 9666819257

## 4వ తరగతికి ప్రవేశములు జరుగుచున్నవి

☞ పరీక్ష మరియు ఎంపిక జరుగు తేదీ 10.05.2024
☞ ఇంటర్వ్యూలు మరియు ఎంపిక జరుగు స్థలం
శ్రీ జయరామ విజ్ఞాన విహార, ఉంగుటూరు

1. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలంటే భారతీయ జీవన విధానాన్ని పునరుద్ధరించాలి. గురుకులం విద్యా వ్యవస్థను తిరిగి తీసుకురావడం ద్వారానే ఇది సాధ్యమవుతుంది. మన సమాజంలోని ఆడపిల్లలు ఈసంప్రదాయాన్ని భవిష్యత్ తరాలకు మరింత సమర్థవంతంగా అందించగలరని మేము నమ్ముతున్నాము. దీన్ని దృష్టిలో ఉంచుకుని శ్రీ విజ్ఞాన విహార ఎడ్యుకేషనల్ సొసైటీ ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాజిల్లా, గన్నవరం సమీపంలోని ఉంగుటూరు గ్రామంలో నివేదిత గురుకులం (ఆడపిల్లల కోసం మాత్రమే) ఏర్పాటు చేస్తోంది. నివేదిత గురుకులం విద్యను అభ్యసించే కాలం పూర్తిగా రెసిడెన్షియల్ ప్రాతిపదికన 12 సంవత్సరాలు మరియు విద్యార్థులు నివేదిత గురుకులంలో 12 సంవత్సరాల అధ్యయనం పూర్తిచేసిన తర్వాత జాబ్ ప్రొవైడర్లుగా మారతారు. శ్రీ విజ్ఞాన విహార ఎడ్యుకేషనల్ సొసైటీ గత 40 సంవత్సరాలుగా విలువ ఆధారిత విద్యను అందించడంలో కృషి చేస్తోంది. ప్రస్తుతం శ్రీ విజ్ఞాన విహార ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో కృష్ణా, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో ఏడు పాఠశాలలు ఉన్నాయి.
2. చతుష్షష్టి కళలు దశలవారీగా నేర్పబడును. ఈత, గుర్రపు స్వారీ, విలువిద్య, జ్యోతిష్యము, సంగీతము, చిత్రలేఖనం మొదలైనవి.

### ప్రత్యేకతలు :

☞ నివేదిత గురుకులం కేవలం ఆడపిల్లలకు మాత్రమే.
☞ ఇంటి వాతావరణంతో కూడిన హాస్టల్.
☞ గురుకులం సి.బి.ఎస్.ఇ. సిలబస్ ను అనుసరిస్తుంది.
☞ ఆరోగ్యకరమైన శాఖాహార భోజనం అందించబడుతుంది.
☞ 4వ తరగతి విద్యార్థులకు మాత్రమే ప్రవేశాలు.
☞ 4వ తరగతికి 30 సీట్లు మాత్రమే.
☞ ఉచిత విద్య
☞ ప్రశాంతమైన, శుభ్రమైన మరియు కాలుష్య రహిత ప్రాంగణం.
☞ తల్లిదండ్రులు తమ పిల్లలకు పుస్తకాలు, బట్టలు అందించాలి.
☞ కుటుంబం నుండి ఒక అడ్మిషన్ మాత్రమే అనుమతించబడుతుంది.
☞ బోధించే భాషలలో సంస్కృతం, హిందీ, తెలుగు మరియు ఇంగ్లీష్ ఉంటాయి.
☞ తల్లిదండ్రులు తమ పిల్లలను 12 సంవత్సరాల పాటు గురుకులంలో ఉంచాల్సి ఉంటుంది.
☞ ప్రతి సంవత్సరం రూ.25,000/- లు కాషన్ డిపాజిట్ చెల్లించాలి. 12 సంవత్సరాల తర్వాత వాపసు చేయబడును.
☞ శ్రీకృష్ణుడు, సుధాముడు ఒకే గురుకులంలో చదువుకున్నట్లు, నివేదిత గురుకులంలో కూడా అన్ని వర్గాల అమ్మాయిలు కలసి చదువుకుంటారు.





